https://prajapratibha.com
RNI : APTEL 2013/54721

# ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక

సంపుటి 13 | సంచిక 209 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దాసూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 18

తెలంగాణ | Published from Telangana & Andhra Pradesh | సోమవారం, ఏప్రిల్ 06, 2026

### జడ్జీలకే రక్షణ కల్పించలేకపోయారు

బెంగాల్ ప్రభుత్వంపై ప్రధాని మోదీ

02



## కవిత కొత్త పార్టీకి ‘టీఆర్ఎస్’ పేరు..?

### తెలంగాణ రాజకీయాల్లో పెను ప్రకంపనలు

- కవిత కొత్త పార్టీకి ‘టీఆర్ఎస్’ పేరు పెట్టే యోచన
- ఈ నెల 25న పార్టీ ఆవిర్భావం.. జయశంకర్ సిద్ధాంతాలే స్ఫూర్తి
- జెండాలో గులాబీ రంగు ఉండదు.. కాంగ్రెస్‌తోనే ప్రధాన పోరు అన్న కవిత
- మహిళా రిజర్వేషన్ వస్తే సిద్దిపేట లేదా గజ్వేల్ నుంచి పోటీ చేసే అవకాశం




**తెలంగాణ స్టేట్ బ్యూరో, ఏప్రిల్ 05 (ప్రజా ప్రతిభ):** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన కొత్త పార్టీ ఏర్పాటు ప్రయత్నాల్లో వేగం పెంచారు. ఈ నెల 25వ తేదీన పార్టీని ప్రారంభించనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన ఆమె, దానికి ‘తెలంగాణ రాష్ట్ర సమితి’ (టీఆర్ఎస్) పేరును పరిశీలిస్తున్నట్లు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. “పాత పేరు, కొత్త జెండా, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తాను” అని ఆమె చెప్పడం ఈ చర్చకు మరింత బలాన్నిచ్చింది. దీంతో మిగతా 2లో..



## రాజేంద్రనగర్‌లో తెలంగాణ కొత్త హైకోర్టు..

### శంకుస్థాపన చేసిన సీజేఐ



ఒక కోర్టు సముదాయాన్ని నిర్మించడం అంటే కులమతాలకు అతీతంగా ప్రజల కోసం ఒక పవిత్ర స్థలాన్ని నిర్మించడమే

- “ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరులకు చివరి ఆశ, నమ్మకం న్యాయస్థానమే
- ఈ కొత్త హైకోర్టు భవనం ప్రజాస్వామ్యానికి ఒక ప్రతీకగా నిలుస్తుంది
- న్యాయం కోసం వచ్చే పేదలు, బలహీనులకు భరోసా ఇస్తుంది
- 2027 డిసెంబర్ నాటికి ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యం

**హైదరాబాద్, ఏప్రిల్05 (ప్రజా ప్రతిభ):** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్-2 భవన నిర్మాణానికి రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో ఆదివారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హాజరయ్యారు. ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ అంకురార్పణ మిగతా 2లో..



## హర్మూజ్ జలసంధి తెరవకపోతే పవర్ ప్లాంట్ డే, బ్రిడ్జ్ డే రెండూ ఒకేసారి చూస్తారు

### ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్



న్యూయార్క్, , ఏప్రిల్05 (ప్రజా ప్రతిభ): అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. హర్మూజ్ జలసంధి విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు నేరుగా, కఠినమైన హెచ్చరిక జారీ చేశారు. హర్మూజ్ ను ఇప్పటికైనా మిగతా 2లో..



## ఏపీలోని 5 గ్రామాలను తెలంగాణలో కలపండి

### అమిత్ షాకు మంత్రి తుమ్మల లేఖ


- భద్రాచలం సమీపంలోని 5 గ్రామాలను తెలంగాణలో కలపాలని వినతి
- పాలనా సౌలభ్యం, గిరిజనుల సమస్యల పరిష్కారానికి ఈ నిర్ణయం అవసరం
- ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే విలీనం బిల్లు పెట్టాలని అభ్యర్థన..


02

## బాసరకు మహర్దశ...

### రూ.225 కోట్లతో జ్ఞాన సరస్వతి ఆలయ పునరుద్ధరణ

02





## తీవ్ర ఉద్రిక్తతల నడుమ హర్మూజ్ దాటిన మరో భారత నౌక ‘గ్రీన్ ఆశా’

న్యూఢిల్లీ, ఏప్రిల్05 (ప్రజా ప్రతిభ): పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ, కీలకమైన హార్ముజ్ జలసంధి గుండా భారత నౌకల రాకపోకలు నిరంతరాయంగా సాగుతున్నాయి. తాజాగా ‘గ్రీన్ ఆశా’ అనే భారత జెండాతో కూడిన ఎల్పీజీ నౌక ఈ జలసంధిని సురక్షితంగా దాటింది. ఈ ప్రాంతంలో సంక్షోభం మొదలైనప్పటి నుంచి ఈ కీలక సముద్ర మార్గాన్ని మిగతా 2లో..

## హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్..

### 100 ఎకరాల్లో టీజీఎస్ఆర్టీసీ ప్రణాళిక



**హైదరాబాద్, ఏప్రిల్ 05 (ప్రజా ప్రతిభ):** హైదరాబాద్ నగర వ్యవస్థను ఆధునికీకరించే దిశగా టీజీఎస్ఆర్టీసీ కీలక అడుగు వేస్తోంది. జీడిమెట్ల సమీపంలోని గాజులరామారంలో 100 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక బస్ టెర్మినల్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. నగరంలోకి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే బస్సుల వల్ల తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు ఈ టెర్మినల్‌ను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యంత్రాంగం ఇటీవలే టీజీఎస్ఆర్టీసీకి 100 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ స్థలంలో అంతర్రాష్ట్ర, సిటీ బస్సుల కోసం వేర్వేరు టెర్మినల్స్ నిర్మించనున్నారు. ఇందులో భాగంగా సుమారు 30 ఎకరాలను అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల మిగతా 2లో..

## భారత్ దాడి చేస్తే ఊరుకోం..

### కోల్‌కతాపై విరుచుకుపడతాం

పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్



**ఇస్లామాబాద్, ఏప్రిల్ 05 (ప్రజా ప్రతిభ):** తీవ్ర ఆర్థిక సంక్షోభంతో కుదేలవుతూ, ఆకాశాన్నంటుతున్న గ్యాస్ ధరలతో సతమతమవుతున్న పాకిస్థాన్, మరోసారి భారత్‌పై తన అక్కసు వెళ్లగక్కింది. భవిష్యత్తులో భారత్ తమపై ఎలాంటి సైనిక చర్యకు పాల్పడినా, ఈసారి కోల్‌కతా నగరాన్ని లక్ష్యంగా చేసుకుని దాడి చేస్తామని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ చేసిన ఈ వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను మరింత మిగతా 2లో..

## నాదర్‌గుల్ భూములు.. రేవంత్ అధికారంలోకి వచ్చాకే కబ్జాలు

### మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు



**హైదరాబాద్, ఏప్రిల్05 (ప్రజా ప్రతిభ):** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక దళితుల భూములను గద్దల్లా తన్నుకుపోతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. రంగారెడ్డి జిల్లా నాదర్‌గుల్ భూముల స్కామ్‌లో ప్రభుత్వ పెద్దలు భాగస్వాములుగా ఉన్నారని ఆరోపించారు. ఈ భూ కుంభకోణం విలువ సుమారు రూ.7 వేల కోట్లు ఉంటుందని చెప్పారు. “వైఎస్ డిక్లేర్ చేసిన ప్రభుత్వ భూములను కేసీఆర్ కాపాడితే.. రేవంత్‌రెడ్డి భక్షిస్తున్నారు. ఈ వివాదాస్పద భూమిని బీఆర్ఎస్ ప్రభుత్వం నిషేధిత జాబితాలో మిగతా 2లో..

# రాజేంద్రనగర్‌లో తెలంగాణ కొత్త హైకోర్టు..

(మొదటిపేజీ తరువాయి)
కార్యక్రమం తెలంగాణ చరిత్రలో ఒక ప్రత్యేకమైన రోజు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ, ఒక కోర్టు సముదాయాన్ని నిర్మించడం అంటే కులమతాలకు అతీతంగా ప్రజల కోసం ఒక పవిత్ర స్థలాన్ని నిర్మించడమేనని అన్నారు. "ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరులకు చివరి ఆశ, నమ్మకం న్యాయస్థానమే. అటువంటి న్యాయస్థానాన్ని నిర్మించే అవకాశం మా ప్రభుత్వానికి రావడం అదృష్టంగా భావిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు.






ఈ కొత్త హైకోర్టు భవనం ప్రజాస్వామ్యానికి ఒక ప్రతీకగా నిలుస్తుందని, న్యాయం కోసం వచ్చే పేదలు, బలహీనులకు భరోసా ఇస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. 2027 డిసెంబర్ నాటికి ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సీఎం స్పష్టం చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ ఎస్.వి. భట్టి, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ పి.ఎస్. నరసింహ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్..

(మొదటిపేజీ తరువాయి)
కోసం, మరో 20 ఎకరాల్లో ఆధునిక సౌకర్యాలు, షాపులతో కూడిన సిటీ బస్ టెర్మినల్ నిర్మించాలని అధికారులు భావిస్తున్నారు. ఇక్కడి నుంచే నగరంలోని అన్ని ప్రాంతాలకు బస్సులు నడపనున్నారు.

భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 10 ఎకరాల్లో ఎలక్ట్రిక్ బస్సు డిపో, 15 ఎకరాల విస్తీర్ణంలో ఈవీ బస్సుల కోసం ప్రత్యేక చార్జింగ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఈ బృహత్ ప్రణాళిక పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చితే హైదరాబాద్ శివారు ప్రాంతం నుంచి నగర రవాణా వ్యవస్థ మరింత పటిష్టం కానుంది.

## నాదర్‌గుల్ భూములు.. రేవంత్ అధికారంలోకి వచ్చాకే కబ్జాలు

(మొదటిపేజీ తరువాయి)
పెట్టింది. మా ప్రభుత్వ నిర్ణయాన్ని హైకోర్టు కూడా సమర్థించింది. ప్రస్తుతం భూభారతిలోనూ ప్రభుత్వ భూములుగానే చూపిస్తోంది. వీటిని కేసీఆర్ హయాంలో ఎవరూ కబ్జా చేయలేదు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే కబ్జాలు మొదలయ్యాయి. నాదర్‌గుల్ భూములను కాపాడేందుకు హైడ్రా ఎందుకు రావట్లేదు? లింగమయ్య గుట్ట సహా దాదాపు 100 ఎకరాల్లో గుట్టలు ఉన్నాయి. 12 ఎకరాలు ఉన్న లింగమయ్య గుట్ట తప్ప మిగతా అన్నీ కాజేశారు. ఈ కుంభకోణంలో సీఎం రేవంత్‌రెడ్డి వాటా ఎంత? పొంగులేటి కుటుంబంపై అధికారులు చర్యలు తీసుకుంటారా? అసెంబ్లీలో వ్యాఖ్యలకు సీఎం కట్టుబడి ఉంటే చర్యలు తీసుకోవాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## కవిత కొత్త పార్టీకి 'టీఆర్ఎస్' పేరు..?




(మొదటిపేజీ తరువాయి)
తెలంగాణ ఉద్యమంతో ముడిపడిన పేరును కవిత సొంతం చేసుకోబోతున్నారా? అనే ఉత్కంఠ నెలకొంది.

కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ పార్టీ, 'భారత రాష్ట్ర సమితి' (బీఆర్ఎస్)గా మారడంతో ప్రస్తుతం టీఆర్ఎస్ పేరు ఎవరైనా వాడుకోవచ్చని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమ సెంటిమెంట్‌తో పాటు టీఆర్ఎస్ పేరుతో ముడిపడిన భావోద్వేగాలను తనవైపు తిప్పుకోవాలనేది ఆమె వ్యూహంగా కనిపిస్తోంది. అయితే, పార్టీ పేరు టీఆర్ఎస్ అయినా జెండాలో మాత్రం గులాబీ రంగు ఉండదని ఆమె స్పష్టం చేశారు. తమ పార్టీ ప్రొఫెసర్ జయశంకర్ సిద్ధాంతాల పునాదిపై నడుస్తుందని, 'బిహార్ సిద్ధాంతాలకు' తమ పార్టీలో చోటుండదని స్పష్టం చేశారు. పార్టీ రిజిస్ట్రేషన్ కోసం తెలంగాణ జాగృతి బృందం ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం వద్ద 'తెలంగాణ ప్రజా జాగృతి పార్టీ' పేరుతో ప్రక్రియ ప్రారంభించింది. తమకు ప్రధాన శత్రువు కాంగ్రెస్ పార్టీ అని కవిత ప్రకటించారు. అదే సమయంలో బీఆర్ఎస్‌ను 'ధనిక పార్టీ'గా ఆమె అభివర్ణించారు. పార్టీ ఆవిర్భావం రోజున అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి, ఉద్యమకారులతో కలిసి వేదికను పంచుకుంటామని తెలిపారు. డీఎస్పీ విశారదన్ మహరాజ్‌తో కలిసి పనిచేస్తామని వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో సిద్దిపేట లేదా గజ్వేల్‌లో మహిళా రిజర్వేషన్లు అమలైతే అక్కడి నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కవిత సూచనప్రాయంగా తెలిపారు. ఆడబిడ్డకు ఓటేయడం అనేది ఒక ఎమోషన్ అని వ్యాఖ్యానించారు. ఢిల్లీ మద్యం కేసు కొట్టివేతను ఉద్దేశిస్తూ.. "అదృష్టవంతుడిని ఎవరూ ఆపలేరు, ప్రకృతి నాకు సహకరిస్తోంది" అని ఆమె అన్నారు. భగవద్గీతలో ఉన్న నీతి ప్రకారం యుద్ధం చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఇదే సమయంలో చంద్రబాబు నాయుడు కష్టపడి పనిచేస్తారని, పార్టీ నిర్మాణంలో టీడీపీ చాలా బలంగా ఉంటుందని ప్రశంసించడం గమనార్హం.

# బాసరకు మహర్దశ...

**రూ.225 కోట్లతో జ్ఞాన సరస్వతి ఆలయ పునరుద్ధరణ**

**హైదరాబాద్, ఏప్రిల్05 (ప్రజా ప్రతిభ):** దక్షిణ భారతదేశంలో ఏకైక జ్ఞాన సరస్వతి ఆలయంగా ప్రసిద్ధి చెందిన బాసర క్షేత్రం కొత్త శోభను సంతరించుకోనుంది. వేల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ పుణ్యక్షేత్రం పునఃనిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూ.225 కోట్లు కేటాయించింది. ఈ బృహత్తర ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం నాడు భూమి పూజ చేసి పనులను లాంఛనంగా ప్రారంభించనున్నారు. శృంగేరి పీఠాధిపతుల మార్గదర్శకత్వంలో, ఆగమశాస్త్ర నియమాలకు అనుగుణంగా ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టనున్నారు.



**శృంగేరి పీఠం మార్గదర్శకత్వంలో పనులు**

వేదవ్యాస మహర్షి స్వయంగా ఇసుకతో సరస్వతి, లక్ష్మి, కాళి అమ్మవార్ల మూర్తులను ప్రతిష్ఠించారని స్థలపురాణం చెబుతోంది. ఇంతటి ప్రాశస్త్యం ఉన్న ఆలయ అభివృద్ధి పనులను అత్యంత శ్రద్ధతో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. పునఃనిర్మాణ మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు ముందు అధికారులు శృంగేరి వెళ్లి పీఠాధిపతుల ఆశీస్సులు, అనుమతులు తీసుకున్నారు. గర్భాలయం, రాజగోపురం, మాడ వీధులు, కోనేరు వంటి నిర్మాణాలపై వారి సూచనలను స్వీకరించి, వాటికి అనుగుణంగా ప్రణాళికను ఖరారు చేశారు. సంప్రదాయాలకు, భక్తుల విశ్వాసాలకు ఎలాంటి భంగం కలగకుండా పనులు జరగాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఏటా లక్షలాది మంది చిన్నారులకు అక్షరాభ్యాసం జరిగే ఈ క్షేత్రానికి భక్తుల రద్దీ పెరుగుతోంది. ప్రస్తుత ఆలయం ఇరుకుగా ఉండటంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆలయాన్ని భారీగా విస్తరించనున్నారు. ప్రస్తుతం 20 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఆలయ ప్రాంగణాన్ని ఏకంగా 62 వేల చదరపు అడుగులకు పెంచనున్నారు. అంటే ఆలయం మూడు రెట్లు విశాలం కానుంది. ఇందులో భాగంగా 2 వేల చదరపు అడుగుల గర్భాలయం, అర్ధమండపాన్ని 5 వేల చదరపు అడుగులకు విస్తరిస్తారు.

పునఃనిర్మాణంలో భాగంగా ఆలయంలోని ప్రతి నిర్మాణం శాశ్వతంగా ఉండేలా శిలలతో చేపట్టనున్నారు. ఉత్తర దిక్కున 9 అంతస్తుల రాజగోపురం, మిగిలిన మూడు దిక్కుల్లో 7 అంతస్తుల గోపురాలు నిర్మిస్తారు. ఆలయం చుట్టూ 33 అడుగుల వెడల్పుతో మాడ వీధులు ఏర్పాటు చేస్తారు. ఈశాన్య దిక్కున పవిత్ర కోనేరు, తూర్పున ఆధ్యాత్మిక శోభతో తోరణాలు నిర్మిస్తారు. దాదాపు 6 వేల మంది భక్తులు వేచి ఉండేలా 70 వేల చదరపు అడుగులలో క్యూ కాంప్లెక్సులు, 200 మంది ఏకకాలంలో ధ్యానం చేసుకునేందుకు ధ్యాన మందిరం, విశాలమైన వంట, భోజనశాలలు, ప్రసాద వితరణ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు.

వచ్చే ఏడాది జూన్‌లో గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. ఆ సమయంలో లక్షలాది మంది భక్తులు పుణ్యస్నానాల కోసం బాసరకు తరలివస్తారు. వారిని దృష్టిలో ఉంచుకొని ఈ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. భక్తుల సౌకర్యార్థం దేవాలయం నుంచి మరోవైపు వెళ్లేందుకు అండర్‌పాస్, సోలార్ రూఫ్‌టాప్‌తో కూడిన వాహనాల పార్కింగ్, ఆలయ ప్రాంగణంలో పుష్పవనం, హెల్త్ సెంటర్ వంటివి కూడా ఈ మాస్టర్ ప్లాన్‌లో భాగంగా ఉన్నాయి. ఈ పనులతో బాసర క్షేత్రం దేశంలోనే ఒక అద్భుతమైన పుణ్యక్షేత్రంగా రూపుదిద్దుకోనుంది.

# ఏపీలోని 5 గ్రామాలను తెలంగాణలో కలపండి

**అమిత్ షాకు మంత్రి తుమ్మల లేఖ**

**భద్రాచలం సమీపంలోని 5 గ్రామాలను తెలంగాణలో కలపాలని వినతి**

**పాలనా సౌలభ్యం, గిరిజనుల సమస్యల పరిష్కారానికి ఈ నిర్ణయం అవసరం**

**ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే విలీనం బిల్లు పెట్టాలని అభ్యర్థన..**



**హైదరాబాద్, ఏప్రిల్ 05 (ప్రజా ప్రతిభ):** భద్రాచలం సమీపంలోని ఐదు గ్రామాలను తెలంగాణలో విలీనం చేయాలని కోరుతూ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. పాలనా సౌలభ్యం, స్థానిక గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం ఈ విలీనం అత్యవసరమని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్-తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న ఈ ఐదు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి తుమ్మల వివరించారు. ఈ గ్రామాలను భద్రాచలంలో విలీనం చేయడం ద్వారా గిరిజనుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ అంశంపై ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే విలీనానికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అమిత్ షాను కోరారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి, సానుకూలంగా స్పందించాలని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## జడ్జీలకే రక్షణ కల్పించలేకపోయారు

**బెంగాల్ ప్రభుత్వంపై ప్రధాని మోదీ**



**న్యూఢిల్లీ, ఏప్రిల్05 (ప్రజా ప్రతిభ):** పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల న్యాయాధికారులను ఘెరావ్ చేసిన ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అధికార తృణమూల్ కాంగ్రెస్‌పై మండిపడిన ఆయన.. ప్రభుత్వం 'మహా జంగల్‌రాజ్'గా మారిందన్నారు. కూచ్ బెహార్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ఆయన.. రాష్ట్రంలో శాంతిభద్రతలు గాడితప్పాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం జడ్జీలకే రక్షణ కల్పించలేకపోయిందని.. ఇక సాధారణ ప్రజలకు ఏం రక్షణ కల్పిస్తుందని విమర్శించారు.

"మాల్దాలో జరిగిన ఘటన తృణమూల్ కాంగ్రెస్ మహా జంగల్ రాజ్‌ను ప్రతిబింబిస్తోంది. ఏ రాజ్యాంగ వ్యవస్థ ప్రాముఖ్యతను టీఎంసీ ప్రభుత్వం గుర్తించదు. ఈ ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్యం దాడికి గురవుతోంది. ఇక్కడ పరిస్థితి ఎలా ఉందంటే.. చివరకు సుప్రీం కోర్టు (రాబజూతీవఎవ జశీబతీ) జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంది" అని ప్రధాని మోదీ దుయ్యబట్టారు. ఇలాంటి ప్రజలకు రక్షణ కల్పిస్తుందని ప్రభుత్వం బెంగాల్ నుంచి ఆశించలేమన్నారు.

మాల్దాలో ఇటీవల ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో పాల్గొన్న ఏడుగురు జడ్జీలను.. జాబితాలో పేర్లు గల్లంతైన కొందరు స్థానికులు ఘెరావ్ చేశారు. ఈ సంఘటనకు సంబంధించి ఎంఐఎం పార్టీకి చెందిన ఒక వ్యక్తిని బెంగాల్ పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు ఇదే ఘటనపై జాతీయ దర్యాప్తు సంస్థ కూడా విచారణ చేపడుతోంది.

## హర్మూజ్ జలసంధి తెరవకపోతే పవర్ ప్లాంట్ డే, బ్రిడ్జ్ డే రెండూ ఒకేసారి చూస్తారు



(మొదటిపేజీ తరువాయి)
తెరవకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని సోషల్ మీడియా వేదికగా హెచ్చరించారు. "ఇరాన్‌లో మంగళవారం నాడు పవర్ ప్లాంట్ డే, బ్రిడ్జ్ డే రెండూ ఒకేసారి ఉంటాయి. అలాంటిది ఎప్పుడూ చూసి ఉండరు" అని ట్రంప్ తన పోస్ట్‌లో రాశారు. "హర్మూజ్ జలసంధిని తెరవండి, లేదంటే తీవ్ర పరిణామాలను ఎదుర్కొంటారు. మీరే చూస్తారు" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే ఇరాన్ కు ట్రంప్ 48 గంటల డెడ్ లైన్ విధించిన సంగతి తెలిసిందే. అయితే, ట్రంప్ దూకుడు వైఖరిపై సొంత దేశంలోనే వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ యుద్ధం వల్ల దేశం మరో సుదీర్ఘకాల సంక్షోభంలోకి జారుకుంటోందని మేరీల్యాండ్ గవర్నర్ వెస్ మూర్ ఆందోళన వ్యక్తం చేశారు. సీబీఎస్ న్యూస్ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, "మనం ప్రమాదకరంగా మరో శాశ్వత యుద్ధంలోకి వెళుతున్నాం. అసలు మన లక్ష్యం ఏంటో, ఏ లక్ష్యం సాధిస్తే విజయం అనాలో ఎవరికీ స్పష్టత లేదు" అని అన్నారు. ఈ యుద్ధం వల్లే గ్యాస్ ధరలు డాలర్‌కు పైగా పెరిగాయని, ఇది ప్రజలపై భారం మోపుతోందని ఆయన తెలిపారు.


మరోవైపు, అమెరికా బలగాలకు సేవలందించే క్యాథలిక్ చాప్లిన్‌ల పర్యవేక్షకుడు, ఆర్చ్‌బిషప్ తిమోతి బ్రోగ్లియో ఈ యుద్ధానికి నైతిక సమర్థన లేదని స్పష్టం చేశారు. "ధర్మబద్ధమైన యుద్ధ సిద్ధాంతం (జస్ట్ వార్ థియరీ) ప్రకారం ఇది సరైంది కాదు. ముప్పు పూర్తిగా ఏర్పడక ముందే మనం స్పందిస్తున్నాం" అని అన్నారు. ఈ ఘర్షణలో అమాయక పౌరులు, సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యుద్ధానికి మతపరమైన రంగు పులమడం సరికాదని, ఏసు ప్రభువు శాంతి సందేశాన్ని ఇచ్చారని గుర్తుచేశారు.

## భారత్ దాడి చేస్తే ఊరుకోం..

(మొదటిపేజీ తరువాయి)
పెంచాయి. "ఈసారి కూడా మమ్మల్ని బాధ్యులను చేసి, భారత్ ఏదైనా సైనిక చర్యకు దిగితే, మా తదుపరి లక్ష్యం కోల్‌కతానే అవుతుంది" అని ఆసిఫ్ స్పష్టం చేశారు. అంతేగాక భారత్ ఒక 'ఫాల్స్ ఫ్లాగ్ ఆపరేషన్' కోసం ప్రణాళికలు రచిస్తున్నట్లు తమ వద్ద నివేదికలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. "భారత్ తమ సొంత ప్రజలతో గానీ, లేదా పాకిస్థానీలతో గానీ ఒక నకిలీ దాడి చేయించి, కొన్ని మృతదేహాలను ఎక్కడో పడేసి, వారు ఉగ్రవాదులని, ఈ దాడికి పాల్పడ్డారని ప్రచారం చేసే అవకాశం ఉంది" అని ఆయన అన్నారు. అయితే, తన ఆరోపణలకు మద్దతుగా ఖవాజా ఆసిఫ్ ఎలాంటి ఆధారాలూ చూపించలేకపోయారు. భారత్ నుంచి ఎలాంటి దాడి జరిగినా తమ స్పందన వేగంగా, పక్కా ప్రణాళికతో, నిర్ణయాత్మకంగా ఉంటుందని ఆయన గురువారం కూడా వ్యాఖ్యానించారు.

ఖవాజా ఆసిఫ్ చేసిన ఈ వ్యాఖ్యలు, భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేసిన మునుపటి హెచ్చరికలకు ప్రతిస్పందనగా భావిస్తున్నారు. పొరుగు దేశం ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా, మునుపెన్నడూ లేనివిధంగా నిర్ణయాత్మకమైన జవాబు ఉంటుందని రాజ్‌నాథ్ సింగ్ గతంలో పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించారు. గతేడాది ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత ఇరు దేశాల మధ్య నాలుగు రోజుల పాటు తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ రక్షణ మంత్రి చేసిన తాజా వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య మాటల యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేశాయి.

## తీవ్ర ఉద్రిక్తతల నడుమ హర్మూజ్ దాటిన మరో భారత నౌక 'గ్రీన్ ఆశా'




(మొదటిపేజీ తరువాయి)
దాటిన తొమ్మిదో భారత ట్యాంకర్ ఇదే కావడం గమనార్హం. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ దాడుల అనంతరం ఇరాన్ ఈ జలసంధిపై పట్టు బిగించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ప్రపంచ ఇంధన సరఫరాలో అత్యంత కీలకమైన ఈ మార్గంలో భద్రతాపరమైన ఆందోళనలు పెరిగాయి. అయినప్పటికీ, ఇంధన అవసరాల దృష్ట్యా భారత్ ఈ మార్గంపైనే ఆధారపడుతోంది.

గ్రీన్ ఆశా కంటే ముందు కూడా అనేక భారత నౌకలు ఈ ప్రాంతాన్ని విజయవంతంగా దాటాయి. బీడబ్ల్యూ టైర్, బీడబ్ల్యూ ఎల్మ్ అనే రెండు ఎల్పీజీ నౌకలు సుమారు 94,000 టన్నుల కార్గోను రవాణా చేశాయి. మార్చి నెలలో ఎంటీ శివాలిక్, ఎంటీ నందా దేవి అనే ట్యాంకర్లు 92,700 టన్నుల ఎల్పీజీని గుజరాత్‌లోని ముంద్రా, కాండ్లా పోర్టులకు చేర్చాయి.

వీటితో పాటు, ముడి చమురు, ఇతర ఇంధనాలను కూడా భారత నౌకలు రవాణా చేస్తున్నాయి. 'జగ్ లాడ్కి' అనే ఆయిల్ ట్యాంకర్ యూఏఈ నుంచి 80,000 టన్నుల ముడి చమురును ముంద్రా పోర్టుకు తీసుకురాగా, 'జగ్ ప్రకాశ్' నౌక ఒమన్ నుంచి ఆఫ్రికా మార్కెట్లకు గ్యాసోలిన్‌ను చేరవేసింది. దేశీయ ఇంధన భద్రత కోసం ఈ ప్రమాదకర మార్గంలో ప్రయాణం తప్పడం లేదని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.

# విజయవంతంగా హ్యాపీ సండే కార్యక్రమం

## గుత్త అమిత్ రెడ్డిని కలిసిన వనం వెంకటేశ్వర్లు



**నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 5 ప్రజా ప్రతిభ**

ఆర్యవైశ్య మహాసభ నల్గొండ అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు జన్మదినం సందర్భంగా రాష్ట్ర డైరీ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి నీ చిట్యాల లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ , సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గుండబోయిన లక్ష్మి సైదులు, కౌన్సిలర్ కోనేటి ఎల్లయ్య, ఉరుమడ్ల ఉపసర్పంచ్ ఉయ్యాల నరేష్, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా బాబు
## జగ్జీవన్ రామ్ వారి జయంతి



**చౌటుప్పల్, ఏప్రిల్ 5(ప్రజా ప్రతిభ)**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో గల భారతదేశము గర్వించదగ్గ గొప్ప నాయకుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వారిని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బోయ రామచంద్రం అన్నారు. నేడు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండు ముందు బాబు జగ్జీవన్ రావు వారి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడు పేదరికంగా దళిత జాతి నుండి ఎదిగిన మహా నేత ఆయన అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించి, అంబేద్కర్ వారికి అండగా నిలిచిన నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ వారిని ఆయన అన్నారు. వివిధ శాఖలకు కేంద్ర మంత్రిగా పనిచేసే, అనేక చట్టాల రూపకర్తగా నిలిచిన మహోన్నతమైన వ్యక్తి జగ్జీవన్ రామ్ వారికి యావత్ భారతదేశం రుణపడి ఉంటుందని ఆయన అన్నారు. అన్ని అర్హతలు ఉండి కూడా కొందరు అగ్రకుల రాజకీయ నాయకుల కుట్రల ద్వారా ప్రధానమంత్రి పదవికి దూరం చేయబడ్డ దళిత నాయకుడని ఆయన అన్నారు. ఆనాడు కేంద్ర మంత్రిగా ఉన్న ఆయన తీసుకున్న గొప్ప నిర్ణయాలే ఈనాడు అనేక కోట్ల మంది ప్రజలకు ఉపయోగపడుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేడి యాదయ్య, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు బోయ రామ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చింతల సాయిలు, సుక్క సుదర్శన్, సామాజిక ఉద్యమకారుడు కట్టెల లింగస్వామి, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు దోనకొండ కృష్ణ, నాయకులు బద్రి గాలయ్య, బోయ సృజన, ముత్యాల గణేష్, తాళ్ల సింగారం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దోనకొండ కిరణ్, సతీషులు పాల్గొన్నారు...

## తండ్రి వారసత్వం..
## ప్రజల నమ్మకం.. సర్వోత్తమ్ రెడ్డి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు
### ఆధ్వర్యంలో ఘనంగా సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలు




**పెన్ పహాడ్, ఏప్రిల్ 5 (ప్రజా ప్రతిభ):**

మాజీ శాసనసభ్యులు, దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తండ్రి రాజకీయ వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ప్రజా నాయకుడిగా రాజకీయ రంగంలో దూసుకుపోతున్నాడని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు అన్నారు. రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను తూముల సురేష్ రావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ రావు స్థానిక సర్పంచ్ వగ్గు రవితో కలిసి భారీ కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేసి మాట్లాడుతూ తమ నాయకులు సర్వోత్తమ్ రెడ్డి నిండు నూరేళ్లు ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, ప్రజా జీవితంలో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చనగాని రాంబాబు, వగ్గు సైదులు, కొండ సుధాకర్, వగ్గు దేవయ్య, షేక్ సైదులు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శివ నాయక్, వార్డు సభ్యులు వగ్గు వీరయ్య, య సతీష్, వగ్గు విక్రమ్, సన్నాయిల సైదులు, నాయకులు పేరూరి వెంకటేష్, వగ్గు క్రాంతి, మచ్చ నాగరాజు, వగ్గు జానయ్య, షేక్ అమీన్, మామిడి దయాకర్, మామిడి అయోధ్య, గుండెబోయిన జానయ్య తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి
## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం
## పేదలకు ఇందిరమ్మ ఇండ్లు గొప్ప వరం
## - మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు






**చండూరు, ఏప్రిల్ 5( ప్రజా ప్రతిభ):**

స్థానిక చండూరు మున్సిపల్ కార్యాలయము నందు ఆదివారం నాడు బాబు జగ్జీవన్ రామ్ ,జయంతి సందర్భంగా మున్సిపల్ పాలకవర్గము , కమిషనర్ ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అదేవిధంగా "హ్యాపీ సండే" కార్యక్రమములో భాగంగా ఉదయం: 9:00 గంటలకు గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు స్కూల్ విద్యార్థులతో యోగా కార్యక్రమము నిర్వహించడం జరిగింది. తదుపరి 3వ వార్డులో డిగ్రీ కాలేజీ ప్రక్కన గంజి భ్రమరాంభ ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమములో పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ యోగ చేయడం మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని, ప్రతి రోజూ యోగ చేయడం అలవాటు చేసుకోవాలని పాఠశాల విద్యార్థులకు చెప్పారు. మరియు తెలంగాణా ప్రజా ప్రభుత్వశీ ప్రతిష్టాత్మకశీగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం వలన నిరుపేదలకు సొంత ఇంటికల నెరవేరిందని, పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరిందని, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు గొప్ప వరమని అన్నారు.మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం మాట్లాడుతూ యోగ చేయడంవలన మనసు ఏకాగ్రత చదువు పైన ద్రుష్టి సాదిస్తారని పాఠశాల విద్యార్థులకు చెప్పడం జరిగింది, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి తెలంగాణా ప్రభుత్వశీ అందిస్తున్న ఆర్థిక సహాయం పేద ప్రజలకు చాల ఉపయోగ పడుతుందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమములలో వైస్ చైర్ పర్సన్ భూతరాజు దశరథ, కౌన్సిల్ సభ్యులు శ్రీమతి తెలుకుంట్ల రాజకుమారి, బుషిపాక వాసు, సామ సుజాత, జెల్ల ధనమ్మ, కోన్రెడ్డి మధు, కోడి సుష్మవెంకన్న, కటకం రమేష్, అయుష్ యోగ ఇన్స్ట్రక్టర్ ఇడికూడా వెంకటేష్,వార్డు ఆఫీసర్స్ శ్రీరాములు,సాయి రామ్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం.అరవింద్ రెడ్డి, బిల్ కల్లెక్టర్స్ మహేష్,రమేష్,మంజుల,మెప్మ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది..

# ఘనంగా బాబూ
# జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు

**చండూరు, ఏప్రిల్ 5( ప్రజా ప్రతిభ):**

నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు మండలంలో స్వాతంత్ర్య సమరయోధులు, భారత తొలి దళిత ఉప ప్రధానమంత్రి, దళిత జాతి అభివృద్ధికై ఎంతో కృషి చేసిన మహనీయులు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు మాదిగ సంఘాల నాయకుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు..ఐక్య వేదిక నాయకులు కురుపాటి గణేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక మెయిన్ సెంటర్ లో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన బాబూజీ ఎన్నో అవమానాలు ఎదురైనా దళిత జాతి అభివృద్ధి కోసం, సామాజిక సమానత్వం కోసం ఎంతో కృషి చేశారని, స్వతంత్ర భారతదేశంలో కేంద్ర మంత్రిగా, తొలి ఉప ప్రధానమంత్రిగా సేవలందించారని ఆయన సేవలను కొనియాడారు. జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాదిగలు ఏ పార్టీలో ఉన్నా, ఏ సంఘంలో పనిచేస్తున్నా జాతి ప్రయోజనాల కోసం సమిష్టిగా, ఐక్యతతో పనిచేయాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో నాయకులు కురుపాటి సుదర్శన్, ఇరిగి వెంకటేశం, అన్నెపర్తి యాదగిరి, ఇరిగి శంకర్, ఆడెపు పరమేష్,



కురుపాటి శ్రవణ్, శాక నర్సింహా, రామ్మోహన్, బుచ్చాల ప్రవీణ్, తాడిశెట్టి సంతోష్, ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు...

## చండూరు జెడ్ పి హెచ్ ఎస్
# హైస్కూల్ 2000--01 బ్యాచ్ సిల్వర్ జూబ్లీ వేడుకలు






**చండూరు, ఏప్రిల్ 5( ప్రజా ప్రతిభ):**

2000--01 విద్యాసంవత్సరంలో జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో 10వ తరగతి చదివిన విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను దర్వేశ్పురం వేదికగా ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు పాల్గొనడంతో కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.అందరి సహకారంతో రాము, బెల్లంకొండ శేఖర్, ఐ. చిదానందం, మనోహర్, జ్యోతి, జయమ్మ తదితరులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ప్రారంభ వేడుక కార్యక్రమం ప్రారంభంలో , ఉపాధ్యాయులను ఘనంగా వేదికపైకి ఆహ్వానించారు.ప్రతి ఉపాధ్యాయుని పరిచయం చేస్తూ, 2001 సంవత్సరం నుండి ఇప్పటి వరకు వారి విద్యా ప్రయాణం, బోధనా సేవలు, విద్యార్థులపై చూపిన ప్రభావాన్ని వివరించారు.కార్యక్రమానికి హాజరైన గణితం ఉపాధ్యాయులు:నర్సింహా రెడ్డి ,ప్రధానోపాధ్యాయులు పరమేశం తెలుగుఉపాధ్యాయులు,నారాయణ రెడ్డి -- పి ఈ టి రామారెడ్డి -- సైన్స్ ఉపాధ్యాయులు,మల్లయ్య -- గణిత ఉపాధ్యాయులు,టి. నర్సింహా -- గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.వారి సేవలు, విద్యార్థుల జీవితాలపై చూపిన ప్రభావం, ప్రత్యేక బోధనా విధానాలను ఈ సందర్భంగా వివరించారు.ఈ కార్యక్రమానికి డా. ఐ. చిదానందం వ్యాఖ్యాతగా వ్యవహరించి కార్యక్రమాన్ని సమర్థవంతంగా ముందుకు నడిపించారు.విద్యార్థుల అనుభవాల పంచిక ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వేదికపైకి వచ్చి తమ పరిచయాలు, జీవితంలో సాధించిన విజయాలు, గురువుల మార్గదర్శకత్వాన్ని స్మరించుకున్నారు. ప్రతి విద్యార్థి సుమారు ఐదు నిమిషాల పాటు ప్రసంగిస్తూ పాఠశాల ప్రత్యేకతలు,అప్పటి ఉపాధ్యాయుల జ్ఞాపకాలు,గుర్తుండిపోయే సంఘటనలు, స్కూల్ నుండి ఇప్పటి వరకు జరిగిన జీవన ప్రయాణం, మార్పులు, అనుభవాలు వంటి అంశాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ గురువులను ఘనంగా సన్మానించారు. ప్రతి ఉపాధ్యాయుని గురించి ఒక విద్యార్థి ప్రత్యేక జ్ఞాపకాన్ని పంచుకోవడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.సిల్వర్ జూబ్లీ వేడుకలు పాత జ్ఞాపకాలను మళ్లీ గుర్తుచేసుకుంటూ గురు-శిష్య బంధాన్ని మరింత బలపరిచిన కార్యక్రమం నిలిచింది. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జెల్ల రాము, మస్న మల్లికార్జున్, నరేందర్, బెల్లంకొండ శేఖర్,బోడ భాస్కర్, గంజి మల్లేష్, రామలింగేశ్వర్, సైదులు,గుంటి రమేష్, కాసాల జనార్ధన్ రెడ్డి,పెదగాని వెంకన్న గౌడ్,సదానందం, రాపోలు ప్రభాకర్,సంగేపు మల్లికార్జున్,తందారి రవి,మారవోని శ్రీను, బాల,నక్కపోతు సురేష్,జనార్ధన్ రెడ్డి సంగెపు మల్లేష్,కర్నాటి నగేష్, రాపోలు సుమన్, వర్కాల నవీన్,శేఖర్,శంకర్, రాజు,రవి,వెంకన్న నరసింహా, సత్యం బురకల దశరథ గౌడ్ తదితరులు పాల్గొన్నారు...

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వారి జయంతి సందర్భంగా నివాళులర్పించిన
## చైర్ పర్సన్ మోదుగాల పావని రమేష్ గౌడ్ వారు

**చౌటుప్పల్, ఏప్రిల్ 5(ప్రజా ప్రతిభ)**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పురపాలక కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వారి జయంతి ను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా చైర్మన్ వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షితతో అఖండ భారత వనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, పురపాలక సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



# రాయల్ సురభి హౌసింగ్ కాలనీ వెంచర్ ప్రారంభించిన

## - మహమ్మద్ బషీరుద్దీన్

నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 5 ప్రజా ప్రతిభ

నల్గొండ పట్టణ సాగర్ రోడ్ లో గల డాన్ బోస్కో స్కూల్ సమీపంలో ఆదివారం రాయల్ సురభి హౌసింగ్ వెంచర్ కాలనీ, మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి నిర్వాహకులు మహమ్మద్ బషీరుద్దీన్, మహమ్మద్ అజారుద్దీన్ లు ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా రాయల్ సురభి హౌసింగ్ కాలనీ వెంచర్ అన్ని రకాల ప్రభుత్వ అనుమతులతో నూతనంగా రూపొందించబడిందని, అతి తక్కువ ధరలకు కస్టమర్లకు అందుబాటులో ఉంటాయని, ఈస్ట్ నార్త్ కార్నర్ బిట్లు 12,500 గజానికి, పడమర దక్షిణం ఉత్తర, దిక్కులలో ఉన్న ప్లాట్లకు 11,500 వేల ఐదు వందల రూపాయలు గజమకని అంతేకాకుండా ఈనెల రూపంలో ప్లాట్లు కొన్నట్లయితే పూర్తిగా రిజిస్ట్రేషన్ ఉచితమని మాట్లాడారు ఈ అవకాశాన్ని పట్టణ గ్రామీణ ప్రజలు అందుకు ఉంచుకొని ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. ఈ



కార్యక్రమంలో శ్రీ సురభి వెంచర్ కాలనీ నిర్వాహకులు, పట్టణ గ్రామీణ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు

## ఏసుప్రభువు మృత్యుంజయుడు:పాస్టర్లు ఇమ్మానియేల్, క్రాంతి కుమార్

పెన్ పహాడ్ /గరిడేపల్లి ఏప్రిల్ 05 (ప్రజా ప్రతిభ):

ఈస్టర్ పండుగ వేడుకలను పెన్ పహాడ్, గరిడేపల్లి మండలాల్లోని అన్ని చర్చిల్లో క్రైస్తవులు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. గడ్డిపల్లి గ్రామంలోని ఇమ్మానుయేల్ గుడ్ సిఫార్డ్ చర్చ్ లో స్థానిక పాస్టర్ పోరండ్ల ఇమ్మానియేల్, పాస్టర్ క్రాంతి కుమార్ లు ఈస్టర్ ప్రాముఖ్యతను బైబిల్ ద్వారా పఠనం చేసి వివరించారు. మరణాన్ని జయించిన మానవుడు ఏసుక్రీస్తు మాత్రమేనని అది ఆయనకే సాధ్యమని అన్నారు. లోకంలో పాప కార్యాలు చేసిన వారికి మరణానికి దారితీస్తుందని అందుకే ప్రతి ఒక్కరూ పాపాన్ని విడిచి యేసు ప్రభువుని ఆరాధించాలని కోరారు. ఈస్టర్ పండుగ అంటేనే ఏసుక్రీస్తు మరణం జయించి తిరిగి లేచుటని ఆయనతో సహవాసం చేసిన వారు పాప కార్యాలన్నింటిలో విజయం సాధిస్తారని తెలిపారు. పండుగ సందర్భంగా యేసుక్రీస్తు కీర్తనలను క్రైస్తవ భక్తులు ఆలాపించారు అనంతరం ఏర్పాటు చేసిన విందును ఆరగించారు. ఈ కార్యక్రమంలో పోరండ్ల సంధ్య,



దీవెన క్రాంతి కుమార్, దివ్య ఆనంద్, రత్నకుమార్ రత్నకుమారి, దేవ సహాయం బ్యూలా, గాబ్రిల్ జ్యోతి, శ్రీనివాస్ నాగలక్ష్మీ, ధనమ్మ గోవిందు, నాగరాజు సరిత, అంజి సైదమ్మ, మేరీ గోల్డ్, అరుణ, వీరస్వామి సృజన, అంజయ్య,సాల్మన్ ఉష, సైదమ్మ, దేవకర్ణ, భద్రమ్మ, నాగమ్మ, రాధమ్మ, జయమ్మ, సుగుణమ్మ, పోతులూరి,సాత్విక, సాహితి, కీర్తన్ కుమార్, యూనీకే, అనిస్క గ్రేస్, రోజా, విష్ణు, లవ్ కుమార్ , స్వాతి, మనీషా, అమృత,షారోను,ప్రియాదర్శిని, క్రైస్తవ భక్తులు తదితరులు పాల్గొన్నారు...

# ముత్తారంలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

## - బి.ఆర్.ఎస్ నాయకుల ఆధ్వర్యంలో నివాళులు --

## సమతా దివస్‌గా నిర్వహణ

## - దేశ నిర్మాణంలో మహనీయుడి పాత్ర అపారమని కొనియాడిన నాయకులు

ముత్తారం ప్రతినిధి, ఏప్రిల్ 05 (ప్రజా ప్రతిభ):

ముత్తారం మండల కేంద్రంలో ఆదివారం స్వాతంత్ర్య సమరయోధుడు బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.అనంతరం జరిగిన సభలో మాట్లాడిన నాయకులు, దేశ నిర్మాణంలో బాబూ జగ్జీవన్ రామ్ చేసిన సేవలను స్మరించుకున్నారు. సమాజంలో సమానత్వ స్థాపన కోసం ఆయన నిరంతరం కృషి చేశారని, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి రిజర్వేషన్ విధానాల అమలులో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆయన జన్మదినాన్ని 'సమతా దివస్'గా జరుపుకోవడం ఆయన ఆలోచనలకు నిదర్శనమని పేర్కొన్నారు.సుమారు 30 సంవత్సరాలు కేంద్ర మంత్రిగా, దాదాపు 50 ఏళ్లపాటు ప్రజా ప్రతినిధిగా సేవలందించిన అరుదైన నాయకుడిగా జగ్జీవన్ రామ్‌ను కొనియాడారు. భారత దేశ ఉప ప్రధానిగా సేవలందించిన



ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్, ఉప సర్పంచ్ అమ్ము రజిత, మండల బిసి సంఘం అధ్యక్షుడు చల్ల సమ్మయ్య, ఏఎంసి అధ్యక్షుడు పప్పు చంద్రమౌళి, వార్డు సభ్యులు పింగళి మౌనిక సురేందర్, మొగిలి ప్రశాంత్, నాయకులు ఆలుగం రాజన్న, కలవేన బాలమల్లు, గుడి శ్రీనివాస్ రెడ్డి, పింగళి యుగంధర్ రెడ్డి, రామిండ్ల శ్రీశైలం, మల్యాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారికి మిఠాయిలు పంపిణీ చేశారు.


# మంథనిలో సంకష్టహర చతుర్థి ఘనోత్సవాలు

## - విఘ్నేశ్వరుని దర్శనానికి భక్తుల భారీ రద్దీ

## - సిద్ధి--బుద్ధి సమేత మహాగణపతికి ప్రత్యేక పూజలు, మొక్కులు

మంథని ప్రతినిధి, ఏప్రిల్ 05 (ప్రజా ప్రతిభ):

మంథని పట్టణంలోని తమ్మిచెరువు కట్ట వీధిలో వెలసిన సిద్ధి--బుద్ధి సమేత శ్రీ మహాగణపతి ఆలయం సంకష్టహర చతుర్థి సందర్భంగా భక్తులతో కిక్కిరిసిపోయింది. ఆదివారం ఉదయం వేకువజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి విఘ్నేశ్వరుని దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు.చైత్ర మాసం చవితి తిథి కావడంతో ఈ రోజుకు ప్రత్యేకమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఏర్పడింది. జీవితంలో ఎదురయ్యే అడ్డంకులు, కష్టాలు తొలగించాలని ఆకాంక్షిస్తూ భక్తులు గణపతికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తిశ్రద్ధలతో నిండిపోయి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. రాత్రి 9.25 గంటలకు చంద్రోదయ సమయానికి చవితి తిథి ఉండటంతో భక్తులు నియమ నిష్ఠలతో వ్రతాలు పూర్తి చేసి గణపతిని ప్రార్థించారు. ఏ శుభకార్యానికైనా ముందు విఘ్నేశ్వరుని ఆరాధించడం భారతీయ సంప్రదాయమని, ఆయన అనుగ్రహం ఉంటే అన్ని విఘ్నాలు తొలగిపోతాయని భక్తులు తెలిపారు.వచ్చే నెల 5వ తేదీన మంగళవారం అంగారక



చతుర్థి రానుండగా, ఆ రోజు దీక్ష ప్రారంభిస్తే విశేష ఫలితాలు లభిస్తాయని శాస్త్రాలు సూచిస్తున్నాయని పండితులు పేర్కొన్నారు.ఆలయ పరిసరాలు భక్తుల రాకపోకలతో సందడిగా మారి పండుగ వాతావరణాన్ని తలపించాయి.

# రామగుండం మేయర్ మహంకాళి స్వామికి సన్మానించిన మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం

## మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

రామగుండం ఏప్రిల్ 05 (ప్రజా ప్రతిభ)

గోదావరిఖని లో మార్కండేయ కాలనీ మేయర్ స్వగృహం లో మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి నీ మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలుపుతూ శాలువ పుదినా ఆకుల గజమాల తో గణంగా సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం నాయకులు కుళ్ళ వెంకటేశ్వర్లు, మంచకుర్తి చంద్రమౌళి, లక్కం బిక్షపతి, సుతారి లక్ష్మన్ బాబు, రావుల భానాకర్, మీసాల సతీష్, కుంట సాయి, మీసాల కృష్ణ, దొబ్బల శ్రీనివాస్, మీడివెల్లి సత్యం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ జె ఆర్ మెమోరియల్ చర్చిలో ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు





పెన్ పహాడ్, ఏప్రిల్ 05(ప్రజా ప్రతిభ )

మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో ఎల్ జె ఆర్ మెమోరియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ఆదివారం ఈస్టర్ పండుగను పాస్టర్ మచ్చ మధు దైవ సందేశాన్ని అందించగా ఘనంగా నిర్వహించారు. సమస్త మానవాళి కోసం ఏసుక్రీస్తు చనిపోయి తిరిగి లేచిన దినమే ఈస్టర్ పండుగ అని, మనుషుల యొక్క పాపాల నిమిత్తమై ఏసుక్రీస్తు శిలువలో మరణించి తిరిగి లేచిన దేవుడని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ నన్నెపంగ కమలమ్మ సైదులు పాల్గొని చర్చి సభ్యులకు, గ్రామస్తులకు ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చర్చి నిర్వాహకులు ఏర్పాటుచేసిన ప్రేమ విందులో సంఘ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు మేకల యోహాన్, ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ పీటర్, సెక్రటరీ నన్నెపంగ నవీన్, స్త్రీల అధ్యక్షురాలు గుగ్గిళ్ళ మణెమ్మ, మేకల రూతు, నన్నెపంగ విజయ, సంఘ పెద్దలు మేకల ఇస్సాకు, సమూయేలు, గుగ్గిళ్ళ మత్తయి, మేకల మధు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రీస్తు పునరుద్ధాన ఆరాధన



మాడుగులపల్లి ఏప్రిల్ 05 (ప్రజా ప్రతిభ)



క్రీస్తు పునరుద్ధాన దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని తోపుచర్ల గ్రామంలో ఆదివారం గేత్సమనే ప్రార్థన మందిరంలో పాస్టర్ వేముల జెకర్యా-ఎలిజబెత్, దంపతుల ఆధ్వర్యంలో ఈస్టర్ ఆరాధన కార్యక్రమం ఎంతో భక్తి శ్రద్ధల తో ఘనంగా నిర్వహించబడింది. సంఘ కాపరి వేముల.జేకర్యా-ఎలిసే బెత్ మాట్లాడుతూ క్రీస్తు పునరుద్ధానం అనేది కేవలం ఒక అద్భుతం మాత్రమే కాదు, అది మానవాళికి ఆశ విమోచన, నిత్యజీవానికి నిదర్శనం. యేసు క్రీస్తు లోక పాపముల నిమిత్తం సిలువపై మరణించి, మూడవ దినమున మృత్యుంజయుడై లేచినట్లు, మన జీవితాలలోని ప్రతి నిరాశపై కూడా దేవుడు విజయం ప్రసాదిస్తాడు. అందుకే ప్రతి విశ్వాసి క్రీస్తు బోధలను అనుసరించి ప్రేమ, క్షమ, నీతి మార్గంలో నడవాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం గేత్సేమనే ప్రార్థన మందిరం తోపుచర్ల సంఘకాపరి వేముల.జేకర్యా ఎలిసేబెత్ కుమారులు ఇస్సాక్ , బెంజిమేన్ జోసెఫ్ . రాజు,బి. సైదులు, కే.శ్రీను, జి.సైదులు, కే.శంకర్, జి.రాములు, వి.నవీన్,ఎం.సుదర్శన్,కే . పరమేష్,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా హెల్త్ క్యాంపుకు విశేష స్పందన



పెన్ పహాడ్, ఏప్రిల్ 05(ప్రజా ప్రతిభ):

మండల పరిధిలోని నారాయణగూడెం, నాగులపహాడ్ గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచ్ లు నాతాల నాగరాణి జానకి రామ్ రెడ్డి, నాగుల పహాడ్ సర్పంచ్ నిరంజన్ రెడ్డి ల సహకారంతో సోమాజిగూడ యశోద ఆస్పత్రి డాక్టర్ రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరమునకు విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 482 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లుగా వైద్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ నాతాల జానకిరామ్ రెడ్డి, టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కొండ జానకిరాములు గౌడ్, ఉపసర్పంచ్ రాయి రమేష్, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు సంకరమద్ది పుల్లారెడ్డి, మాజీ సర్పంచ్ రాయలి లక్ష్మీ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మీసాల సోములు, శంకరమద్ది జగ్గారెడ్డి, ఏదుల రాంరెడ్డి సంకరమద్ధి దామోదర్ రెడ్డి హోగుల జానయ్య గౌడ్, ఏదుళ్ల శివకృష్ణారెడ్డి, వార్డు సభ్యులు కొండ గోవర్ధన్, మామిడి జానమ్మ, కందుకూరి నరేష్, మీసాల జ్యోతి, కందుకూరి బక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ కరోనా కంటే ప్రమాదకరం

**అఖిలపక్ష సమావేశంఏర్పాటు చేయాలి..ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

**దీక్షలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొని తమ మద్దతు.**



**హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 05, ప్రజా ప్రతిభ:**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లో డంపింగ్ యార్డ్ఏర్పాటుకు వ్యతిరేకంగా జేఏసీ ఆధ్వర్యం లో కొనసాగుతున్న నిరసన దీక్ష ఆదివారం 14వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొని తమ మద్దతు తెలిపారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దీక్షా శిబిరానికి చేరుకుని నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గపు ఆలోచనతో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ డంపింగ్ యార్డ్ వల్ల లక్షలాది మంది ప్రజల జీవితం నాశనం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని రాజకీయపార్టీల నాయకులు ఒకే వేదికపై కూర్చుంటే ప్రభుత్వానికి ఇక్కడి ప్రజల సమస్యలు స్పష్టంగా తెలుస్తాయని అన్నారు. డంపింగ్ యార్డ్‌ను ఈ ప్రాంతం నుంచి ఎత్తి వేయాలనే డిమాండ్‌తో ఈ నెల 7, 8 తేదీల్లో తానే దీక్షలో కూర్చుంటానని ప్రకటించారు. ఇందుకోసం మండలంలోని అన్ని గ్రామాలకు వెళ్లి పార్టీలకు అతీతంగా అందరినీ ఆహ్వానిస్తానని తెలిపారు. డంపింగ్ యార్డ్ కరోనా కంటే భయంకరమైందని పేర్కొన్న ఆయన, ఈ నెల 9నఅఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని జేఏసీ నాయకులను కోరారు. ఆ సమావేశానికి బీజేపీ కాంగ్రెస్ సిపిఐ, సిపిఎం పార్టీ నాయకులతో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, మాజీ శాసనసభ్యులు మల్కాజ్‌గిరి ఎంపీ కూడా పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వం ప్రజల జీవితాలతో చెలగాట మాడుతోందని విమర్శించారు. డంపింగ్ యార్డ్ వల్ల భూగర్భ జలాలుకలుషితమవుతాయని, కరీంనగర్, వరంగల్ ఉమ్మడి జిల్లాల చెత్తను ఇక్కడికి తరలించడం సరైంది కాదన్నారు. డంపింగ్ యార్డ్‌ను పూర్తిస్థాయిలో ఎత్తివేసే వరకు ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తానని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైతే మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు**

**పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు**

**మహనీయుల అడుగుజాడల్లో నడవడమే వారికిచ్చే నిజమైన నివాళి అని వెల్లడి**



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 05 (ప్రజా ప్రతిభ):**

భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కొనియాడారు. జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ వద్ద ఆదివారం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని, విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విప్ విజయ రమణారావు కేక్ కట్ చేసి జయంతి సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, అణగారిన వర్గాల కోసం ఆయన చేసిన కృషి ఆదర్శనీయమని పిలుపునిచ్చారు. ఇలాంటి మహనీయుల ఆశయాలను గౌరవిస్తూ వారి మార్గంలో నడవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, స్థానిక కౌన్సిలర్లు, దళిత సంఘాల నాయకులు, ప్రభుత్వ అధికారులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రాలీ ఆటో--బైక్ ఢీ: ఒకరికి తీవ్ర గాయాలు..

**పెళ్లి పత్రికలు పంచుతూ రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తి..**

**గన్నేరువరం, ఏప్రిల్ 05 (ప్రజా ప్రతిభ):**

రేకులతో ఉన్న ఆటో ట్రాలీ బైకు ఢీ కొట్టడం వల్ల వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన గన్నేరువరం మండలంలో జరిగింది. రేకులతో ఉన్న ట్రాలీ ఆటో టీజీ 36 ఎ6864, పల్సర్ బైక్ టీజీ 02ఖీ ఎ1723 కాసింపేట గ్రామానికి వెళ్ళే మార్గంలో ఢీకొన్నాయి. ఈ ఢీతో బైక్‌పై ఉన్న పున్నం రాకేష్ కాలు ఆటో ట్రాలీ కొండ్లకు తగలడం వల్ల కొంత దూరం ఈడ్చుకెళ్లినట్లు సమాచారం. రక్తస్రావంతో రోడ్డుపై పడిపోయిన రాకేష్‌ను గమనించిన స్థానికులు వెంటనే అంబులెన్స్ ద్వారా అతన్ని కరీంనగర్‌లోని ఆసుపత్రి కి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

**ఐదు రోజుల్లోనే పెళ్లి:**

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన రాకేష్, తన తమ్ముడు పున్నం రఘు వివాహం ఈనెల 10న జరగనుండగా, గన్నేరువరం మండలంలోని గ్రామాల్లో పెళ్లి పత్రికలు పంచి, కాసింపేటలోని మానసా దేవి అమ్మవారిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదానికి గురయ్యాడు. ట్రాలీ ఆటో కొండ్లకు కాలు తగలడంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి. పెళ్లికి కొద్దిరోజులే ఉండగా ఈ ఘటన కుటుంబంలో విషాదాన్ని నింపింది.

# ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు

**దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**రామగుండం ఏప్రిల్ 05 (ప్రజా ప్రతిభ)**

భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బాబూ జగ్జీవన్ రామ్ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, స్వరాజ్యం వచ్చిన తర్వాత ఆధునిక భారత నిర్మాణంలోనూ ఆయన స్ఫూర్తిదాయకమైన సేవలు అందించారని అన్నారు. గొప్ప రాజకీయవేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడి, అనేక పదవులను చేపట్టి తనదైన ముద్ర వేశారని తెలిపారు. జగ్జీవన్ రామ్ జీవితాంతం బడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని పేర్కొన్నారు. దేశ రక్షణ మంత్రిగా ఆయన వేసిన బాటలు దేశాన్ని సురక్షితంగా ఉంచాయని అన్నారు. మనమందరం కలిసి పనిచేసి సమాజం, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని, మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యూనిఫాం సేవల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ,బాబూ జగ్జీవన్ రామ్ సాయుధ దళాలకు ప్రత్యేక గౌరవం ఇచ్చి దేశ రక్షణలో అందరినీ భాగస్వాములను చేశారని పేర్కొన్నారు. ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేందర్ గౌడ్, ఆర్ఐలు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అంబులెన్స్‌లో అద్భుతం..
# ప్రాణం పోసిన 108 సేవలు

**- ప్రసవ వేదనలో విలవిలలాడుతున్న గర్భిణికి మార్గమధ్యంలోనే సురక్షిత డెలివరీ**

**- సమయస్ఫూర్తితో దేవుళ్లలా మారిన ఈ.ఏం.టీ ప్రవీణ్, పైలట్ వివేక్**

**- తల్లి, బిడ్డ క్షేమం -- 108 సిబ్బందిపై ప్రశంసల వర్షం**

**బీర్పూర్, ఏప్రిల్ 5 (ప్రజా ప్రతిభ):**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో 108 అంబులెన్స్ సిబ్బంది మరోసారి తమ మానవత్వాన్ని, సమయస్ఫూర్తిని చాటుకున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న గర్భిణికి అండగా నిలిచి, అంబులెన్స్‌లోనే సురక్షిత ప్రసవం నిర్వహించి తల్లి, బిడ్డ ప్రాణాలను కాపాడారు. తాళ్ల ధర్మారం గ్రామానికి చెందిన మారవేణి మమత (28) తీవ్ర ప్రసవ వేదనతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు 108 సేవలకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన అంబులెన్స్ పైలట్ వివేక్, ఈ.ఏం.టీ ప్రవీణ్ వేగంగా అక్కడికి చేరుకుని ఆమెను జగిత్యాల ఆసుపత్రికి తరలించడం ప్రారంభించారు. అయితే మార్గమధ్యంలోనే నొప్పులు తీవ్రమవడంతో పరిస్థితి అత్యవసరంగా మారింది. ఈ సందర్భంలో ఏమాత్రం ఆందోళన చెందకుండా చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బంది అంబులెన్స్‌లోనే డెలివరీ నిర్వహించారు. తమ వద్ద ఉన్న వైద్య పరికరాలతో సురక్షితంగా ప్రసవం చేయించడంతో మమత ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనిచ్చింది. తల్లి, బిడ్డ ఇద్దరినీ అనంతరం జగిత్యాల ప్రభుత్వ మాతా–శిశు ఆరోగ్య కేంద్రానికి తరలించగా ప్రస్తుతం ఇద్దరూ క్షేమంగా ఉన్నారు.



# ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**- సామాజిక న్యాయానికి మార్గదర్శి -- దేశ సేవలో అజరామరం నాయకుడు**

**- దేశానికి విశేష సేవలు అందించిన మహనీయుడు**

**- వారి ఆలోచనలు దేశ అభివృద్ధికి పునాదులు**

**- జయంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు**

**హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 05 (ప్రజా ప్రతిభ):**





సామాజిక న్యాయం అందరికీ అందేలా నిరంతరం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పేర్కొన్నారు. దేశ రక్షణ, కార్మిక, వ్యవసాయ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తూ తొలి ఉప ప్రధానిగా దేశాభివృద్ధికి గొప్ప కృషి చేశారని కొనియాడారు. ఆదివారం ఆయన జయంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్డులో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రణవ్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం అనంతరం దేశ ప్రగతిలో జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారని అన్నారు.
వారి ఆశయాలను కొనసాగిస్తూ ప్రభుత్వం ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తోందని, యువత ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంథనిలో భక్తిశ్రద్ధలతో రన్ ఫర్ జీసస్
# ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

**మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైన క్రైస్తవ సోదరుల శాంతి ర్యాలీ**

**పేదల కోసం మెగా వైద్య శిబిరం.. పాల్గొన్న ఎస్సీసీఎల్ లీగల్ అడ్వైజర్ రమణ కుమార్ రెడ్డి**

**మంథని ప్రతినిధి, ఏప్రిల్ 05 (ప్రజా ప్రతిభ):**

మంథని మున్సిపల్ పరిధిలో ఆదివారం ఎంసీపీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రన్ ఫర్ జీసస్' కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య కోలాహలంగా సాగింది. మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులతో కలిసి జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించగా, పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి ఒక్కరూ శాంతి, సౌభ్రాతృత్వంతో మెలిగి సన్మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. ర్యాలీ అనంతరం ఎరుకలగూడెంలోని బెతేల్ గోస్పెల్ ప్రేయర్ మినిస్ట్రీస్ వద్ద సన్ రైజు ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎస్సీసీఎల్ లీగల్ అడ్వైజర్ చందుపట్ల రమణ కుమార్ రెడ్డి ప్రారంభించారు. గుడ్ ఫ్రైడే పురస్కరించుకుని పేదలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఎఫ్ అధ్యక్షుడు ఐతు డేవిడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, కౌన్సిలర్లు మరియు పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# అడవి శ్రీరాంపూర్ ఎల్లమ్మ గుడి వద్ద నూతన బోరు

**భక్తుల నీటి కష్టాలు తీర్చిన రాజయ్య**

**సొంత ఖర్చులతో బోరు వేయించిన ఏఎంసీ వైస్ ఛైర్మన్ మద్దెల రాజయ్య**

**ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం**



**ముత్తరం ప్రతినిధి, ఏప్రిల్ 05 (ప్రజా ప్రతిభ):**

ముత్తరం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలోని ఎల్లమ్మ గుడి వద్ద నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. గౌడ కుటుంబాల ఆరాధ్య దైవమైన ఈ దేవాలయంలో భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన కమాన్‌పూర్ ఏఎంసీ వైస్ ఛైర్మన్ మద్దెల రాజయ్య–వెంకటలక్ష్మి దంపతులు తమ సొంత ఖర్చులతో నూతన బోరును వేయించారు. ఆదివారం ఈ బోరును పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ.. ఆలయాల అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం రాజయ్య చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముత్తరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు వాజిద్ పాషా, యువజన విభాగం మండల అధ్యక్షులు బక్కతట్ల వినీత్ పాల్గొన్నారు. గ్రామానికి చెందిన పలువురు పెద్దలు, కాంగ్రెస్ నాయకులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని రాజయ్య దంపతుల చొరవను అభినందించారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**రాయికల్,ఏప్రిల్ 05 (ప్రజా ప్రతిభ)**



భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.?ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కట్కం రవీందర్, మున్సిపల్ కమీషనర్, వైస్ ఛైర్మన్, స్థానిక కౌన్సిలర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.?మున్సిపల్ ఛైర్మన్ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో, ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.?అనంతరం మున్సిపల్ కమీషనర్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు జగ్జీవన్ రామ్ జీవిత విశేషాలను, దేశానికి ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను...

# ప్రభుత్వం ఆదుకుంటుంది: ప్రభుత్వ విప్

**మరిమడ్లలో పంట పొలాలను పరిశీలించిన, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..**





**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 05 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంట చేతికి అంది వచ్చే తరుణంలో నేలపాలు కావడంతో ఆవేదన లో రైతులు కన్నీరు మున్నేరుగా విలపిస్తున్నారు. రైతులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం పరామర్శించారు. అడిషనల్ కలెక్టర్ నగేష్, తహసిల్దార్ వరలక్ష్మి, మరియు వ్యవసాయ అధికారులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, అకాల వర్షాల వల్ల సుమారు 200 ఎకరాలకు పైగా పంట నష్టం వాటిల్లిందని ప్రాథమిక అంచనాకు వచ్చినట్లు తెలిపారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దని ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వాల హయాంలో పంట నష్టం, పరిహారం విషయంలో నిర్లక్ష్యం జరిగిందని కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో నష్టపోయిన ప్రతి రైతుకు ఆర్థిక సహాయం అందజేస్తుందని స్పష్టం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి సర్వే నిర్వహించి నష్టపోయిన పంటల వివరాలను తక్షణమే ప్రభుత్వానికి సమర్పించాలని ఆయన ఆదేశించారు. కష్టపడి పండించిన పంట కళ్ళముందే నష్టపోవడం బాధాకరమని నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు: బోయినపల్లి

**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 05 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినపల్లి మండల కేంద్రంలో ఈరోజు బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. 1908 ఏప్రిల్ 5 న బీహార్ కు చెందిన షాబాద్ జిల్లాలో చాంద్వా మారుమూల గ్రామంలో జన్మించడం జరిగింది. 1922 లో తాను చదువుతున్న పాఠశాలలో తాగునీటి విషయంలో రెండు కుండల విధానాన్ని వ్యతిరేకిస్తూ తిరుగుబాటు చేసి, 1931 లో కలకత్తా బెనారస్ విశ్వవిద్యాలయం నుండి బిఎస్సి పట్టభద్రుడు అయ్యాడు. 1936 లో బీహార్ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం తాను దేశంలో దళితులకు జరుగుతున్న అన్యాయాలను పోరాడుతూ అఖిల భారత రవిదాస్ మహాసభను స్థాపించారు. తాను చేస్తున్న పోరాటాలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ అగ్ర నాయకుల సమక్షంలో 1942 లో కాంగ్రెస్ లో చేరారు. అనంతరం తాను కార్మిక శాఖ మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా, రైల్వే శాఖ మంత్రిగా, 1979 జనవరి 24 న దేశ 4 వ ఉప ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. తాను రక్షణ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు బంగ్లా దేశంతో జరుగుతున్న యుద్ధంలో చాలా చాకచక్యంగా వ్యవహరించి గెలిపించాడు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో దేశంలో మార్పుల కోసం, అభివృద్ధి కోసం కృషి చేశారు. తాను కాంగ్రెస్ లో ఉన్నప్పుడు ఇందిరా గాంధీ నియంతృత్వ నిర్ణయాల వలన కాంగ్రెస్ కు రాజీనామా చేశారు. అనంతరం కాంగ్రెస్ ఆఫ్ డెమోక్రసీ పార్టీ పెట్టారు. కొద్ది రోజులకే జనతా పార్టీలో విలీనం చేశారు .తర్వాత ఉప ప్రధానిగా దేశానికి చాలా సేవలు అందించారు. దేశ ప్రధానమంత్రి అయ్యే అవకాశాలు ఉన్నందున దళితుడు అనే వివక్షతో దూరం చేసి, ఒకవైపు అంబేద్కర్ బయట నుండి ఉద్యమాలు చేస్తే బాబు జగ్జీవన్ రావు కాంగ్రెస్ లో ఉండి ఎన్నో దళిత ఉద్యమాలు, అభివృద్ధి కోసం కృషి చేశారు. నేడు రాజకీయ తరానికి బాబు జగ్జీవన్ రామ్ దళిత నాయకులకు ఆదర్శంగా నిలిచారు. 1986 జూలై 26న మన నుండి భౌతికంగా దూరమైనారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కత్తెర పాక రవీందర్, మండల నాయకులు శ్రావణ పెల్లి రాజయ్య, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొంకటి రమేష్, వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు అక్కనపల్లి పరశురాం, మరల పేట మాజీ సర్పంచ్ గుడ్ల శ్రీనివాస్, స్తంభంపల్లి మాజీ సర్పంచ్ కరుణాకర్, తంబంపల్లి ఎంపీటీసీ ఉపేందర్, టి ఆర్ ఎస్ నాయకులు కొంకటి శేఖర్, దేశాయిపల్లి ఉపసర్పంచ్ మనోహర్, గంగయ్య, గొట్టుముక్కల కనకయ్య, చంద్రగిరి గంగయ్య, గుడ్ల అంజయ్య, పేగ్గర్ల శేఖర్, మండల సీనియర్ నాయకులు అల్వాల అంజయ్య ,ఎండి షాన్, తుంటి మధుకర్ మరియు ప్రజలు పాల్గొన్నారు.



# బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ఆదర్శం..

**విశేష సేవలు: రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**





**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 05 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జగ్జీవన్ రామ్ దేశానికి విశేష సేవలు అందించారని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం 119 వ జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం మన స్వయం పాలనలో దేశ ప్రగతిలో పాలుపంచుకున్నారని, వారి ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ ప్రభుత్వం వారి బాటలో నడుస్తూ రాష్ట్ర ప్రగతిని ఆకాంక్షిస్తుందని అన్నారు. దేశంలో సామాజిక న్యాయం అందరికీ అందేలా కృషి చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని దేశ రక్షణ, కార్మిక, వ్యవసాయ రంగంలో తొలి ఉప ప్రధానిగా విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 15 ఏళ్ల నాటి హత్య కేసులో తప్పించుకుని తిరుగుతున్న నిందితుడి అరెస్టు: సీఐ వీరప్రసాద్

**వేములవాడ పోలీసుల పక్కా స్కెచ్: పదేళ్లుగా పరారీలో ఉన్న అంతకుడు కొండపల్లి బుచ్చయ్య రిమాండ్..**

**ప్రజ్ఞాపూర్ వద్ద చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు..**



**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 05 (ప్రజా ప్రతిభ):**


రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణ పరిధిలో 2011 సంవత్సరంలో చోటు చేసుకున్న ఒక దారుణ హత్య కేసులో ప్రధాన నిందితున్ని పోలీసులు ఈరోజు అదుపులోకి తీసుకున్నారు. 2011 లో వేములవాడకు చెందిన కొండపల్లి జమునను ఆమె భర్త కొండపల్లి బుచ్చయ్య అత్యంత క్రూరంగా హత్య చేసిన ఘటనపై అప్పట్లో కేసు నమోదయింది. ఈ కేసులో విచారణ పూర్తయిన నిందితుడికి శిక్ష ఖరారు అయినప్పటికీ, బుచ్చయ్య చాలా కాలంగా పోలీసులకు దొరకకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. ఈ క్రమంలో గౌరవ న్యాయస్థానం నిందితుడిపై వారెంట్ జారీ చేసింది. సీఐ వీర ప్రసాద్ పర్యవేక్షణలో ఎస్సై రామ్మోహన్ మరియు కానిస్టేబుల్ గోపాల్, ఇమ్రాన్ లు ప్రత్యేక నిఘా పెట్టి ప్రజ్ఞాపూర్ వద్ద నిందితుడు బుచ్చయ్యను పట్టుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరు పరుచగా న్యాయస్థానం రిమాండ్ కు తరలించింది. ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఈ నిందితుడి అరెస్టును విజయవంతంగా పూర్తి చేసిన, ఎస్ఐ మరియు సిబ్బందిని, సిఐ వీర ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు.

# సిరిసిల్ల పవర్ లూమ్స్ యజమానులకు ఊరట...

**విద్యుత్ బిల్లుల కేటగిరి మార్పు:**

**యజమానులకు 60 శాతం వరకు ఆర్థిక ప్రయోజనం.. ఎస్ ఈ బిక్షపతి వెల్లడి..**

**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 05 (ప్రజా ప్రతిభ):**



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పవర్ లూమ్స్ పరిశ్రమలకు విద్యుత్తు శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. టౌన్1, టౌన్2 పరిధిలోని సుమారు 600 మంది పవర్ లూమ్ యజమానులకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చేలా బిల్లింగ్ విధానంలో మార్పులు చేసినట్లు సూపరిశీడెంట్ ఇంజనీర్ బి. బిక్షపతి తెలిపారు. ఇప్పటివరకు కేటగిరి- 3వ క్రింద ఉన్న బిల్లింగ్ ను కేటగిరి-4 వ కిందకు మారుస్తూ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.ముఖ్యంగా 25 హెచ్ పి కంటే తక్కువ విద్యుత్తు లోడు వాడే యూనిట్లకు ఈ నిర్ణయం వరంలా మారనుంది. దీనివల్ల నెల వారి విద్యుత్తు చార్జీల్లో 60 శాతం వరకు తగ్గింపు లభిస్తుంది. పరిశ్రమల యజమానుల విజ్ఞప్తులు ప్రస్తుత ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ చర్యలు చేపట్టారు. విద్యుత్తు వ్యయం తగ్గడం వల్ల సిరిసిల్ల లోని చిన్న, మధ్య తరహా పరిశ్రమలు పుంజు కుంటాయని ఉత్పత్తి పెరిగి స్థానిక ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని ఎస్ ఈ వివరించారు. అర్హత ఉన్న యజమానులు వెంటనే తమ సమీప విద్యుత్తు కార్యాలయాలను సంప్రదించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## భ్రమరాంభ ఫుడ్ కోర్ట్ ఘనంగా ప్రారంభం





**ఉప్పల్, మార్చి5(ప్రజా ప్రతిభ )**

ఈసీఐఎల్ చౌరస్తాలో భ్రమరాంబ ఫుడ్ కోర్ట్ ని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. యువత అన్ని రంగాల్లో ముందుండాలని ఇలాంటి ఫుడ్ కోర్టులో వినియోగదారులకు నాణ్యత అందించాలని ఆయన సూచించారు. నిర్వాహకులు సాయి దంపతులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కాసం మైపాల్ రెడ్డి, కుమారస్వామి, పాండాల శివకుమార్ గౌడ్,రహీం, తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి, పోలూరి నాగార్జున, పిల్లి సాయిరాం, మల్లికార్జునరావు, కుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు

## కాప్రా డివిజన్‌లో సీసీ రోడ్ల పనులు ప్రారంభం





**కాప్రా, మార్చి 5(ప్రజా ప్రతిభ )**

కాప్రా డివిజన్ పరిధిలోని శాంతి విల్లే కాలనీలో రూ. 60 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్ల పనుల ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బండారి లక్ష్మారెడ్డి సీసీ రోడ్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాలనీల అభివృద్ధి తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం ద్వారా రవాణా సమస్యలు తగ్గి, జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని చెప్పారు. శాంతి విల్లే కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణంతో స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు బైరీ నవీన్ గౌడ్, కాలనీ వాసులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

### మూడు చింతలపల్లి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తడిసిన వీరారెడ్డి

**మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, ఏప్రిల్ 05 (ప్రజా ప్రతిభ)**



మూడు చింతలపల్లి మున్సిపల్ మేడ్చల్ జిల్లా మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపినారు

## ఎస్ వి కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక

**మేడిపల్లి, ఏప్రిల్ 05,(ప్రజా ప్రతిభ ):శంకర్ చారి :**

మల్కజిగిరి మునిసిపల్ కార్పొరేషన్ పరిది లోని మేడిపల్లి 9 వ డివిజన్ ఎస్ ఎస్ వి కాలనీ వేల్ఫర్ అసోసియేషన్ నూతన కమిటీ ని ఎకగ్రీవంగా కాలనీ వాసులు ఏన్నుకున్నారు. కాలనీ నూతన అధ్యక్షుడు గా దంతూరి నర్సయ్య,ప్రధాన కార్యదర్శి గా ఎరుకల రమేష్ కుమార్,కోశాధికారి గా రవీంద్ర చారి,ఉపాధ్యక్షులు గాఇరుకుల్ల రాంబాబు,కానుకంటి గంగులు లను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. నూతనంగా ఏన్నికైన కమిటీ కి శుభాకాంక్షలు తెలుపినారు ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి





**చర్లపల్లి, మార్చి 5(ప్రజా ప్రతిభ )**

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని పెద్ద చెర్లపల్లి బస్ స్టాప్ లో నాయకులు కడియాల పోచయ్య జ్ఞాపకార్థం అపోలో వైద్యశాల సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ కార్పొరేటర్ లు కొత్త రామారావు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు నియోజకవర్గ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు బస్తీ దావఖాణాలు ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించామని ఆయన తెలిపారు. గతంలో చల్లపల్లి అభివృద్ధి కోసం కడియాల పోచయ్య చేసిన సేవలను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరంలో హాజరైన 500 మందికి పైగా వైద్యులకు ఉచిత పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు నేమూరి మహేష్ గౌడ్, తాటి శ్రీనివాస్, నాయకులు గిరిబాబు, బూడిద శ్రావణ్ కుమార్, దప్పు యాదయ్య, నాగిళ్ల బాల్రెడ్డి,బాబు, భరత రాజ్, అనిల్ కుమార్, గడ్డం యాదగిరి, రెడ్డి నాయక్, శ్రావణ్ కుమార్, లోకనాథ్, విజయ్ రాజ్, గణేష్, ధీరజ్ బాలాజీ, అఖిల్, శివంలతో పాటు అధిక సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

## కర్మన్‌ఘాట్‌లో 'సూపర్ డీజీ ప్లానెట్'

# 5వ బ్రాంచ్ ఘనంగా ప్రారంభోత్సవం



**ఎల్బీనగర్, ఏప్రిల్ 5 : (ప్రజా ప్రతిభ )**

ప్రజల ఆధునిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని మొబైల్ యాక్సెసరీస్, ఫ్యాషన్ జువెలరీ, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను ఒకేచోట అందించే 'సూపర్ డీజీ ప్లానెట్' 5వ బ్రాంచ్ నూతన షోరూం కర్మన్‌ఘాట్‌లో ప్రారంభమైంది. ఈ షోరూం ప్రారంభోత్సవానికి "టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్" మరియు ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య ముఖ్య అతిదులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు సరసమైన ధరల్లో అందుబాటులో ఉండేలా ఇలాంటి ఆధునిక షోరూమ్‌లు ఏర్పడటం ఆనందకరమని తెలిపారు. ఒకేచోట విభిన్న విభాగాలకు చెందిన వస్తువులు లభించడం వినియోగదారులకు సౌకర్యాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. యువ పారిశ్రామికవేత్తలు వ్యాపార రంగంలో ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం నిర్వాహకులు మొహ్మద్ సలీం, మొహ్మద్ షకీల్ (బ్రాంచ్ ఓనర్) పాల్గొన్నారు. అలాగే కార్వాన్ నియోజకవర్గ కాంగ్రెస్ నేత ఉస్మాన్ హల్ హాజ్రీ, డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, వేణుగోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, మెగావత్ గణేష్ నాయక్, దేవాలయ కమిటీ డైరెక్టర్ దుర్గా రెడ్డి, నరేష్ గుప్తా, నాయకులు ఆల వెంకట్ రెడ్డి, శరత్ యాదవ్ తదితరులు హాజరయ్యారు. షోరూం ప్రత్యేకతల గురించి నిర్వాహకులు మాట్లాడుతూ, మొబైల్ యాక్సెసరీస్, ఫ్యాషన్ జువెలరీ, ఆధునిక ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను విస్తృతంగా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. నాణ్యత, సరసమైన ధరలు, విభిన్న ఎంపికలు తమ ప్రత్యేకతలని పేర్కొన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఈ షోరూం ఆకర్షణీయంగా రూపొందించబడిందని వెల్లడించారు.



# దేవరయాంజాల్‌లో జగ్జీవన్ రాం జయంతి

### అట్టడుగు కుటుంబంలో జన్మించి అత్యున్నత స్థానానికి ఎదిగిన మహానేత జగ్జీవన్ రాం

### మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో"

**మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, ఏప్రిల్ 05( ప్రజా ప్రతిభ)**

గ్రేటర్ మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ దేవరియాంజల్ మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రాం 119వ జయంతి సందర్భంగా మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలోని శామీర్‌పేట్ డివిజన్ దేవరయాంజాల్‌లో జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి సహకారంతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,ఎమ్మార్పీఎస్ నాయకులు,ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఎమ్మార్పీఎస్ నాయకులు బంగరిగళ్ళ శంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ జగ్జీవన్ రాం దేశంలో అనేక కీలక శాఖల్లో బాధ్యతలు నిర్వహిస్తూ పేద,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని పేర్కొన్నారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాతీయ కళా మండలి అధ్యక్షులు యన్.వై. అశోక్,మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్,మాజీ ఉప సర్పంచ్ తిరుపతి శంకర్ గౌడ్,శ్రీ సీతారామ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పేండం లక్ష్మీనారాయణ,మాజీ ధర్మకర్తలు పట్నం నర్సింహారెడ్డి,నానిగళ్ళ హరిగోపాల్,బక్కోల శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ పచ్చిమడ్ల నర్సింగ్ రావు గౌడ్,మాజీ వార్డు సభ్యులు దుర్గం ప్రకాశ్ గౌడ్,నాయకులు గడ్డమీది జనార్ధన్,రంగప్పగారి నాగరాజు గౌడ్,మిర్యాలకర్ సాయి కుమార్,సుతారిగుడెం దుర్గయ్య,ఈరగళ్ళ మహేందర్ తదితరులు,కళాకారులు,ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# కర్మన్‌ఘాట్‌లో 'వైబ్ ఈవెంట్స్'సీజన్-5 ఎగ్జిబిషన్ సందడి

**ఎల్బీనగర్, ఏప్రిల్ 5(ప్రజా ప్రతిభ )**

నగర ప్రజలకు వినోదంతో పాటు షాపింగ్, రుచికరమైన ఆహార విందును అందించేందుకు 'వైబ్ ఈవెంట్స్' ఆధ్వర్యంలో సీజన్ -5 ఎగ్జిబిషన్ ను కర్మన్‌ఘాట్‌లో ఘనంగా ప్రారంభించారు. కొత్త కాపు యాదవ రెడ్డి గార్డెన్స్‌లో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఈ ఎగ్జిబిషన్ హట్ట హాసంగా కొనసాగింది. ఫ్యాషన్, ఫుడ్, ఫన్ అనే థీమ్‌తో నిర్వహించిన ఈ ఎగ్జిబిషన్‌కు నగర ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ప్రవేశం ఉచితంగా ఉండటంతో పెద్ద సంఖ్యలో కుటుంబాలు ఆసక్తిగా హాజరయ్యాయి. లైవ్ ఫుడ్ స్టాల్స్, అన్‌లిమిటెడ్ షాపింగ్ అవకాశాలు, పిల్లల కోసం ప్రత్యేక ఫన్ జోన్ వంటి ఆకర్షణలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ప్రతి గంటకు ప్రత్యేక బహుమతులు అందజేయడం ఈ కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకువచ్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లైఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్ కోచ్ రజిత మైనంపల్లి, టీవీ5 క్రియేటివ్ హెడ్ భవాని హాజరై నిర్వాహకులను అభినందించారు. స్పాన్సర్‌గా ఎల్ఎన్ఎస్ జువెలర్స్ వ్యవహరించింది. కార్యక్రమాన్ని నిర్వాహకులు శిరీష రెడ్డి, శశిరేఖ రెడ్డి సమన్వయం చేస్తూ విజయవంతంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ఫ్యాషన్, ఫుడ్, ఫన్ అనే థీమ్‌తో కుటుంబ సమేతంగా వచ్చి వినోదంతో పాటు షాపింగ్‌ను ఆస్వాదించేందుకు ఇది మంచి వేదిక అని తెలిపారు.



# విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేసే బాధ్యత ఉపాధ్యాయులదే

**మేయర్ మూడు గణేష్**

**తల్లిదండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాది కావాలి**

**మండల విద్యాశాఖ అధికారి మధురవాణి**

**మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ఘనంగా వారికోత్సోవ వేడుకలు**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 5(ప్రజా ప్రతిభ):**

నేటి బాలలే రేపటి భవితకు మార్గదర్శకులని వారికి చదువుతో పాటు చక్కని సంస్కారం నైతిక విలువలకు నేర్పాలని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్ అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 14వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరం లోని మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో ఆదివారం జరిగిన వార్షికోత్సవంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్ని మాట్లాడారు. చదువు కేవలం సంపాదన కోసం కారాదన్నారు. చదువుతో పాటు సమాజం పట్ల అవగాహన కలిగి జీవించేలా తీర్చిదిద్దాలని అన్నారు.మండల విద్యాశాఖ అధికారిని మధురవాణి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో పాఠశాలల కన్నా రెట్టింపు బాధ్యత తల్లితండ్రులదని అన్నారు.కొత్తగూడెం జిల్లా కమ్యూనిష్ట్ పార్టీ కార్యదర్శి సాబీర్ పాష మాట్లాడూతూ విద్య వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో అందరీ అందుబాటులో ఉన్న ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్న మోడ్రన్ ఇఖ్రా యాజమాన్యాన్ని అభినందించారు. మొక్కల వెంకటయ్య మాట్లాడుతూ పచ్చని ఆహ్లాదకరమైన వాతవర్ణంలో నైతిక విలువలతో కూడిన విద్యకు పెట్టింది పేరు మోడ్రన్ ఇఖ్రా పాఠశాల అని అన్నారు.ఈ కార్యక్రమానికి ముందుగా విద్యార్థులు ప్రధర్శించిన చదువి విలువ తెలుపుతూ స్వచ్ఛ భారతం రైతులే దేశానికి వెన్నెముక కాలం విలువ తెలుసుకో అన్న ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కర్సపాండెంట్ అబ్దుల్ బాసిత్, ప్రధానోపాధ్యాయురాలు పర్వీన్ సుల్తాన, వార్డు కౌన్సిలర్ కూరపాటి సుదాకర్, టిచర్లు లక్ష్మి ప్రసన్న, శీరిషా, సల్మా, విజయ లక్ష్మి, లతీఫా, సరస్వతీ, అనితా, నుసరత్, సల్మా జబీన్, ఖాజ తదితరులు పాల్గొన్నారు.

# బత్తినేని వైద్య సేవలు అభినందనీయం

**మండల కేంద్రంలో 67వ బిపి, షుగర్ ప్రత్యేక క్యాంపు విజయవంతం**

**ప్రముఖ బిపి, షుగర్, జనరల్ వైద్య నిపుణులు టి పవన్ కుమార్**



**బోనకల్, ఏప్రిల్ 5(ప్రజా ప్రతిభ):**

బత్తినేని వైద్య సేవలు అభినందనీయమని ప్రముఖ బిపి ,షుగర్ జనరల్ వైద్య నిపుణులు పి పవన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి తొమ్మిది మందిలో ఒకరికి షుగర్ ఉన్నా సగం మందికి ఆ విషయమే తెలియట్లేదని అన్నారు. మండల కేంద్రంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి, సిపిఐ సీనియర్ నాయకులు తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం బిపి, షుగర్ 67వ ప్రత్యేక క్యాంపు తూము ప్రకాశరావు భవన్లో ఆదివారం విజయవంతమైంది. చక్కెర వల్లే షుగర్ వ్యాధి వస్తుందనుకోవడం కేవలం అపోహ మాత్రమేనన్నారు. వ్యాయామం చేయకపోవడం పాటు వంశపారంపర్య కారణాలు కూడా షుగర్, బీపీలకు ప్రధాన కారణమని అన్నారు. సన్నగా ఉన్నా, చిన్న వయస్సు వారైనా ముందస్తు పరీక్షలతో అరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. బెల్లం, తేనె వాడినా షుగర్ పెరుగుతుందని, ఒత్తిడి తగ్గించుకోవడం, సరైన ఆహార అలవాట్లతో షుగర్ కంట్రోల్లో ఉంచుకోవచ్చని తెలిపారు. షుగర్, బిపి ఉన్నవారు పట్టణ ప్రాంతానికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలంటే మందులతో సహా వేలల్లో ఖర్చు అవుతున్నాయని అన్నారు. ఈ ప్రత్యేక క్యాంపు వచ్చే వారికి ఖర్చుతో పాటు సమయం కూడా కలిసి వస్తుందని పేర్కొన్నారు. ఈ క్యాంపులో 100 మంది వైద్యులకు డాక్టర్ పవన్ కుమార్ వైద్యసేవలు అందించగా, క్యాంపు నిర్వాహకులు క్యాంపు నిర్వహించారు. ఐదేళ్లుగా నిర్విరామంగా క్యాంపులను నిర్వహిస్తున్న బత్తినేని చారిటబుల్ ట్రస్ట్, సిపిఐ మండల సమితి సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ,మండల కార్యవర్గ సభ్యులు ఆకెన పవన్, ఏలూరి పూర్ణచంద్రరావు, కొంగర కృష్ణయ్య, కొంగర భాస్కరరావు, సిపిఎం నాయకులు షేక్ నజీరు, కాంగ్రెస్ నాయకులు తోట ప్రభాకర్రావు, క్యాంపు సహాయకులు యంగల గిరి, ఉజ్వల్ చరణ్, టి బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పట్ల బీటీ రణదేవ్ సేవలు మరువలేనివి

**సిఐటియు మాజీ డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు కిలారు సురేష్**

**నిర్బంధాలకు భయపడని నాయకుడు కామ్రేడ్ బీటీ రణదేవ్**

**మండలం కేంద్రంలో కామ్రేడ్ బీటీ రణదేవ్ 36వ వర్ధంతి వేడుకలు**

**నివాళులర్పించిన నాయకులు**



**బోనకల్, ఏప్రిల్ 5(ప్రజా ప్రతిభ):**

కార్మికుల పట్ల కామ్రేడ్ బిటి రణదేవ్ సేవలు మరువలేనివని సిఐటియు మాజీ డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు కిలారు సురేష్ అన్నారు. సిఐటియు వ్యవస్థాపక నాయకుడు కామ్రేడ్ బిటి రణదేవ్ 36వ వర్ధంతి కార్యక్రమాన్ని వీర తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల భవన్లో సిఐటియు బోనకల్ మండల కన్వీనర్ గుగులోత్ నరేష్ అధ్యక్షతన ఆదివారం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు మాజీ డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు కిలారి సురేష్ మాట్లాడుతూ... కామ్రేడ్ బి టి రణ దేవ్ కార్మికు సమస్యలపై పోరాటాలు నిర్వహించి అనేక విజయాలు సాధించాడని కొనియాడారు. బీటీ రణదేవ్ నిర్బంధాలకు కేసులకు భయపడకుండా కార్మికుల పట్ల ప్రజా ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు. కార్మికుల హక్కులను కాపాడేందుకు కార్మికులు సమరశీల పోరాటాలకు సమయుత్వం కావాలన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులపై నాలుగు లేబర్ కోళ్ల వల్ల కార్మికులు నష్టపోతున్నారని, ఈ లేబర్ కోళ్లను రద్దు చేయకపోతే ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం కామ్రేడ్ బీటీ రణదేవ్ చిత్రపటానికి దొండపాటి నాగేశ్వరరావు, కిలారి సురేష్, బూర్గుల అప్పాచారి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం డివిజన్ అధ్యక్షులు జొన్నలగడ్డ సునీత, సిఐటియు నాయకులు ఎస్కే ఖాదర్ బాబా ( బుజ్జి మేస్త్రి) , సిలారు , వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష , కార్యదర్శులు తెల్లాకుల శ్రీనివాసరావు ,బంధం శ్రీనివాసరావు, యుటిఎఫ్ నాయకులు పిల్లలమర్రి అప్పారావు, గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు గండు సైదులు, కెవిపిఎస్ నాయకులు ఎస్ పోగు బాబు , సిఐటియు నాయ కులు ఏన్నం శెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం

**దేవాలయశీమానవత్వానికి నిదర్శనంచిన్న అరుణాచలం**

**అసహాయ కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు**

**ప్రజల ప్రశంసలు పొందుతున్న సేవా కార్యక్రమం**



**భద్రాచలంఏప్రిల్ 5 (ప్రజా ప్రతిభ):**

మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తూ చిన్న అరుణాచలం ప్రాంతంలో ఒక హృదయస్పర్శి ఘటన చోటుచేసుకుంది. ఆర్థిక ఇబ్బందులతో దహన సంస్కారాలు నిర్వహించలేని కుటుంబానికి స్థానిక దేవాలయం సహాయక హస్తం అందించింది.దేవాలయ వ్యవస్థాపకులు శ్రీ శ్రీ శ్రీ శివ నాగ స్వామి వారు దహన సంస్కారాల కోసం రూ.3,000 ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సహాయం అందుకోవడంతో బాధిత కుటుంబం కొంత ఊరట పొందింది.మృతుడికి ఇద్దరు కుమార్తెలు, ఒక చిన్న కుమారుడు ఉండగా, వారి భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో, ఆ కుటుంబానికి రాబోయే రోజుల్లో కూడా దేవాలయం తరఫున అవసరమైన సహాయం అందించనున్నట్లు స్వామి తెలిపారు.ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారగా, దేవాలయ వ్యవస్థాపకుడి సేవాభావాన్ని ప్రజలు అభినందిస్తున్నారు.

# వ్యాపారం పేరుతో ఆక్రమణలు..!

**రోడ్డుకు ఇరువైపులా డబ్బా దుకాణాలు**

**డ్రైనేజీలపై ఏర్పాటు.. మురుగును శుభ్రం చేసేదెలా...**

**పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి రామాలయం వరకు ఆక్రమణల పర్వం**

**ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకునేది ఎవరు**

**ప్రాణాలు పోతేనే స్పందిస్తారా అంటూ అసహనం**




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి , ఏప్రిల్ 5(ప్రజా ప్రతిభ):**

కొత్తగూడెం పట్టణంలోని పలు ప్రాంతాలలో వ్యాపారం ముసుగులో కొందరు స్థలాలను ఆక్రమించి దందాను కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి బాబు క్యాంప్ క్యాంపు రామాలయం వరకు వ్యాపారం పేరుతో అక్రమంగా డబ్బా కొట్లను అమర్చుకొని వాటిని కొందరు అద్దెకిస్తూ దోచుకుంటున్నారు. ఇటీవల కాలంలో పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ చెందిన ఖాళీ స్థలం పక్కనే డబ్బా కొట్టులను పెట్టుకొని దర్జాగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. పైగా కొందరు డ్రైనేజీల పైనే డబ్బా కోట్లను పెట్టి తమ వ్యాపార సామ్రాజ్యాన్ని పెంచుకుంటున్న పరిస్థితి నెలకొంది. డ్రైనేజీల మీద ఏర్పాటు చేస్తే మురుగునీటిని ఎలా క్లీన్ చేస్తారంటూ కొందరు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ప్రధాన రోడ్డు అంచుల పక్కనే డబ్బా కోట్లను పెట్టి వ్యాపారం చేస్తుండడం వల్ల కొన్ని సందర్భాలలో ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా వాహనదారులు సైతం ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడం పట్ల వ్యాపారం పేరుతో మరికొందరు డబ్బాకోట్లను తయారు చేసుకొని నేరుగా రోడ్డు పక్కన డ్రైనేజీల పైన పెట్టి ప్రజలకు అసౌకర్యాన్ని కలిగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకి ఇరువైపులా ఏర్పాటుచేసిన అక్రమ దుకాణాలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలకు అసౌకర్యం కలుగకుండా కాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**భద్రాచలం, ఏప్రిల్ 5( ప్రజా ప్రతిభ):**

భారతదేశ మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా స్థానికంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, సర్పంచ్ పూనే కృష్ణతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జేఏసీ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ మాట్లాడుతూ, జగ్జీవన్ రామ్ దేశానికి సుమారు 60 సంవత్సరాల పాటు విశిష్ట సేవలందించిన మహనీయుడని కొనియాడారు. అట్టడుగు వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన గొప్ప నాయకుడిగా ఆయనను చరిత్ర ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు.భారత రాజ్యాంగాన్ని బీఆర్ అంబేద్కర్ రూపొందించినప్పటికీ, దాన్ని పరిరక్షించడంలో జగ్జీవన్ రామ్ పార్లమెంట్లో కీలక పాత్ర పోషించారని తెలిపారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటంలో ఆయన ప్రదర్శించిన రాజకీయ చతురత అపారమని పేర్కొన్నారు. చిన్న వయసులోనే రాజకీయాల్లో అడుగుపెట్టి ఉప ప్రధానిగా ఎదిగిన జగ్జీవన్ రామ్ జీవిత గాథ ప్రేరణాత్మకమని అన్నారు. అంటరానితనం వంటి సామాజిక అడ్డంకులను అధిగమించి, చివరి వరకు రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి పనిచేశారని వివరించారు. రిజర్వేషన్ల పరిరక్షణతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల హక్కుల కోసం ఆయన చేసిన కృషి అపూర్వమని చెప్పారు.

విద్యార్థి దశలోనే బీహార్లో ఉన్న “రెండు కుండల నీళ్లు” వంటి వివక్ష విధానాలను చెరిపివేసిన ధైర్యసాలి నాయకుడు జగ్జీవన్ రామ్ అని ఎమ్మెల్యే కొనియాడారు. దేశ మూలవాసుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడికి ఘన నివాళులు అర్పించారు.

సర్పంచ్ పూనే కృష్ణ మాట్లాడుతూ, జగ్జీవన్ రామ్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శమని, సమానత్వ సమాజ నిర్మాణంలో ఆయన చూపిన మార్గం ఎప్పటికీ మార్గదర్శకమని పేర్కొన్నారు.

కార్యక్రమం అనంతరం నాయకులు ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన సేవలను స్మరించుకున్నారు.

# మండలంలో లారీ ఢీకొని ఇద్దరి దుర్మరణం

**అశ్వారావుపేట, ఏప్రిల్ 05 (ప్రజా ప్రతిభ) :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల పరిధిలోని గాండ్లగూడెం శివారులో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఆంధ్రప్రదేశ్లోని ఏలూరు జిల్లా తాటి రామన్నగూడెం చెందిన మడకం సంతోష్, మడకం పండు, సందీప్ లో గా గుర్తించారు. వారు బైక్ పై వెళుతుండగా లారీ వీరిని ఢీకొట్టింది. చిచ్చోడి గుంపులో వేడుకకు హాజరై తిరిగి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు.

అశ్వారావుపేట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా జరిగిన ఈస్టర్ వేడుకలు...

## పాస్టర్ తెల్లూరి ప్రసాద్ ఫిలిప్ ఆధ్వర్యంలో వాక్యోపదేశం...

## అధిక సంఖ్యలో పాల్గొన్న సంఘస్తులు..

## . అనంతరం ప్రేమ విందుపర్పాటు...



**వైరా ఏప్రిల్ 5( ప్రజా ప్రతిభ)**

వైరా మున్సిపాలిటీ పరిధిలో కొత్త కాలనీలోని సిఎస్ఐ చర్చిలో పాస్టర్ తేలూరి ప్రసాద్ ఫిలిప్ ఆధ్వర్యంలో ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు మరణం నుంచి మూడవరోజు బయటికి రావటమే పునరుద్ధరణ అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంఘస్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు

## బయ్యారం ప్రెస్ క్లబ్ అధ్యక్ష,ఉపాధ్యక్షులుగా

# సంకపల్లి సుమన్ రెడ్డి,బానోత్ స్వామి ఏకగ్రీవం






**బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 5.**

బయ్యారం ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల కేంద్రంలో రిజిస్ట్రేషన్ 348/2021 ప్రెస్ క్లబ్ కార్యాలయంలో సీనియర్ జర్నలిస్ట్ నాయిని ఇంద్రారెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించగా నూతన కమిటీని ఎన్నుకున్నారు.మూడోసారి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా (వార్త రిపోర్టర్) సంకపల్లి సుమన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా దారావత్ వెంకట్రామ్,ఉపాధ్యక్షుడిగా బానోత్ స్వామి,సహాయ కార్యదర్శిగా చామర్తి వినయ్ కుమార్,కోశాధికారిగా భూక్యా మంగుతో పాటు గౌరవ సలహాదారులుగా షేక్ జీలాని,నాయిని ఇంద్రారెడ్డి ని సభ్యులంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం నూతన ప్రెస్ క్లబ్ కమిటిని షేక్ యుసాఫ్ పాషా,రామసహాయం ప్రకాష్ రెడ్డి,కేస మునీందర్,పాముల విద్యాసాగర్,సపవత్ సంతోష్,కపిల్ చౌదరి నీలారపు సంపత్ యాదవ్ లు నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుమన్ రెడ్డి మాట్లాడుతూ అన్ని విధాలుగా అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని అన్నారు. తనను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న క్లబ్ సభ్యులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్టిజన్ల ధర్నా డిమాండ్లు తీర్చకపోతే సమ్మె

**బయ్యారం,ప్రజా ప్రతిభ, ఏప్రిల్ 5.**

విద్యుత్ శాఖలో ఎన్నో సంవత్సరాల నుండి పనిచేస్తున్నా వారికీ తగినంత గుర్తింపు లేదని విద్యుత్ శాఖలో ఆర్టిజన్స్ కు ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ తో కూడినటువంటి కన్వర్షన్ వర్తింప చేయాలని అలాగే అన్మాడ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించి విలీనం చేసుకోవాలని స్పాట్ బిల్డర్స్ ని 30 రోజుల పని దినముల వేతనం కల్పించాలని అలాగే వివిధ కారణాలవల్ల ఆర్టిజన్స్ కాకుండా మిగిలిన పోయిన వారిని ఆర్టిజన్స్ గా గుర్తించాలని గత 26,30తారీకుల రోజున డివిజన్ ఆఫీసు ముందు ధర్నా మరియు ఏప్రిల్ 2 తేదీన ధర్నా వంట వార్పు కార్యక్రమాలు చేపట్టారు. అయినా యాజమాన్యం ప్రభుత్వం స్పందించలేదు కావున ఏప్రిల్ 7 తారీఖున ఎన్పిడిసియల్ ఆఫీస్ ఆవరణలో ధర్నా కార్యక్రమం
8 తారీకు నుండి సమ్మెలో పాల్గొనేందుకు వాల్ పోస్టర్ వివిధ కార్యాలయల వద్ద అతికించారు. కావున విద్యుత్ కార్మిక లోకం 7 తారీఖున ఎన్పిడిసియల్ ఆఫీస్ ధర్నా, 8 తారీకు నుండి సమ్మె లో అధిక సంఖ్యలో పాల్గొనాలని టీవిఏఈ జేఏసీ జిల్లా చైర్మన్ జిల్లోజు అశోక్ డివిజన్ చైర్మన్ డివిజన్ చైర్మన్ ఎండి మసూద్ పాషా
డివిజన్ కన్వీనర్ నీరు వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు వాసం సారంగపాణి పిలుపునిచ్చారు.వీరు వెంట సురేష్ ఏలేందర్ తదితరులు ఉన్నారు.



# సమానత్వం కోసం పోరాడిన మహానేతకు ఐటీడీఏలో నివాళులు

## బాపూజీ ఆశయాలను కొనసాగిద్దాం: ఎస్‌డీసీ రవీంద్రనాథ్

**భద్రాచలం ఏప్రిల్5( ప్రజా ప్రతిభ)**



దేశ స్వాతంత్ర్యం, సామాజిక సమానత్వం మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటం సాగించిన మహనీయుడు, భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని ఐటీడీఏ ఎస్‌డీసీ రవీంద్రనాథ్ పేర్కొన్నారు. ఆదివారం ఐటీడీఏ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రంలోని ఒక వెనుకబడిన కుటుంబంలో జన్మించి, తన కృషి, పట్టుదలతో దేశ రాజకీయాల్లో ప్రముఖ స్థానాన్ని సంపాదించుకున్నారని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా, రాజకీయ నాయకుడిగా ఆయన విశేష సేవలందించారని చెప్పారు. 'బాపూజీ'గా ప్రసిద్ధి చెందిన ఆయన భారత పార్లమెంటులో సుమారు 40 సంవత్సరాల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడంతో పాటు ఉప ప్రధానిగా కూడా సేవలందించారని గుర్తుచేశారు.అంటరాని వర్గాల హక్కుల కోసం 1935లో ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ స్థాపనలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికై ప్రజాసేవలో నిమగ్నమయ్యారని చెప్పారు. గ్రామీణ, కార్మిక వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసి ప్రజల్లో చైతన్యం నింపిన మహానుభావుడని కొనియాడారు. అటువంటి మహనీయుని ఆదర్శాలను అనుసరించి ప్రతి ఒక్కరూ తమ విధుల్లో నిబద్ధతతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఏవో సున్నం రాంబాబు, మేనేజర్ ఆదినారాయణ, శ్రీనివాస్, లక్ష్మయ్య, మోహన్, పవన్, గణేష్ తదితరులు మరియు వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

# గేమ్స్ అథారిటీకి పల్లె ప్రకృతి వనం

## పట్టణానికి నడిబొడ్డున ఉన్న ప్రకృతి వనం నాశనం

## నూతనంగా నిర్మించబోతున్న స్టేడియం కు అప్పగింత

## మినీ స్టేడియంకు ఐదు ఎకరాలు సరిపోదా?

## ప్రకృతి వనాన్ని నాశనం చేయడానికి గల కారణాలు ఏంటి?

## దినదినాభివృద్ధి చెందుతున్న పేటకు ప్రకృతి వనం దూరం

## స్థానిక ఎమ్మెల్యే స్పందించాలని కోరుతున్న పేట ప్రజలు

**అశ్వారావుపేట, ఏప్రిల్ 05 (ప్రజా ప్రతిభ) :**







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంగా ఏర్పడి 15 సంవత్సరాలు గడుస్తున్నా గాని ఎక్కడ ప్రజలకు ఒక్క పార్కు కూడా అందుబాటులోకి రాలేదు. గత ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ గ్రామానికి పల్లె ప్రకృతి వనం కార్యక్రమంలో భాగంగా అశ్వారావుపేట పట్టణా నడిబొడ్డులో గల జంగారెడ్డిగూడెం రోడ్డులో పల్లె ప్రకృతి వనాన్ని అందంగా తీర్చిదిద్దారు. ఎన్నో మొక్కలు నాటి పచ్చదనాన్ని నింపారు. పిల్లలకు ఆడుకోవడానికి ఆట వస్తువులు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించిన ఈ యొక్క పల్లె ప్రకృతి వనం ఇప్పుడు దీనస్థితిలోకి మారిపోయింది. గత మూడు సంవత్సరాల నుండి ప్రకృతి వనాన్ని పట్టించుకునే నాధుడే లేడు. ఒక ప్రభుత్వం అప్పజెప్పిన పనిని గ్రామపంచాయతీ అధికారులు కూడా సక్రమంగా చేయలేదు. అప్పట్లో ప్రభుత్వం ఈ పల్లె ప్రకృతి వన బాధ్యతలను గ్రామపంచాయతీ అధికారులకు అప్పజెప్పగా, గ్రామపంచాయతీ వారు ప్రభుత్వం అధికారంలో ఉన్నన్నాళ్ళు పట్టించుకోని ప్రభుత్వం మారిన వెంటనే గాలికి వదిలేసింది. ఎంతో అందంగా తీర్చిదిద్దిన పల్లె ప్రకృతి వనం నేడు పిచ్చి మొక్కలతో మందు సీసాలతో నిండి పిల్లలకు మరియు ఇక్కడకు వచ్చే ఎంతోమంది వాకింగ్ ప్రియులకు ఇబ్బందికరంగా మారింది. ఇంత శిథిలావస్థలో పిచ్చి మొక్కలతో నిండిన ప్రకృతి వనం విష సర్పాలకు మరియు మందుబాబులకు ఇతర కార్యకలాపాలకు అడ్డాగా మారిపోయింది. మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత దీనిని రూపాంతరం చెంది పార్కుగా ఎన్నో సౌకర్యాలను తీర్చిదిద్దే అవకాశం ఉంటుందని ప్రజలు అభిప్రాయపడే లోపు ఈ ప్రకృతి వనాన్ని పక్కన నిర్మించబోయే మినీ స్టేడియం కు అప్పు చెప్పేశారు. మినీ స్టేడియం కట్టడానికి అక్కడ భారీగా ఉన్న ఐదు ఎకరాల స్థలం సరిపోదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ మినీ స్టేడియం కు పక్కన ఉన్న ప్రకృతి వనాన్ని నాశనం చేసి అప్పజెప్పే ప్రయత్నాలు శరవేగంగా నడుస్తున్నాయి. ఇందుకుగాను ప్రకృతి వనంలో ఉన్న ప్రజలకు నీడనిచ్చే ఎన్నో భారీ వృక్షాలను నరికివేత కార్యక్రమం చేపట్టారు. ఉన్న ప్రకృతి వనాన్ని నాశనం చేసి మినీ స్టేడియం కు ఇచ్చేస్తే పేటలో ఇక ప్రజలు ఉపశమనం పొందడానికి ఎక్కడ స్థానం లేదు. అక్కడ ఉన్న ప్రకృతి వినాలని నాశనం చేయకుండా కేవలం పరిశుభ్రంగా ఉంచి అందులో కొన్ని సదుపాయాలను ప్రజలకు అందుబాటులో తీసుకొస్తే పట్టణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఓపెన్ జిమ్ లాంటివి పార్కులో అందుబాటులోకి తీసుకొస్తే చాలామందికి ఉపయోగకరంగా ఈ యొక్క ప్రకృతి వనం ఉంటుంది. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రకృతి వనాన్ని అభివృద్ధి చేయడం ఇష్టం లేక నాశనం చేస్తున్నారా అని ప్రజలు సందేహ పడుతున్నారు. ప్రకృతి వనం స్థానంలో మున్సిపాలిటీ పార్క్ అనే పేరుతో ఈ వనాన్ని అభివృద్ధి పరిస్తే ప్రభుత్వంతో సంబంధం లేకుండా పార్క్ అనేది అందుబాటులోకి వస్తుంది. ఈ యొక్క సమస్యలను స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం, పిల్లలకు ఆడుకోవడానికి ఆట వస్తువులు వంటి సౌకర్యాలు తో పార్కును అప్గ్రేడ్ చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రజలు కోరుతున్నారు. ప్రకృతి వనాన్ని నాశనం చేసి స్టేడియం కు స్థలం కేటాయించడం సరైన పద్ధతి కాదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ప్రభుత్వ స్థలాలు ఉన్న అశ్వారావుపేట లో ప్రకృతి వనాన్ని నాశనం చేసి స్టేడియం నిర్మించడం సరైనది కాదు. స్టేడియం కు కేటాయించిన స్థానంలోనే స్టేడియంలో నిర్మించాలని, ఇందుకుగాను ప్రణాళికలు సిద్ధం చేసి ఆదేశాలు జారీ చేయాలని అధికారులను స్థానిక ప్రజానికం డిమాండ్ చేస్తున్నారు.

# సమస్యలు పరిష్కరించేందుకే ఇంటింటికి సిపిఐ

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట, బెజవాడ

**బోనకల్, ఏప్రిల్ 5 (ప్రజా ప్రతిభ) :**




గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకే ఇంటింటికి సిపిఐ కార్యాక్రమాన్ని చేపట్టినట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, బెజవాడ రవిబాబు తెలిపారు. మండలంలోని కలకోట గ్రామంలో సిపిఐ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తోట రమాంజనేయులు, బెజవాడ రవిబాబులు మాట్లాడుతూ... గ్రామాల్లో అర్హత గల పేదలు పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు ఎదురుచూస్తున్నారన్నారు. ఐదు రోజులకు ఒకసారి మిషన్ భగీరథ మరమ్మత్తుల వల్ల నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే శాశ్వత మరమ్మత్తులు చేపట్టి తాగునీటి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యాలయం నూతన కార్యాలయం మంజూరు చేయాలని, స్మశాన వాటిక ప్రహారీ గోడ నిర్మించాలని కోరారు. సాగర్ జలాలతో కలకోట చెరువు నింపాలని, కలకోట నుంచి మోటమర్రి వరకు రోడ్డును, కలకోట బ్రాహ్మణపల్లి మధ్య నున్న కల్వర్టు పూర్తి చేయాలని, గ్రామం లో సైడ్ డ్రైనేజ్లు, సీసీ రోడ్లు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు. కలకోట చెరువుకు ట్యాంక్ బండ్ నిర్మాణం, విద్యుత్ దీపాలు త్వరతగతిన పూర్తి చేయాలని చేయాలని సిపిఐ జిల్లా సమితి పక్షాన డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా సమితి సభ్యురాలు బత్తినేని నీరజ, మండల కార్యదర్శి యంగల ఆనందరావులు ఇంటింటికి సిపిఐ కార్యక్రమ కరపత్రాలను పంపిణీ చేసి, సమస్యలను పత్రాలను రాసి సిపిఐ మండల సమితి దృష్టికి తీసుకురావాలని, తద్వారా పోరాటాలతో సమస్యలను పరిష్కరించేందుకు సన్నద్ధమవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాసరావు, యంగల వెంకటమ్మ, మత్స్యశాఖ సోసైటి అధ్యక్షులు బలుగూరి అచ్చయ్య, శాఖ కార్యదర్శి యంగల పెద్ద రమేష్, వార్డు మెంబర్లు యంగల కృష్ణవేణి, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు షేక్ అబ్బాస్మియా, యంగల రమ్య, మరీయమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు విరుద్దశీ- విద్యా కమీషన్ నివేదిక

**తొర్రూర్, రూరల్, ఏప్రిల్ 05, (ప్రజా ప్రతిభ):**

తెలంగాణా విద్యా కమీషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక ఉపాధ్యాయుల మనోభావాలకు విరుద్దశీ అని టిపిటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాలాష్టి రమేష్, పులిచింత విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు.తొర్రూర్ పాలకేంద్రం సమీపంలోని బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం తొర్రూర్ లోని టిపిటిఎఫ్ భవన్ లో తొర్రూర్ మండల శాఖ అధ్యక్షులు కొండం జనార్దన్ అధ్యక్షతన నిర్వహించబడిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల బలోపేతం పై ఆలోచించక ఉపాధ్యాయుల వేతనాలపై విద్యా కమీషన్ మాట్లాడడం విడ్డూరం అన్నారు. గడిచిన రెండు సంవత్సరాలుగా ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశం లో టిపిటిఎఫ్ ఉపాధ్యాయ దర్శిని మాస పత్రిక సంపాదకులు సూరం ఉపేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పెండ్లి రవీందర్ రెడ్డి,తొర్రూర్ మండల ప్రధాన కార్యదర్శి కొలుపుల శ్రీనివాస్, దంతాలపల్లి మండల ప్రదాన కార్యదర్శి చింతల సురేష్, సీనియర్ నాయకులు కొయ్యడ, కుమార స్వామి, తోట రమేష్ గారాలు పాల్గొన్నారు.



ప్రజా ప్రతిభ
https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha News
సోమవారం
06 ఏప్రిల్ 2026

# పేదోళ్ల ఇండ్లకు ఇంటి పట్టాలు ఇవ్వాలి

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ సర్నపు సోమయ్య డిమాండ్.**








మహబూబాబాద్ ఏప్రిల్ 5 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ పట్టణంలోని ఆదివారం సీతారాం ఏచురి నగర్ కాలనిలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమన్ని ఉద్దేశించి,సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ సర్నపు సోమయ్య మాట్లాడుతూ..మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని సీతారాం ఏచురి నగర్ కాలనిలో గత 4సం రాలుగా అనేక నిర్బంధాన్ని కేసులు జైలు జీవితాలు గడుతూ దాదాపు 700కుటుంబాలు ఇండ్లు కట్టుకొని నివసిస్తున్నారు అట్టి ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని అనేక సార్లు రెవిన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ కి రెవిన్యూ మంత్రి కి మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ కి అనేకసార్లు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని దరఖాస్థులు ఇచ్చాము .కానీ ఇప్పటివరకు పట్టాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో జీవో నెంబర్ 58.59 మహబూబాబాద్ పట్టణం అనేక మంది నీరు పేదలు కట్టుకున్న ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని అప్పట్లో పట్టణానికి చెందిన 5వేయిల మంది ఆన్లైన్ లో దరఖాస్థులు పెట్టుకున్నారు. కానీ వారికీ ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేసారు.కట్టుకున్న ఇండ్లకు పట్టాలు లేకపోవడంతో ఇంటి నెంబర్లు కరెంట్ మీటర్లు ఇందిరమ్మ ఇండ్లు కూడా రావట్లేదాని దంతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు.ఎప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం సంబంధించిన రెవెన్యూ అధికారులతో సర్వే చేపించి ఇండ్లు వేసుకున్న నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని లేని వెడల ప్రజా పోరాటాలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి లు పార్టీ సభ్యులు తదితరులు పాల్గున్నారు

## సామాజిక న్యాయానికి ప్రతీక బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**- జిల్లా పోలీసు కార్యాలయంలో ఘన నివాళులు -- యువతకు ఆయన ఆశయాలు ఆదర్శం**



మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 5 (ప్రజా ప్రతిభ):

సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు పోరాడిన మహనీయుడు, స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు యుగయుగాల పాటు నిలిచిపోతాయని మెదక్ ఏఆర్ డీఎస్పీ రంగా నాథ్ అన్నారు.డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు సమర్పించారు. కార్యక్రమం భావోద్వేగభరితంగా, గౌరవప్రదంగా జరిగింది.
ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ...వెనుకబడిన వర్గాల నుంచి ఎదిగి దేశ రాజకీయాల్లో అగ్రగామిగా నిలిచిన జగ్జీవన్ రామ్ గారు ప్రజాస్వామ్యానికి జీవం పోశారని కొనియాడారు. పార్లమెంటులో నాలుగు దశాబ్దాలపాటు విశిష్ట సేవలు అందించి, ఉప ప్రధానిగా, రక్షణ మంత్రిగా దేశాభివృద్ధికి అంకితభావంతో పనిచేశారని తెలిపారు.స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ పిలుపుతో ముందుకు సాగి, నిస్వార్థ సేవకు ప్రతీకగా నిలిచిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవానికి బలమైన పునాది వేసి దేశ ఆహార భద్రతను కాపాడిన మహోన్నత నాయకుడని వివరించారు.యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలని, సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ శైలేందర్, ఎస్బీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొని మహానేతకు గౌరవ నివాళులు అర్పించారు.“జగ్జీవన్ రామ్ ఆశయాలు -- సమాజానికి శాశ్వత మార్గదర్శకం”

## చౌక దుకాణాల పనితీరు ఆదర్శం కలెక్టర్

**రేషన్ షాపుల బియ్యం తూకాల పరిశీలన**

**నిత్యావసర వస్తువుల పంపిణీలో పారదర్శకత, జవాబుదారీతనం**

**అత్యంత పారదర్శకంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు మూడు నెలల రేషన్ పంపిణీ.**

**జిల్లాలో 520 రేషన్ దుకాణాలు**

**పిడీఎస్ ప్రయోజనాలు పారదర్శకంగా, సమర్థవంతంగా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం కోసం పటిష్ట చర్యలు**

**ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మకుండా, గందరగోళానికి లోనుకాకుండా, ప్రశాంతంగా తమకు లభ్యమయ్యే (03) నెలల రేషన్ సరుకులను పొందాలి.**

**ఏప్రిల్, మే, జూన్ (3) నెలల రేషన్ సరఫరా - ఈ నెల 30 వరకు పంపిణి**

**మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**





మెదక్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 5(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

మెదక్ జిల్లాలో చౌక దుకాణాల పనితీరు ఆదర్శంగా ఉందని నిత్యావసర వస్తువుల పంపిణీలో పారదర్శకత, జవాబుదారీతనంక్షేత్రస్థాయిలో కనపడుతుందని,పిడీఎస్ ప్రయోజనాలు పారదర్శకంగా, సమర్థవంతంగా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం కోసం పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని ప్రజలు ఎలాంటి వదంతులు అసత్య ప్రచారాలు నమ్మకుండా ప్రశాంతంగా తమకు లభ్యమయ్యే మూడు నెలల రేషన్ ఈ నెల 30 వరకు పొందాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని పత్తి నగర్ ప్రాంతంలో షాప్ నెంబర్ -04 చౌక ధరల దుకాణాన్ని కలెక్టర్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, పౌరసరఫరాల ఇన్స్పెక్టర్ నరసింహులు, సిబ్బంది నాగరాజు, తో కలిసి ఆదివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్టాక్ ను తూకాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు లబ్ధిదారులతో సంభాషించారు. చౌక ధరల దుకాణాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని లబ్ధిదారులు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ జరగాలని ఆదేశించారు. లబ్ధిదారులు లేవనెత్తిన ఏవైనా సమస్యలు లేదా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ సిబ్బంది సివిల్ సప్లై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మహనీయుల ఆశయాలు కొనసాగించాలి

**యువత ఉన్నత విద్యను అభ్యసించడం కోసం ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం చేపట్టింది.**

**ఎస్సీ, ఎస్టీలు , అన్ని వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించింది.**







మహబూబాబాద్ ఏప్రిల్ 5 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఆదివారం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ..బీహార్ లోని చిన్న కుగ్రామంలో జన్మించిన డా బాబు జగ్జీవన్ రామ్ దేశానికి కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా తన అమూల్యమైన సేవలందించారని ఆయన సేవలను కొనియాడారు.స్వాతంత్ర్య పోరాటంలో చురుకుగా పాల్గొన్న గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని తెలిపారు. ప్రతి ఒక్కరూ కృషి, పట్టుదలతో సాధన చేస్తే విజయం సాధ్యమవుతుందని నిరూపించిన గొప్ప వ్యక్తి డా బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. అన్ని వర్గాలకు సమాన అవకాశాలు మరియు సామాజిక న్యాయం కోసం, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ ఏర్పాటు, వర్గీకరణ తదితర అంశాలపై దేశ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని తెలిపారు.నేటి తరాలకు డా. బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శమని యువత ఆయన బాటలో పయనించి అభివృద్ధిలో మన జిల్లాకు, రాష్ట్రానికి తద్వారా దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని, ప్రతి ఒక్కరికి ఉన్నతమైన విద్యను అందించాలని ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం చేపట్టిందని తద్వారా కులరహిత సమాజం ద్వారా ఉన్నత విద్యను అభ్యసించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.జిల్లాలోని వెనుకబడిన వర్గాలకు ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వం చే కల్పించే ప్రతి అభివృద్ధి పథకాలను అందించడమే జిల్లా యంత్రాంగం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు,అంతకుముందు వివిధ సంఘాల ప్రతినిధులు ఆర్డీవో జిల్లా అధికారులు రైల్వే స్టేషన్ ముందు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రావ్ యొక్క గొప్పదనాన్ని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జ్యోతి, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా అధికారులు దేశి రామ్ నాయక్, సబిత, రాజేంద్రప్రసాద్, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, తదితరులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు నివాళులు అర్పించారు, మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి రమేష్, కౌన్సిలర్లు అంబాల శివకుమార్ దిలీప్ రవి సిహెచ్ అరుణ నిరుటి హేమ, వివిధ కుల సంఘాల నాయకులుకామ సంజీవ గుగులోతు కిషన్ నాయక్ మందుల రఘు ఇరుగు భాస్కర్ పులి శీను ఇనుగుర్తి సుధాకర్ దుడ్డెల రామ్మూర్తి శివ నాయక్ ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కమిటి సభ్యులు, ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమతా దీప్తి తరాలకు చేరాలి : నగేష్ పిలుపు

**- ఘనంగా డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు -- మెదక్‌లో ఉత్సాహం**







మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 5 (ప్రజా ప్రతిభ):

మానవతావాది, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమతావాది డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించే దిశగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ నగేష్ పిలుపునిచ్చారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జగజ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు ఆకుల పెంటయ్య, చైర్మన్ సంజీవ్, కో కన్వీనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.మొదటగా అదనపు కలెక్టర్ నగేష్, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి మహనీయుడు డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా నివాళులర్పించారు.జయంతి వేడుకల సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆటపాటలతో పండుగ వాతావరణం సృష్టించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రిజర్వేషన్లను వినియోగించుకుని విద్యలో రాణించాలని సూచించారు. విద్యతోనే సాధికారత సాధ్యమని చాలా ముందుగానే గ్రహించిన మహానుభావుడు జగజ్జీవన్ రామ్ అని అన్నారు. ఆయన జీవితం బడుగు బలహీన వర్గాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు కవితా రూపంలో జగజ్జీవన్ రామ్ జీవిత చరిత్రను వివరించారు. అలాగే విగ్రహ ఏర్పాటు కోసం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుతో సంప్రదించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సీ సామాజిక వర్గ నాయకులను సన్మానించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

# దేశ ప్రజల సంక్షేమం కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివి కలెక్టర్

**జిల్లా కేంద్రంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.**

**నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ , మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక భూపతి రాజు,అదనపు కలెక్టర్ నగేష్ , డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు కుల సంఘం నాయకులు.**






మెదక్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 5(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూబాబు జగజ్జీవన్ రామ్ దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహానేత అని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దళితుల అభ్యున్నతి కోసం ఆయన చేసిన త్యాగాలు, సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఆయన నిబద్ధత, నిజాయితీ, ప్రజాసేవా తపన ప్రతి నాయకుడికి ఆదర్శమని, యువత ఆయన జీవితం నుండి స్ఫూర్తి పొందాలని సూచించారు. దేశ ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలను ఎప్పటికీ మరువలేమని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు,తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు ఆకుల పెంటయ్య కమిటీ చైర్మన్ డి సంజీవ్, వైస్ చైర్మన్ జి. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దుర్గ ప్రసాద్, ఎమ్మార్పీఎస్ బాలరాజు, వివిధ సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మేడారం ఘటనలో గాయపడిన ఆదివాసి పూజారి

**సిద్ధబోయిన రమేష్ కుమారుడు యువన్ కు ప్రభుత్వం కోటి రూపాయల ఆర్థిక సాయం ఇవ్వాలని**

**మన్య సీమ పరిరక్షణ సమితి మంగపేట మండలం అధ్యక్షుడు తాటి నాగరాజు డిమాండ్ చేశారు**



మంగపేట ఏప్రిల్ 5(ప్రజా ప్రతిభ):

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలోని సమ్మక్క సారలమ్మ సన్నిధిలో ప్రమాదవశాత్తు ఆదివాసి పూజారి సిద్ధబోయిన రమేష్ కుమారుడు యువన్ కు ప్రమాదవశాత్తు ఈ ఘటన జరిగింది దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించాలని మన్య సీమ రక్షణ సమితి డోలు దెబ్బ సంఘం డిమాండ్ చేస్తుంది బాలుడి వైద్య ఖర్చులు మొత్తం ప్రభుత్వమే భరించి ఒక కోటి రూపాయల ఆర్థిక సాయం అందించి వారి కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలని కోరుతూ మళ్లీ ఇలాంటి సంఘటనలు ఘటనలు పునరావతం అవ్వకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలియజేస్తూ ఈ ఘటనలో నష్టపోయిన కుటుంబాని ఓదార్చి ప్రభుత్వం వెంటనే కోటి రూపాయల ఆర్థిక సాయం ఇచ్చి ఆదుకోవాలని కోరుతూన మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు కోరారు ఈ కార్యక్రమంలో మన్యసీమ జిల్లా నాయకులు ఆక తిరుమలరావు, గొప్ప చంద్రకాంత్, పూనెం రాములు, అనేబోయిన సమ్మయ్య, చాద హరిబాబు, మన్యసీమ మహిళ నాయకులు ఇరుప అరుణ, తోలేం సౌమ్య, పునెం సావిత్రి, వాగబోయిన లావణ్య, కురుసం జ్యోతి, ఇరుప రజిని, మన్య సీమ మండల నాయకులు కొమరం రవి, చీమల నాగభూషణం, జబ్బ నరేష్, తదితరులు పాల్గొన్నారు,

# ఆరోగ్య వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు జిల్లా బ్యూరో, ఏప్రిల్ 5, (ప్రజా ప్రతిభ )

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 6 నుండి 11 వరకు ఆరోగ్య వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.ఆదివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆరోగ్య వారోత్సవాల నిర్వహణకు సంబంధించి సంబంధిత విభాగాల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో ఆరోగ్య వారోత్సవాలను పురస్కరించుకొని వారం రోజులపాటు ఆరోగ్యానికి సంబంధించిన వివిధ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 6 వ తేదీన న ఫుడ్ సేఫ్టీ ఆహార భద్రతపై దృష్టి పెట్టి ఆహార కల్తీ వల్ల వచ్చే జబ్బుల గురించి అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ వరకు “ హీట్ రైట్ వాక్” నిర్వహించాలన్నారు. 7వ తేదీన న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించాలన్నారు. 8వ తేదీ న సురక్షిత మాతృత్వ దినోత్సవం సందర్భంగా వర్క్ షాప్ నిర్వహించాలని సూచించారు. 9వ తేదీ న ఎయిడ్స్ అవేర్నెస్ రెడ్ రన్ వాక్ నిర్వహించి అవగాహన కార్యక్రమం చేపట్టాలన్నారు.10 వ తేదీ న హోమియోపతి అండ్ ఆయుష్ డే సందర్భంగా జిల్లా కేంద్రం లోని గిరిజన భవనంలో యోగా డిమానిస్ట్రేషన్ క్యాంపు నిర్వహించాలని పేర్కొన్నారు. 11వ తేదీన డ్రగ్ నియంత్రణ విభాగం ద్వారా ప్రజలకు మందుల వినియోగంపై అవగాహన, డ్రగ్ అబ్యుస్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాన్నారు. వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలకు సంబంధించిన వివిధ అంశాలను వివిధ విభాగాల బాధ్యతలను డిఎంహెచ్ఓ వివరించారు. వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ ఆరోగ్య వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, డిఎంహెచ్ఓ డాక్టర్ గోపాల్ రావు, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్, డి ఎస్ పి, డిపిఓ వెంకయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత, డి ఈ ఓ సిద్ధార్థ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నేడు ప్రజావాణి గిరివాణి కార్యక్రమం ఐటీడీఏ ఏటూరునాగారంలో

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ములుగు జిల్లా బ్యూరో, ఏప్రిల్ 5, (ప్రజా ప్రతిభ )

సోమవారం ఐటీడీఏ ఏటూరునాగారంలో ప్రజావాణి - గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఈ నెల 06వ తేదీన సోమవారం ఏటూరునాగారంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో ప్రజావాణి - గిరివాణి (గిరిజన దర్బార్) నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని గిరిజనులు, గిరిజనేతరులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొని తమ అర్జీలను సమర్పించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.




# రేషన్ కార్డుదారులకు 3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీ

**ఏప్రిల్ నెల (30 రోజులు) పంపిణీ.**

**ఒక్కో లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ.**

**జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సేని.**

ములుగు జిల్లా బ్యూరో, ఏప్రిల్ 5,( ప్రజా ప్రతిభ )



రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా నేపథ్యంలో ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలకు సంబంధించిన బియ్యం ఏప్రిల్ నెలలోనే లబ్ధిదారులకు అందరికీ పంపిణీ చేయడం జరుగుతుందని ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సేని ఒక ప్రకటనలో తెలిపారు.ములుగు జిల్లాలో దాదాపు 1 లక్ష 2 వేలకి పైగా కార్డుదారులకు, ఒకేసారి మూడు నెలలకు సరిపడ కోటా 5,490 ఎం టి ఎస్ సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించి ,తగు ఏర్పాట్లు చేసినామని దీనిలో భాగంగా ఒకేసారి మూడు నెలలకు సంబంధించి ఒక్కో కార్డుదారుడు 3 సార్లు వేలి ముద్ర (థంబ్) వేయాల్సి ఉందని, అందువల్ల ఏప్రిల్ నెల (30 రోజులు ) పంపిణీ ఉంటుందని ఆయన ప్రకటనలో తెలిపారు.

# టీటీడీసీఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా బచ్చు పూర్ణచంద్రరావు




వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 5 ప్రజా ప్రతిభ...

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం శ్రీ సత్య దేవా మెడికల్స్ యజమాని బచ్చు పూర్ణచంద్రరావు తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆయన ఆదివారం హైదరాబాదులోని టీటీడీసీఏ భవన్ లో యూనియన్ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకుల సమక్షంలో, హర్షద్వానాల మధ్య సంయుక్త కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేశారు. ములుగు జిల్లా కార్యదర్శిగా యూనియన్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, నాయకుల ప్రశంసలు అందుకున్నారు. ఇందులో భాగంగా ఆయన సేవలకు గుర్తింపుగా ది తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ మేరకు హైదరాబాదులో రాష్ట్ర యూనియన్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రమాణ స్వీకరణ అనంతరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మృత్యుంజయ రెడ్డి పూర్ణచంద్రరావు ను, పట్టు శాలువ తో సత్కరించి మెమొంటో అందజేశారు. నూతన సంయుక్త కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంకటాపురం వాస్తవ్యులు బచ్చు పూర్ణచంద్రరావును, వెంకటాపురం, వాజేడు మండలాలతో పాటు ములుగు జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ తో పాటు, మి త్రులు అభినందనలు తెలుపారు.

# చిరుతపల్లి వన్ ఆశ్రమ బాలికల పాఠశాలను గురుకులం చేయాలి...

వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 5 ప్రజా ప్రతిభ

ములుగు జిల్లా వెంకటాపురం లోని చిరుతపల్లి వన్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను గురుకులం గా చేయాలని గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని బె స్త గూడెం పంచాఇతి కొమరం భీమ్ కాలనిలో ఆదివాసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పూనెం సాయి దొర మాట్లాడుతూ. పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం కేంద్రంగా, చిరుతపల్లి ఆశ్రమ పాఠశాలను గురుకులం గా చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఉన్నత చదువులు చదవలేక చాలామంది ఆదివాసి బిడ్డలు విద్యకు దూరం అవుతున్నారని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఎక్కువ సంఖ్యలో ఆదివాసులు ఉంటారు కాబట్టి, వారు పదవ తరగతికి పరిమితం అవుతున్నారని, ఇంటర్మీడియట్ గురుకులం చేస్తే ఆదివాసీ బిడ్డలకు ఉన్నత విద్యకు తోడ్పాటుగా ఉంటుందని అన్నారు. ఆదివాసి విద్యార్థుల భవిష్యత్తుని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని వెంకటాపురం లోని చిరుతపల్లి 1గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను తక్షణమే గురుకులంగా ప్రకటించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఆదివాసి విద్యార్థులు పై చేయిగా నిలవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో తాటి లక్మయ్య.,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆటో యూనియన్ నాయకులు అశోక్ జన్మదిన వేడుకలు




**పటాన్చెరు,ఏప్రిల్ 5(ప్రజా ప్రతిభ):**
బి.ఆర్.టి.యు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జూంపాల అశోక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి జుంపాల అశోక్ కు శాలువాతొ సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ టి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి(చోటు ) కొల్లూరి రాజు,జీవన్,దేవరాజ్,బల్వంత్ రెడ్డి, రాంరెడ్డి,నరసింహ, నగేష్, విట్టల్, సురేష్, పండరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## చేర్యాల తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పర్శరాములు మృతి



**చేర్యాల ఏప్రిల్ 5 ప్రజా ప్రతిభ**
చేర్యాల మండలంలోని చిట్యాల గ్రామం లో జక్కుల పరుశరాములు 30 అకస్మాత్తుగా మృతి చెందారు ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు దీంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి యువకులు గ్రామ పెద్దలు పలువురు ఆయన మృతిపట్ల ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తూ.. వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని వేడుకున్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం రాకతోనే నిరుపేదలకు ఇళ్లు




**కామారెడ్డి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 5 ప్రజా ప్రతిభ**

దోమకొండ. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతోనే నిరుపేదలకు ఇళ్ల మంజూరు సాధ్యమైంది అన్నారు. ఆదివారం దోమకొండ మండలం సంగమేశ్వర్ లో గడ్డమీది ఎల్లవ్వ- నరసయ్య, సడుగు కవిత- చంద్రంలు ఇందిరమ్మ గృహ ప్రవేశం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అనంతరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ చొరవతోనే నిరుపేదలకు ఇల్లు మంజూరు అవుతున్నాయని అన్నారు. నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలు ఇళ్ల నిర్మాణానికి ఇచ్చి, గూడు కల్పిస్తున్నందున లబ్ధిదారులు, స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నిరుపేదలకు అందిస్తున్న ఇల్లు చిరస్థాయిగా ఆ కుటుంబానికి జ్ఞాపకంగా నిలుస్తుంది అన్నారు. ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు గడ్డమీది ఎల్లవ్వ -నరసయ్య, సడుగు కవిత - చంద్రం లకు సంగమేశ్వర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి కొత్త బట్టలను అందించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు చంద్రారెడ్డి, పోషవ్వ తదితరులు పాల్గొన్నారు.ద

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కలిసిన నిరంజన్ గౌడ్

**కల్వకుర్తి ఏప్రిల్ 5, ( ప్రజా ప్రతిభ ) ;**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన నాగర్ కర్నూల్ జిల్లా ఓబీసీ అధ్యక్షుడు నర్సంపల్లి మాజీ సర్పంచ్ వాగుల్దాస్ నిరంజన్ గౌడ్ .కేంద్రం మంత్రి సమర్థవంతమైన నాయకత్వంలో తెలంగాణలోని వివిధ ఓబీసీ సామాజిక వర్గాల స్థితిగతులను వివరించి వారి అభ్యున్నతికి అవసరమైన సహకారాన్ని అందించాలని కోరడం జరిగింది. ఈ భేటీ పదవులు కేవలం హోదా కోసం కాదు ప్రజల పక్షాన నిలబడటానికే అని నిరూపించారు. తెలంగాణలోని జిల్లా ప్రజలే పరమావధిగా సాగుతున్న ఈ ప్రయాణంలో మరెందరో యువనాయకులకు 'స్ఫూర్తిదాయకమని'కొనియాడారు.అభివృద్ధిపై విజన్ కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలోని క్షేత్రస్థాయి ప్రజలకు చేరేలా కేంద్ర మంత్రితో చర్చించడం ఆయన కార్యచరణ దక్షతకు నిదర్శనం..జిల్లాలోని వెనుకబడిన వర్గాల గొంతుకగా నిలుస్తూ,ఏ చిన్న సమస్య వచ్చినా ఆయన దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన వేగం రాజకీయ చతురతను చాటుతోంది.“ఈ కార్యక్రమంలో భాజాపా సీనియర్ నాయకులు తాడెం చిన్న, శ్రీకాంత్ జి. అసెంబ్లీ కన్వీనర్.రాజశేఖర్, లక్ష్మణ్, కలవడం జరిగింది.



# ఐ.టీ.డీ.ఏ.లో అక్రమంగా మేనేజర్‌గా కొనసాగుతున్న సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ను బదిలీ చేయాలి

**తుడుం దెబ్బ ఏటూర్ నాగారం మండల అధ్యక్షులు తాటినీలాద్రి**

**మంగపేట ఏప్రిల్ 5(ప్రజా ప్రతిభ):**

ఐ.టి.డి.ఏ ఏటూరు నాగారంలో పరిపాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి ఆదివాసుల అభివృద్ధికి గొడ్డలి పెట్టు లా తయారైందని తుడుం దెబ్బ మండల అధ్యక్షులు తాటి నీలాద్రి ఆరోపించారు. గత ప్రాజెక్టు అధికారి గారి నిర్లక్ష్యపు పరిపాలన పుణ్యమా అని ఐ టి డి ఏ ఉద్యోగులలో క్రమశిక్షణ తప్పి ఏ అధికారి అయితే మాకేంటి అనే ధోరణిలో నడుచుకుంటున్నట్లు స్పష్టంగా కనిపిస్తోందని ఐటీడీఏలో అధికారులు ప్రవర్తించే తీరును బట్టి అర్థమవుతోందని నీలాద్రి తెలియజేశారు. ఏదైనా సమస్యల మీద ఐటిడిఏలోకి వెళితే బాధ్యతారాహిత్య సమాధానాలు ఇవ్వడం రేపు రా..! మాపు రా..! అంటూ ఆఫీస్ చుట్టూ తిప్పించడం అలవాటు చేసుకున్నారని డ్యూటీలకు సైతం ఎప్పుడు పడితే అప్పుడు రావడం ఇష్టం వచ్చినప్పుడు వెళ్ళిపోవడం చూస్తుంటే ఐటీడీఏ ఉద్యోగులు పెట్టి పుట్టారని వాళ్లంతా అదృష్టవంతులు ఇంకొకరు లేరని బయట ప్రజలు గుసగుసలాడుతున్నారని ఎద్దేవా చేశారు. అలాగే ఐటీడీఏలో అక్రమంగా మేనేజర్ బాధ్యతలు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ అయితే మరింతగా తనకు ఎదురు ఎవరూ లేనే లేరు నన్ను ఎవరు పీకేది అనే విధంగా 11 గంటల తర్వాత ఆఫీసుకు రావడం సాయంత్రం 5:00 కంటే ముందే ఆఫీస్ నుండి వెళ్లిపోవడం పై అధికారులను సైతం ఖాతరు చేయరని ఏమైనా అంటే నేను బొచ్చెడు మంది ఐఏఎస్ అధికారులను చూశాను ఏ అధికారైనా నాలుగు రోజులు ఉంటారు వెళ్లిపోతారు మనం లోకల్ అనే పొగరుతో మాట్లాడుతారని కార్యాలయంలోని ఉద్యోగులు మాట్లాడుకుంటున్నారని తెలియజేశారు. పైగా ఇతన్ని ఆఫీసులో అక్రమంగా మేనేజర్ సీటులో కూర్చోబెట్టారని ఇతనిపై ఐటిడిఏ లో రెండు కోట్ల కుంభకోణం కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్నాడని కేసు విచారణలో నిరూపితమై హైకోర్టులో కేసు నడుస్తున్నదని, గౌరవ హైకోర్టు కూడా ఇతన్ని అప్పీలు చేసుకోమన్నా... కోర్టులో అప్పీల్ చేసుకోకుండా తప్పించుకొని తిరుగుతూ ఐటీడీఏలో అనేక తప్పుడు ఫైల్స్ పెట్టడం అధికారులను తప్పుదోవ పట్టించడం చేస్తుంటాడని అవసరమైతే ఆఫీస్ ఫైల్స్ కూడా మాయం చేస్తారనే వినికిడిలు ఉద్యోగుల నుండి వినిపిస్తున్నాయని ఇలాంటి ఆరోపణలు కేసులు ఉన్న ఉద్యోగిని మేనేజర్ పోస్టులో కూర్చోబెట్టడం అంటే దొంగ చేతికి తాళం ఇచ్చినట్లేనని గిరిజన ప్రజలు వాపోతున్నారని పేర్కొన్నారు. ఇక ఐటిడిఏ లో ఇతను గిరిజన ఉద్యోగుల విషయంలో ఒకలాగా ఫైల్స్ పెట్టడం గిరిజనేతర ఉద్యోగుల విషయంలో మరొక లాగా పక్షపాతం చూపెట్టడం చేస్తారని గిరిజనుల అభివృద్ధి సంస్థలో ఇతని ఆగడాలు రోజురోజుకు శృతిమించుతున్నాయని ఇతను తన పద్ధతిని మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని మా గిరిజన ఉద్యోగుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే సంఘము చూస్తూ ఊరుకోదని నీలాద్రి ఘాటుగా హెచ్చరించారు. ఇప్పటికైనా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు చేపట్టిన గౌరవ కలెక్టర్ గారు ఐటిడిఏను పూర్తిగా ప్రక్షాళన చేసి ఇటువంటి ఉద్యోగులను బదిలీ చేయాలని, గౌరవ కలెక్టర్ గారిలో ఉన్న పని నిబద్ధత ఇలాంటి ఉద్యోగుల వలన నీరుగారి పోతుందని కావున వెంటనే సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస గారిని మేనేజర్ పోస్ట్ నుండి తొలగించి ఇక్కడి నుండి తక్షణమే బదిలీ చేయాలని, ఐటిడిఏ ఉద్యోగులు సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకొని గిరిజన ప్రజలకు జవాబుదారీతనంగా ఉండే విధంగా ఐటిడిఏ ను తీర్చిదిద్దాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.






# ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబును విమర్శించే


**అర్హత కాంగ్రెస్ నాయకుడు ఇరుస వడ్ల వెంకన్న లేదు ఖబర్దార్**

**ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాటి కృష్ణ**

**ఆదివాసి బిడ్డను పరామర్శిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయం చేస్తున్నారు**

**మేడారంలో ఏ అవినీతి జరగకపోతే బేషారత్తుగా సిట్టింగ్ జడ్జి చేత విచారణ చేయాలని తాటి కృష్ణ డిమాండ్ చేశారు**

**మంగపేట ఏప్రిల్ 5(ప్రజా ప్రతిభ):**



ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు. మేడారం ఆదివాసి బిడ్డ పూజారి రానా రమేష్ కుమారుడు యావన్ కాలు తీసివేయగా ఆ బాలుడిని పరామర్శించడం తప్ప బిఆర్ఎస్ పార్టీ బాలుడు విషయంలో రాజకీయం చేస్తుంది అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించడం ఎంతవరకు సమంజసం సంఘటన జరిగి ఎన్ని రోజులైనా కూడా ఎందుకు ఆ బాలుడిని మంత్రి సీతక్క పరామర్శించలేదు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎందుకు పరామర్శించి ఆ కుటుంబానికి న్యాయం చేసామని ఎందుకు చెప్పుకోలేదో సూటిగా తాటి కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకుల్ని విమర్శించారు మా జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారికి బాలుడు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదు రానా రమేష్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన వ్యక్తి అని తెలిసినా కూడా బాలుడు యొక్క పరిస్థితిని తెలుసుకొని చెల్లించిపోయి పరామర్శించడానికి వెళ్ళాడు తప్ప రాజకీయం చేయడానికి కాదన్న సంగతి కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలి రానా రమేష్ కుటుంబానికి ఉద్యోగం ఇస్తామని చెప్తున్నా కాంగ్రెస్ నాయకుల్లారా జీవో కాపీ చూయించగలుగుతారా మీరు ఆ కుటుంబానికి న్యాయం జరగాలన్నదే మా బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం తప్ప రాజకీయం చేయాల్సిన అవసరం మాకు లేదు. కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ బాబు గారి గురించి తప్పుడు ప్రచారం చేస్తూ పబ్బం కడుపుకొని సీతక్క దగ్గర హీరోలు కావాలని చూస్తున్నారు కానీ లక్ష్మణ్ బాబు గారిని విమర్శిస్తే గొప్పోళ్ళ అనుకోవటం వాళ్ళ పగటి కల మాత్రమే ఏటూరు నాగారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇరుస వడ్ల వెంకన్న పేరుతో వాట్సాప్ లలో అబద్ధపు ప్రచారం చేస్తున్నాడు కేటీఆర్ మేడారానికి ఎప్పుడు వచ్చాడు ఎప్పుడు 10,000 మందికి భోజనం చేయడం అని చెప్తే 2000 మందికే లక్ష్మణ్ బాబు చేశాడు దాన్లో డబ్బులు మిగిలించుకున్నాడని అసత్యపు ఆరోపణలను చేస్తున్న ఇరసవడ్ల వెంకన్న దాన్ని నువ్వు నిరూపించగలుగుతావా లేకుంటే ప్రజలు నిన్ను తరిమి కొట్టే రోజులు వస్తాయని గుర్తుంచుకో తస్మాత్ జాగ్రత్త అని తాటి కృష్ణ హెచ్చరించారు. వెంకన్న నీ అర్హత నీవేంటో నీవు చేసే పనులు చేస్తున్నావో ఏటూర్ నాగారం ప్రజలందరికీ తెలుసు లక్ష్మణ్ బాబు గారిని విమర్శించే స్థాయి నీది కాదు అదే లక్ష్మణ్ బాబు గారి దగ్గర ఎన్నోసార్లు సహాయాన్ని తీసుకున్న వ్యక్తివి నీవు కాదా ఒకసారి నీ గుండెల మీద చేయి వేసుకొని ఆలోచన చేయి ఎన్నోసార్లు ఆపదలో ఆదుకున్న ఆపద్బాంధవుడు అనే సంగతి మరిచిపోయి తల పొగరు గర్వంతో మాట్లాడుతున్నావు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే నీకు తగిన బుద్ధి చెప్పే రోజు దగ్గరలో ఉందనే సంగతి గుర్తుంచుకో కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు ఈ నియోజకవర్గంలో పేద బడుగు బలహీన వర్గాలతో ఆదివాసి ప్రజలతో కలగలసి ఉంటూ అనేక సత్సంబంధాలు ఉన్నాయి ఎవరికి ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చి ప్రజల అవసరాలను తీర్చిన ఒక గొప్ప వ్యక్తిగా చూస్తారే తప్ప అవినీతిపరుడు అని ఎవరు అనరు నీది నాలుక తాటి మట్టనా వెంకన్న కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు అవినీతిపరుడు అనడానికి నీకు మనసు ఎలా వచ్చింది ? అదే లక్ష్మణ్ బాబు గారి దగ్గర ఎన్నో సందర్భాల్లో ఆర్థిక సాయం పొందినది నిజం కాదా ఏటూరును నాగారం ప్రజలందరికీ అది తెలిసిన విషయమే గుర్తుంచుకో ఇరుస వడ్లవెంకన్న తస్మాత్ జాగ్రత్త నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు లేకుంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు అని తాటి కృష్ణ హెచ్చరించారు లక్ష్మణ్ బాబు గారు తన ఇంటికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజనం చేయకుండా వెళ్లే వాళ్ళు ఎవ్వరూ ఉండరనే సంగతి గుర్తుంచుకో కాంగ్రెస్ పార్టీ నాయకుడా వెంకన్న. కాకులమర్రి లక్ష్మణ్ బాబు ప్రతి ఒక్కరికి అన్నం పెట్టాలనే ఆలోచన వాళ్ళకి ఉంటది తప్ప ఆ అన్నం మీద సంపాదించుకోవాలని ఆలోచన ఉండదు . కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారి ఇంటిలో అనేక సందర్భంలో నువ్వు కూడా అన్నం తిన్నావనే సంగతి గుర్తుంచుకో అయినా నువ్వు విశ్వాసం లేని వాడివి మరొక్కసారి కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారి గురించి తప్పుడు ప్రచారం చేస్తే సహించే లేదు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారికి బహిరంగ క్షమాపణ చెప్పాలి లేకుంటే ఏటూరు నాగారం ప్రజలు నిన్ను వదిలిపెట్టరని సంగతి గుర్తుంచుకో... వీలైతే ప్రజలకు సేవ చేయండి కానీ చౌకబారు విమర్శలు చేయకండి... బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు తాటి కృష్ణ

# దళితుల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహానేత బాబు జగ్జీవన్ రామ్

**- సలఖాపురం గ్రామంలో ఘనంగా జయంతి వేడుకలు**

**- సర్పంచ్ గడిపే మౌనిక అనిల్ కుమార్ నివాళి**

**మద్దూరు, ఏప్రిల్ 5 (ప్రజా ప్రతిభ/జాకబ్):**
దళితుల అభ్యున్నతి, సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని సలఖాపురం గ్రామ సర్పంచ్ గడిపే మౌనిక అనిల్ కుమార్ పేర్కొన్నారు.ఆదివారం మండలంలోని సలఖాపురం గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి గ్రామస్థులు, నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.సర్పంచ్ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం జగ్జీవన్ రామ్ చేసిన కృషి అపారమని కొనియాడారు. 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రంలో జన్మించిన ఆయన, భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. కేంద్ర మంత్రిగా దాదాపు మూడు దశాబ్దాల పాటు సేవలందించి, ఉప ప్రధానిగా దేశానికి మార్గదర్శకత్వం వహించిన మహానుభావుడని పేర్కొన్నారు.1971 భారత-పాకిస్తాన్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా ఆయన చూపిన నాయకత్వం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని గుర్తు చేశారు. అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ శెట్టే ఐలయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



### అణగారిన వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో

# సేవలందించిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రామ్

**- లద్నూరులో ఘనంగా 118వ జయంతి వేడుకలు**

**- పూలమాలలతో నివాళులు**

మద్దూరు, ఏప్రిల్ 5 (ప్రజా ప్రతిభ/జాకబ్):

అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రామ్ అని గ్రామ ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు కొమ్ము భాస్కర్ మాదిగ కొనియాడారు.

ఆదివారం ఆయన 118వ జయంతి సందర్భంగా మండలంలోని లద్నూరు గ్రామంలో ఎంఆర్పీఎస్, అంబేద్కర్ సంఘం, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొమ్ము భాస్కర్ మాదిగ మాట్లాడుతూ---సామాన్య కుటుంబంలో జన్మించి, అంటరానితనం వంటి కఠిన సామాజిక పరిస్థితులను ఎదుర్కొని దేశ ఉప ప్రధాని స్థాయికి ఎదిగిన బాబుజీ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. స్వాతంత్ర్యం తర్వాత దళితులు, వెనుకబడిన వర్గాలు ఎదుర్కొంటున్న వివక్షను తొలగించేందుకు ఆయన పార్లమెంట్‌లోనూ, ప్రజల్లోనూ నిరంతరం పోరాడారని గుర్తుచేశారు. సామాజిక న్యాయం కేవలం మాటల్లో కాకుండా, అణగారిన వర్గాలకు ప్రభుత్వ ఫలాలు అందేలా చేయడంలో బాబుజీ కీలక పాత్ర పోషించారని వివరించారు. దేశం కరువు కాటకాలతో ఇబ్బంది పడుతున్న సమయంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ఆయన తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకమని తెలిపారు. శాస్త్రవేత్తలను ప్రోత్సహిస్తూ ఆధునిక సాగు పద్ధతులను ప్రవేశపెట్టి దేశాన్ని అన్నపూర్ణగా మార్చిన ఘనత ఆయనదేనని కొనియాడారు. హరిత విప్లవానికి పునాది వేసి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆయన చేసిన కృషి వల్లే నేడు దేశం ఆహార భద్రతలో ముందంజలో నిలిచిందని స్పష్టం చేశారు. బాబుజీ ఆశయాలను కొనసాగించడం ద్వారా అణగారిన వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంటూ, కులమతాలకతీతంగా పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పనిచేయడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో



స్థానిక సర్పంచ్ రేణుక కనకరాజు, మాజీ సర్పంచులు బాలరాజు, సుదర్శన్, సురేష్, నాయకులు భాస్కర్, పాకాల ఆదాం, జాన్, పులి దానియేలు, ఇసాక్, మల్లారపు రాజు, జయరాజ్, మాచర్ల ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి చొరవతో సి సి రోడ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం

## హన్మ తండా సర్పంచ్ లలిత శ్రీనివాస్

మద్దూరు ఏప్రిల్5, ప్రజా ప్రతిభ/జాకబ్,

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆదేశాల మేరకు హనుమతండ గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ కాలనీలు మరియు తండాల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణానికి సంబంధించి గిరిజన సంక్షేమ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దిలీప్ స్వయంగా గ్రామానికి విచ్చేసి సమగ్రంగా పరిశీలించి అంచనాలు (ఎస్టిమేషన్లు) సిద్ధం చేయడం జరిగిందనీ సర్పంచ్ లలిత శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు హనుమ తండా,పాడియా తండా,మహారాజ్ తండా, సిబ్బి తండా,పంతులు తండా,తండాల్లో ప్రతి ఒక్క వీధికి సీసీ రోడ్ల మంజూరు చేయడం, అలాగే గుట్ట తండా నుండి సిబ్బి తండా, సిబి తండా నుండి పాడియా తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణం, అదేవిధంగా బెక్కల్ నుండి చర్చి తండా వరకు బీటీ రోడ్డు మంజూరు విషయాలపై కూడా సమగ్రంగా ఎస్టిమేషన్లు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి పట్ల కట్టుబడి ఉన్న సర్పంచ్ లలిత శ్రీనివాస్ నాయకత్వంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ శాఖ



అధ్యక్షులు మరియు యువకులు చురుకుగా పాల్గొని, గ్రామ అభివృద్ధికి తమ పూర్తి సహకారాన్ని అందించారు. ఈ రోడ్ల నిర్మాణంతో గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడి, తండాల ఈమధ్య అనుసంధానం బలపడటంతో పాటు గ్రామం సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**జాలపల్లి మోయ తుమ్మెద వాగులో రెండు ట్రాక్టర్ల పట్టివేత**

**మద్దూరు ఎస్సై మహమ్మద్ ఆసీఫ్**

మద్దూరు ఏప్రిల్ 5, ప్రజా ప్రతిభ/జాకబ్,

తేదీ: 05.04.2026 ఉదయం సుమారు 06:00 గంటల సమయంలో జాలపల్లి గ్రామ శివారులో గల మోయే తుమ్మెద వాగు వద్ద అక్రమంగా ఇసుక తవ్వి అమ్మకాలు జరుగుతున్నాయని విశ్వసనీయ సమాచారం అందిన సమాచారం మేరకు వెంటనే స్పందించిన మద్దూరు ఎస్ఐ మహమ్మద్ ఆసీఫ్ బ్లూ కోల్ట్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని తనిఖీలు నిర్వహించారు. అక్కడ రెండు ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుక లోడింగ్ జరుగుతుండగా గుర్తించి వాటిని ఆపివేశారు. డ్రైవర్లను విచారించగా, వారికి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేవని తేలింది. విచారణలో వారు జాలపల్లి గ్రామ పరిసర ప్రాంతాలలో అధిక ధరలకు ఇసుకను విక్రయించేందుకు అక్రమంగా తవ్వకాలు నిర్వహిస్తున్నట్లు ఒప్పుకున్నారు. పోలీసులు పంచుల సమక్షంలో నేర ఒప్పుదల పత్రాలు మరియు స్వాధీనం పంచనామా నిర్వహించి, 2 ట్రాక్టర్లు మరియు అక్రమంగా తవ్విన ఇసుక వాటిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాలను మద్దూరు పోలీస్ స్టేషన్‌కు తరలించి, సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మద్దూరు ఎస్ఐ మహమ్మద్ ఆసీఫ్ తెలిపారు.

ప్రజలకు విజ్ఞప్తి:
అక్రమ ఇసుక తవ్వకాలు మరియు రవాణాపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని చట్ట విరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.



# కూటిగల్ మున్నూరు కాపు సంఘం కార్యవర్గం ఎన్నిక

మద్దూరు ఏప్రిల్ 5, ప్రజా ప్రతిభ/జాకబ్,

ండలంలోని కూటిగల్ గ్రామ మున్నూరు కాపు సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా దేవులపల్లి తిరుపతి,ఏ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి మన్నె తిరుపతి, ఉపాధ్యక్షులుగా పిల్లి రాజు, కోశాధికారిగా మన్నె సత్య వర్ధన్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అంతకు ముందు సర్వసభ్య సమావేశం జరిగింది సంఘం అభివృద్ధి భవిష్యత్ కార్యాచరణ గురించి సంఘంలో పలు తీర్మానాలు చేశారు. ముఖ్యంగా కుల సంఘ భవన నిర్మాణం కోసం స్థల సేకరణ కుల సంఘ అభివృద్ధి కోసం చర్చించారు. సంఘం కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంఘం అధ్యక్షులు దేవులపల్లి తిరుపతి మాట్లాడుతూ శ్రమిస్తానని తెలిపారు. మున్నూరు కాపు సంఘం భవిష్యత్ తరాలు వ్యవసాయం విద్యా వ్యాపార రంగాలలో రాజకీయ సామాజిక రంగాలలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. మున్నూరు కాపు సంఘం ఐక్యత కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. సంగం ఉపాధ్యక్షులుగా పిల్లి రాజు ప్రధాన కార్యదర్శిగా మన్నె తిరుపతి కోశాధికారిగా మన్న సత్య వర్ధన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. తాను అధ్యక్షులుగా ఎన్నికైన రోజే భవన




నిర్మాణ కోసం స్థల సేకరణ జరగడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మన్నే చిన్న ఐలయ్య, ఆకుల రాములు,కిష్టయ్య, దేవులపల్లి యాదగిరి, అల్లం వెంకటయ్య, పిల్లి కనకయ్య, మన్నే రాజు,దేవులపల్లి శరత్, మన్నే గోవర్ధన్, కార్యవర్గం ఎన్నికల అధికారిగా మన్నే చంద్రయ్య, మున్నూరు కుల సంఘం, కుల పెద్దలు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు

చేర్యాల ఏప్రిల్ 5 ప్రజా ప్రతిభ

చేర్యాల మున్సిపాలిటీ లో బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మేడిశెట్టి ఉమా కౌన్సిలర్లు ఎజాజ్ అహ్మద్, వీరబత్తిని సదానందం, గీతాంజలి, సురేష్, ప్రసాద్, సఫియా బేగం మున్సిపాలిటీ మేనేజర్ ప్రభాకర్ మునిసిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.




## లింగంపల్లి గ్రామంలో ఘనంగాద బాబు జగ్జీవన్‌రామ్ జయంతి... వేడుకలు

**అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన సంఘసంస్కర్త..**

**- మాజీ ఎంపిటిసి పరమేశ్వర్..**

**8వ వార్డు సభ్యుడు తలారి పాండురంగం**

**ఎమ్మార్పీఎస్ వికారాబాద్ మండల్ ఇన్చార్జి చిటిగిద్ద కిష్టయ్య**

**కుల రహిత సమాజం కోసం కృషి చేసిన మహానీయుడు**




వికారాబాద్ ఏప్రిల్ 5 ( ప్రజా ప్రతిభ ):

అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అధికారికంగా ప్రభుత్వ కార్యాలయాల్లో స్థానిక సంస్థల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి పరమేశ్వర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్తని బాబు జగ్జీవన్‌రామ్‌ను కొనియాడారు. ఆయన ఆశయ సాధన దిశగానే ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ కుల రహిత సమాజం కోసం కృషిచేసిన మహానీయుడు బాబు జగ్జీవన్‌రామ్ అన్నారు. అన్ని వర్గాల సమానత్వాన్ని చాటి చెప్పిన జగ్జీవన్‌రామ్‌ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. భారత ప్రభుత్వం కేబినేట్‌లో సుదీర్ఘకాలంగా మంత్రిగా, ఉప ప్రధానిగా సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పరమేశ్వర్ లింగంపల్లి గ్రామ వార్డు సభ్యులు వివిధ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**నివాళులర్పించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్.**





వికారాబాద్ ఏప్రిల్ 5 (ప్రజా ప్రతిభ ):-

స్వాతంత్ర్య సమరయోధుడు, నవభారత నిర్మాత, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ గారి జయంతిని పురస్కరించుకుని ఆదివారం వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ జగ్జీవన్‌రామ్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది ఆయన సేవలను స్మరించుకున్నారు.

అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్‌రామ్ 1908లో బీహార్ రాష్ట్రంలోని ఒక పేద కుటుంబంలో జన్మించి, అంచెలంచెలుగా ఎదిగి దేశ అత్యున్నత పదవులను అధిష్టించిన మహనీయుడని కొనియాడారు. చిన్నతనం నుంచే సమాజంలో ఉన్న కుల వివక్షకు, అంటరానితనానికి వ్యతిరేకంగా గళమెత్తిన ఆయన, విద్యనే ఆయుధంగా చేసుకుని అన్యాయాలపై పోరాడారని పేర్కొన్నారు. స్వతంత్ర భారత తొలి క్యాబినెట్‌లో అతిపిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన జగ్జీవన్‌రామ్ , కార్మిక శాఖ మంత్రిగా కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టాలను అమలు చేసినట్లు ఎస్పీ వివరించారు. బాబు జగ్జీవన్‌రామ్ గారి జీవితం ఒక తెరిచిన పాఠశాల వంటిదని, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి ఆదర్శప్రాయమని ఎస్పీ అన్నారు. చివరగా, "ఆయన ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, సోదరభావం కలిగిన సమాజాన్ని నిర్మించడం మనందరి బాధ్యత" అని ఎస్పీ పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి, దేశ సమగ్రతకు కృషి చేయడమే ఆ మహనీయునికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొంటూ, మాతృదేశ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ వీరేష్, ఆర్ఐలు నాగరాజు, శ్రీశైలం, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీస్ అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ జడ్పీటీసి

అడ్డాకుల. ఏప్రిల్ 5 ( ప్రజా ప్రతిభ )



అడ్డాకుల మండలం కందూరు గ్రామంలో మాజీ సర్పంచ్ శ్రీకాంత్, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కందూర్ రమేష్ సోదరుల తల్లిదండ్రులు పుష్పమ్మ, హన్మయ్య జ్ఞాపకార్థంగా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కందూరు గ్రామంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని మాజీ జెడ్పీటీసి రాజశేఖర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సుంకరాంపల్లి మాజీ సర్పంచ్ రవి యాదవ్, నాయకులు ఖాజా గోరి, రమేష్ గౌడ్, సుదర్శన్ రెడ్డి గంగపురి యాదవ్, గుద్దేటి రవికుమార్, కదిరి తిరుపతయ్య, కదిరె శ్రీనివాస్, సోమ మారుతి, గట్టు నాగరాజుగౌడ్, తోకలజనార్దన్ రెడ్డి, పిల్లి చంద్రమౌళి, కాటవరం శంకర్, వీరమల్ల రమేష్, శ్రీలత యాదవ్, కదిరి నాగయ్య, ఇండ్ల ఓంకార్, నేరేడు కొమ్ము మల్లేష్, బోయ దుర్గయ్య, కొత్త ఆనంద్, రామకృష్ణ యాదవ్, మన్యంకొండ యాదవ్, వల్లూరు ఆశన్న, వీరమల్ల కొండన్న, నక్క చిన్నయ్య, వీరమల్లు వెంకన్న, దాకరయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని...
# దూషించిన ప్రతాప్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు

## సీఎం రేవంత్ రెడ్డి నుండి లబ్ధి పొందిన "వంటేరు" గతాన్ని మరవడం సిగ్గుచేటు

## రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని తొలగిస్తూ వైరల్ చేసిన ప్రతాప్ రెడ్డిపై కేసు నమోదు చేయాలి

గజ్వేల్ ప్రతినిధి ఏప్రిల్ 5, (ప్రజా ప్రతిభ);

కెసిఆర్ క్యాంపు కార్యాలయంలో తాము ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని తొలగిస్తూ ప్రతాప్ రెడ్డి వైరల్ చేయడాన్ని నిరసిస్తూ గజ్వేల్, కొండపాక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి నేతృత్వంలో కాంగ్రెస్ నేతలు ఆదివారం గజ్వేల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పట్ల అగౌరవంగా మాట్లాడడంతో పాటు ఆయన చిత్రపటాన్ని అగౌరవ పరుస్తూ విసిరే ప్రయత్నం చేయగా, ఆయన ఏ హోదాలో తొలగించారని నిలదీశారు. టిడిపి హయాంలో సీఎం రేవంత్ రెడ్డి ద్వారా లబ్ధి పొందిన వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రస్తుతం ఆయనను దూషించడం తిన్నింటి వాసాలు లెక్కించడమే అవుతుందని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ లో చేరిన ప్రతాప్ రెడ్డికి మద్దతుగా ప్రచారం చేయాలని రేవంత్ రెడ్డి కాళ్లు మొక్కిన విషయాన్ని మరిచినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఎమ్మెల్యే ఎలక్షన్ల సందర్భంగా కేసీఆర్, హరీష్ రావులను తిట్టిన తిట్టు తిట్టకుండా దూషించిన వంటేరు ప్రతాప్ రెడ్డి చంకనే చేరి కాంగ్రెస్ పై విమర్శలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లే అవుతుందని అన్నారు. అంతేకాకుండా గతాన్ని మరిచిన ప్రతాప్ రెడ్డి మూడుసార్లు ఓటమి చెంది రూ కోట్ల రూపాయలు ఎలా సంపాదించారని నిలదీశారు. మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి, డిసిసి అధ్యక్షులు తూశీకుంట అంక్షారెడ్డి లక్ష్యంగా విమర్శలు చేస్తున్న ఆయన అవినీతి, అక్రమాలను త్వరలోనే బహిర్గతం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అభియాన్ చైర్మన్ నర్సింహ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కనకయ్య గౌడ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అశోక్ రెడ్డి, మాజీ కోఆప్షన్ షరీఫ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు మొనగారి రాజు, కౌన్సిలర్లు, నేతలు గుంటుకు లక్ష్మి శ్రీనివాస్, సంతోష రాములు గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, సారిక శ్రీనివాస్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్, డాక్టర్ వహీద్, సమీర్, అస్గర్, కరుణాకర్ రెడ్డి, మహేష్, కోడకండ్ల బాలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బాబూ జగ్జీవన్ రాం జయంతి వేడుకలు





నిజామాబాద్, బ్యూరో ఏప్రిల్ 05 (ప్రజా ప్రతిభ)

భారత మాజీ ఉపప్రదాని డాక్టర్ బాబు జగ్జీవన్ రాం 119వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కంటేశ్వర్ కమాన్ వద్ద గల పాత అంబేడ్కర్ భవన్ లో నిర్వహించిన జయంతి ఉత్సవాల్లో అర్బన్ శాసన సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, కలెక్టర్ ఇలా త్రిపాఠి, నగర మేయర్ కే.ఉమారాణి, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారీ, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్ తదితరులు బాబూ జగ్జీవన్ రాం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాత అంబేడ్కర్ భవన్ ఆవరణలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో పాల్గొని బాబు జగ్జీవన్ రాం చేసిన సేవలను కొనియాడారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, బాబూ జగ్జీవన్ రాం ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రత్యేకించి యువతరం, విద్యార్థుల్లో స్ఫూర్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ భవిష్యత్తు కోసం, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు జగ్జీవన్ రాం అందించిన సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. మహనీయుల గొప్పతనాన్ని, వారు చేసిన కృషిని భావితరాలకు తెలియజేస్తూ, వారిలో స్ఫూర్తిని నింపేందుకు ప్రభుత్వం అధికారకంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తోందని అన్నారు. మహాత్మా గాంధీ, అంబేడ్కర్, జగ్జీవన్ రామ్, పూలే వంటి మహనీయుల కృషి ఫలితంగానే నేడు మనమంతా గౌరవప్రదమైన స్థితిలో జీవనాలు వెళ్లదీస్తున్నామని కలెక్టర్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించారని, తాను చేపట్టిన ప్రతి పదవికి వన్నె తెచ్చారని కొనియాడారు. ఆయన ఓ మేధావిగానే కాకుండా మంచి వక్తగా, మానవతా దృక్పథం కలిగిన నాయకుడిగా ప్రజాదరణ పొందారని అన్నారు. బీహార్ రాష్ట్రం పాట్నాలోని పది ఎకరాల విస్తీర్ణంతో కూడిన గాంధీ మైదానంలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రాం సభకు ఆదరణ దక్కకుండా చేసేందుకు ఆనాడు ఆయన రాజకీయ ప్రత్యర్థులు అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ, స్వచ్ఛందంగా ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయడం బాబు జగ్జీవన్ రాం కు ఉన్న ఆదరణకు నిదర్శనం అని అన్నారు. ఇలాంటి మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు తమ ప్రతిభను మెరుగు పర్చుకోవాలని పిలుపునిచ్చారు. మహనీయుల జీవిత విశేషాల గురించి తెలుసుకొని, వారి అడుగుజాడల్లో పయనించాలని సూచించారు. జిల్లాలో వివిధ కుల సంఘాల వారు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం అంకిత భావంతో కృషి చేస్తుందని అన్నారు. ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, మేయర్ ఉమారాణి, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారీ, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ తదితరులు మాట్లాడుతూ, దేశానికి ఎన్నో విధాలుగా సేవలందించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రాం అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సాధారణ కుటుంబంలో జన్మించిన బాబు జగ్జీవన్ రాం బడుగు, బలహీన వర్గాలు రాజ్యాంగ ఫలాలు అందిపుచ్చుకుని అభివృద్ధి పథంలో పయనించాలనే సంకల్పంతో అహరహం శ్రమించారని అన్నారు. జగ్జీవన్ రాం సమాజంలో సమానత్వం కోసం పరితపించిన మహనీయుడని కొనియాడారు. జయంతి కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి రాజ్ గంగారాం, టీఎన్జీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్.సుమన్, వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఇటీవలే మృతి చెందిన ప్రముఖ దళిత నేత సిద్ధిరాములును ఈ కార్యక్రమం సందర్భంగా స్మరిస్తూ, రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.

# జిల్లాలో భారీగా తగ్గుతున్న రోడ్డు ప్రమాదాలు

## ఎస్పీ స్నేహ మెహ్రా, .

వికారాబాద్ ఏప్రిల్ 5 (ప్రజా ప్రతిభ):-

జిల్లా పోలీసు యంత్రాంగం క్రమబద్ధమైన ప్రణాళికలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ప్రజలలో పెరుగుతున్న అవగాహన ఫలితంగా జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పట్టినట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐ.పి.ఎస్. హర్షం వ్యక్తం చేశారు. గత నాలుగు నెలల గణాంకాలను సమగ్రంగా విశ్లేషిస్తే, ముఖ్యంగా మార్చి 2026 నెలలో ప్రమాదాలు ప్రాణనష్టం గణనీయంగా తగ్గడం జిల్లాలో చేపట్టిన చర్యల ప్రభావాన్ని స్పష్టంగా చూపుతోందని ఆమె తెలిపారు.గణాంకాల విశ్లేషణ: తగ్గుతున్న ప్రమాదాల ధోరణి.గత డిసెంబర్ 2025 నుండి మార్చి 2026 వరకు జిల్లాలో నమోదైన రోడ్డు ప్రమాదాల వివరాలను పరిశీలిస్తే స్పష్టమైన మార్పు కనిపిస్తోంది:డిసెంబర్ 2025: మొత్తం 37 ప్రమాదాలు జరగ్గా, అందులో 25 మరణాలు సంభవించాయి. జనవరి 2026: ప్రమాదాల సంఖ్య 20కి తగ్గింది, మరణాల సంఖ్య 10గా నమోదైంది. ఫిబ్రవరి 2026: ప్రమాదాల సంఖ్య 29కి చేరుకోగా, మరణాల సంఖ్య 18గా ఉంది. మార్చి 2026: అత్యంత సానుకూల మార్పుతో ప్రమాదాల సంఖ్య కేవలం 17కి పరిమితమైంది. మరణాల సంఖ్య 7కి తగ్గింది. డిసెంబర్ నెలతో పోల్చితే మార్చి నెలలో ప్రమాదాల సంఖ్య 50% కంటే ఎక్కువగా తగ్గడం, ప్రాణనష్టం దాదాపు 70% పైగా తగ్గడం పోలీసు శాఖ యొక్క ముందస్తు ప్రణాళికాబద్ధమైన చర్యలకు నిదర్శనమని ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా 'ఫాటల్' (ప్రాణాంతక) ప్రమాదాల సంఖ్య 25 నుండి 7కి పడిపోవడంపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రతి ప్రాణం అమూల్యమని భావించి, తెలంగాణ గౌరవ డిజిపి గారు ఏర్పాటు చేసిన "ఎ్రివే అలివేలు " రోడ్డు భద్రతా కార్యక్రమాన్ని మూడు దశల్లో జిల్లాలో సమర్థవంతంగా అమలు చేశామని ఎస్పీ తెలిపారు. ద్విచక్ర వాహనదారులలో హెల్మెట్ వినియోగంపై విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, ఉచితంగా హెల్మెట్ల పంపిణీ కార్యక్రమాలు చేపట్టడం ద్వారా తలకు అయ్యే గాయాల గురించి అవగాహన , అదేవిధంగా డ్రైవర్ల కంటి సామర్థ్యాన్ని పెంపొందించడానికి పరిగి, వికారాబాద్, తాండూరు ప్రాంతాల్లో పెద్ద మొత్తం లో ఉచిత కంటి పరీక్షల శిబిరాలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత కంటి అద్దాలు అందజేయడం వల్ల దృష్టి లోపాల కారణంగా జరిగే ప్రమాదాల పైన అవగాహన పెంచడం జరిగింది అని ఎస్పీ తెలిపినారు. రోడ్డు భద్రతలో భాగంగా ఇంజినీరింగ్ పరమైన మార్పులు కూడా చేపట్టినట్లు ఎస్పీ పేర్కొన్నారు..ఎక్కువగా ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్ ) గుర్తించి, అక్కడ ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడం, హెచ్చరిక సూచిక బోర్డులు అమర్చడం ద్వారా డ్రైవర్లకు ముందస్తు జాగ్రత్తలు తీసుకునే అవకాశం కల్పించామని చెప్పారు. అదేవిధంగా రోడ్లపై వేగ నియంత్రణ కోసం "రంబుల్ స్ట్రిప్స్" (రూంబల్ స్ట్రిప్స్ ) ఏర్పాటు చేయడం ద్వారా వాహనదారులు స్వయంగా వేగం తగ్గించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ముఖ్య కూడళ్ల వద్ద ప్రమాదకర మలుపుల వద్ద "బొల్లార్డ్స్" (బొల్లార్డ్స్ ) ఏర్పాటు చేయడం ద్వారా వాహనాల మార్గదర్శకత్వం సులభమై, ఢీకొనే ప్రమాదాలు తగ్గాయని వివరించారు.



ఈ ఇంజినీరింగ్ మార్పులు ప్రమాదాల తగ్గింపులో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆమె అన్నారు.ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ రోడ్డు భద్రతను బలోపేతం చేయడం కోసం సమిష్టి చర్యలు చేపట్టామని ఎస్పీ తెలిపారు. "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం ద్వారా ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, గ్రామస్థాయిలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. పాఠశాలలు కళాశాలల్లో విద్యార్థులకు ప్రత్యేక సెషన్లు నిర్వహించి, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించామని చెప్పారు. "మీ ఇంటికి మీరే ఆధారం -- వేగంగా వెళ్లి ప్రాణాలు కోల్పోవద్దు" అనే సందేశాన్ని యువత ద్వారా సమాజానికి చేరవేయడం ద్వారా సానుకూల మార్పు కనిపించిందని ఆమె పేర్కొన్నారు.కేవలం అవగాహన కార్యక్రమాలకే పరిమితం కాకుండా, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం, ఓవర్ స్పీడ్‌పై నిఘా పెట్టడం, ట్రాఫిక్ ఉల్లంఘనలపై కేసులు నమోదు చేయడం ద్వారా డ్రైవర్లలో బాధ్యతాభావం పెరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా పాటలు, నాటకాల ద్వారా మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే అనర్థాలను కళ జాత బృందం వివరించడం జరిగింది. రద్దీగా ఉండే కూడళ్లలో పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ ద్వారా వాహనదారులకు నిరంతరం ట్రాఫిక్ నిబంధనలపై సూచనలు జారీ చేయడం జరుగుతుంది. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నంబర్ ప్లేట్లు లేని వాహనాలు నెంబర్ ప్లేట్స్ మార్చి నడుపుతున్న వాహనాలపైన నిరంతరం నిఘా పెట్టి చర్యలు తీసుకోవడం జరిగింది. విద్యార్థుల్లో ట్రాఫిక్ క్రమశిక్షణను పెంపొందించడానికి పాఠశాలల్లో వ్యాసరచన పోటీలు (ఎస్సయ్ రైటింగ్ ) మరియు సెమినార్లను నిర్వహించాము. చిన్నతనం నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. యువత అతివేగం అజాగ్రత్త వల్ల ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు వారికి ప్రత్యేక సెమినార్ల ద్వారా కౌన్సెలింగ్ ఇచ్చి, ట్రాఫిక్ నియమాల పట్ల పూర్తి అవగాహన కల్పించాము. మొత్తానికి, అవగాహన, అమలు (ఎన్ఫోర్సమెంట్ ), ఇంజినీరింగ్ మార్పులు మరియు సమిష్టి కృషి వల్ల జిల్లాలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించగలిగామని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు ఇదే విధమైన సహకారాన్ని కొనసాగించాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ వికారాబాద్ జిల్లాను "ప్రమాద రహిత జిల్లా"గా మార్చడంలో భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా గారు పిలుపునిచ్చారు.

# తలకొండపల్లి మండల కేంద్రంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన

## మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ మండల మాజీ జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

## గ్రామ సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్






తలకొండపల్లి ఏప్రిల్ 5 ప్రజా ప్రతిభ

రంగారెడ్డి జిల్లాతలకొండపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి చలివేంద్రాన్ని పోచమ్మ గుడి దగ్గర బస్ స్టాప్ లో సొంతంగా ఏర్పాటు చేసినటువంటి చలివేంద్రశ్రీ కేంద్రంని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్నా ముఖ్య అతిథులుగా విచ్చేసి చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందిఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తలకొండపల్లి మండల మాజీ ప్రజా ప్రతినిధులు ప్రస్తుత ప్రజాప్రతినిధులు వార్డు సభ్యులు బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు మరియు గ్రామ పెద్దలు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది

# రేపు తల కొండ పల్లి మండలంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు రాక





తలకొండపల్లి ఏప్రిల్ 5 ప్రజా ప్రతిభ

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి 10:30 గంటలకు పాల్గొంటారు తదనంతరం వెల్జాల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తలపెట్టిన ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా రేపు అనగా తేదీ 6-4-26 సోమవారం రోజు ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం ఉదయం 11:00 గంటలకు విచ్చేయుచున్నారు కావున మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండలంలోని మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సర్పంచులు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు,ఉప సర్పంచులు, వార్డు సభ్యులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి.

# చీపునుంతల గ్రామంలో అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణన్నికి సిమెంట్ పంపిణి

తలకొండపల్లి ఏప్రిల్ 5 ప్రజా ప్రతిభ

రంగారెడ్డి జిల్లా, తలకొండపల్లి మండలం, చీపునుంతల గ్రామానికి చెందిన మలే రవీందర్ రెడ్డి సహకారంతో గ్రామంలో కొట్ర పోచమ్మ, బత్తుల లక్ష్మీదేవి మొదలగు ఇండ్లకు కావాల్సిన సిమెంట్ ను గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రామచద్రారెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. సర్పంచ్ లక్ష్మమ్మ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ప్రతీ పేద కుటుంబానికి అండగా ఉంటుందని, ఇలాంటి అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్రాజీ రెడ్డి, మాజీ సర్పంచ్ బండి రఘుపతి, వార్డు సభ్యులు అంజమ్మ, శారదా, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోస్కె శ్రీశైలం, నాయకులు పెంటయ్య, శ్యామ్లాల్, బత్తుల శ్రీశైలం రామచంద్రయ్య, శంకర్జీ, రామస్వామి, లక్ష్మయ్య వెంకటయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం..

## జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్

**వికారాబాద్ ఏప్రిల్ 05 (ప్రజా ప్రతిభ ):-**

జిల్లా టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో తాజాగా నిర్వహించిన దాడుల్లో రేషన్ బియ్యం అక్రమ నిల్వలను పట్టుకోవడంతో పాటు, పేకాట స్థావరంపై దాడి చేసి నిందితులను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా,ఐపిఎస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ కేసుల వివరాలను వెల్లడించారు:

**రేషన్ బియ్యం అక్రమ నిల్వలపై దాడులు:**

కుల్కచర్ల మండల కేంద్రంలో పీడీఎస్ (రేషన్) బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేస్తున్నారనే సమాచారంతో టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా బృందం మెరుపు దాడులు నిర్వహించింది. కుల్కచర్ల గ్రామానికి చెందిన అంగడి ప్రదీప్ (38) తన నివాసంలో నిల్వ ఉంచిన 38 బస్తాల (1900 కిలోలు) బియ్యాన్ని, అలాగే ముగుద రవితేజ (28) తన దుకాణంలో దాచిన 31 బస్తాల (1550 కిలోలు) బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 34.5 క్వింటాళ్ల ప్రభుత్వ బియ్యాన్ని సీజ్ చేసి, నిందితులను కుల్కచర్ల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగినట్లు ఎస్పీ తెలిపారు.

**తాండూరులో పేకాట రాయుళ్ల అరెస్ట్:**

మరో ఘటనలో, తాండూరు పట్టణంలోని మాణిక్‌నగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. ఈ దాడుల్లో బండి శ్యామ్, కె. చందర్, నాస్కంటి నర్సింలు, అలంపల్లి రాము, బిచం రాజు, వి. తిరుపతి అనే ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ. 3,050 నగదును స్వాధీనం చేసుకుని, తాండూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు వివరించారు.

**ఎస్పీ హెచ్చరిక:**

"జిల్లాలో పేదలకు చెందాల్సిన రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించినా, లేదా బహిరంగ ప్రదేశాల్లో పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా సహించే ప్రసక్తే లేదు. చట్టవిరుద్ధమైన పనులకు పాల్పడే వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడమైనది. ప్రజలు కూడా ఇలాంటి చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడితే పోలీసులకు తెలియజేయాలి," అని ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా స్పష్టం చేశారు.





# అక్కాపూర్ గ్రామానికి బస్ సర్వీస్‌లు పునరుద్ధరించాలి...!!

## సర్పంచ్ అరుణ బంధయ్య గౌడ్, అనసూజా అనంతరాములు.

**వికారాబాద్ ఏప్రిల్ 5( ప్రజా ప్రతిభ):-**

వికారాబాద్ డిపో నుండి అక్నాపూర్,చించల్ పేట్ గ్రామాల వరకు గతంలో మాదిరిగా రద్దు చేసిన బస్సు సర్వీసులను యధావిధిగా పునరు ద్ధరించాలని చించల్ పేట్ సర్పంచ్ జి. అనసూజా అనంతరాములు, అక్నాపూర్ సర్పంచ్ అరుణ బంధయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం వికారాబాద్ లోని డిపో ఇంచార్జ్ మేనేజర్ కి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో అక్నాపూర్ గ్రామానికి పది ట్రిపుల్ వచ్చేది ఇప్పుడు ఉదయం, సాయంత్రం మాత్రమే వస్తుంది.గతంలో మాదిరిగానే అదనంగా మూడు సర్వీస్ లు పొడిగించాలని ఇంచార్జ్ మేనేజర్ కు వినతిపత్రం అందించారు.గతంలో మాదిరిగానే రద్దు చేసిన బస్సు సర్వీసులను పునరు ద్ధరించిన్నట్లయితే విద్యార్థులకు,ఉపాధికోసం వెళ్లే వారికి, అలాగే పని నిమిత్తం జిల్లా కేంద్రానికి వెళ్లే వారికి రవాణా సౌకర్యం లేక రెండు, మూడు గ్రామాల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని



అన్నారు. బస్ సర్వీస్ లు ఇంతకు ముందులాగా పునరుద్దరించినట్లయితే అందరికి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.అలాగే చదువుకునే విద్యార్థులకు బస్సు పాసులు మంజూరు చేశారేకానీ, అందుకు తగినట్లు బస్సులు నడపడం లేదని వాపోయారు. దీంతో విద్యార్థులు కళాశాలలు, పాఠశాలలకు సకాలంలో రాలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సరైన రవాణా సౌకర్యం లేక చాలా మంది విద్యార్థులు చదువులు మానేసే పరిస్థితి నెలకొందన్నారు. దీనిపై ఆర్టీసీ అధికారులు స్పందిచి మరో మూడు అదనపు సర్వీస్ లు పొడిగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అక్నాపూర్, చించల్ పేట్ గ్రామ వార్డు

# రామన్నగట్టు రిజర్వాయర్ నిర్మాణం తోనే శాశ్వత సాగునీటి పరిష్కారం

## పాలమూరు రంగారెడ్డి పనులు 90 శాతం పూర్తి అయితే 10 శాతం ఎందుకు పూర్తి చెయ్యలేదు

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**మహబూబునగర్ ప్రతినిధి/రవి శంకర్ ఏప్రిల్ 5 (ప్రజా ప్రతిభ)**

వనపర్తి జిల్లా లోని గోపాల్ దిన్నె--సింగోటం లింక్ కెనాల్ పనులను త్వరితగతిన పూర్తి చెయ్యాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,కొల్లాపూర్,దేవరకద్ర ఎమ్మెల్యే లు బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి లు అన్నారు.ఆదివారం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో విలేకరులతో మాట్లాడారు.జల విద్యుత్ పేరిట శ్రీశైలంలో సాగు నీటిని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం దోచుకుంటుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. ఇరిగేషన్ మంత్రి,జిల్లా మంత్రి ఎందుకు అడ్డుకోలేకపోయారన్నారు.దీ=ూ ప్రభుత్వ హయాంలో మంజూరైన వాటిని రద్దు చేశారని,మధ్యంతరంలో ఉన్న పనులను పూర్తి చేయడం లేదన్నారు. పానుగల్ మండలంలోని కిస్టాపూర్ వద్ద రామన్నగట్టు రిజర్వాయర్ నిర్మాణం కోసం 500 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంజూరును నిలిపివేసిందన్నారు.రామన్నగట్టు రిజర్వాయర్ నిర్మాణంతోనే శాశ్వత సాగునీటి పరిష్కారం అవుతుందన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తి చేస్తే 25 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిన 10 శాతం పనులను ఎందుకు పూర్తి చేయలేదన్నారు.150 కోట్ల గోపాల్ దీన్నె సింగోటం లింకు కెనాల్ను గుత్తేదారు అయిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పనులను ఎందుకు పూర్తి చేయడం లేదనీ, జిల్లా మంత్రి జూపల్లి ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు.గ్రామాలలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తుంటే అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. ఓట్లపుడే రాజకీయాలు తప్ప మిగతా సమయంలో అభివృద్ధి పై దృష్టి సారించేలా నాయకుల పనితీరు ఉండాలన్నారు.సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెబ్బేటి వీర సాగర్, మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి,దీ=ూ పార్టీ నాయకులు జ్యోతి నందన్ రెడ్డి,చంద్ర శేఖర్ నాయక్,అడ్వకేట్ రవి,రాజేష్ రెడ్డి,తిలక్,భాస్కర్ రెడ్డి,ధశరత్ నాయుడు,గ్రామాల సర్పంచులు,మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,గ్రామాల పార్టీ నాయకులు పాల్గొన్నారు





## నిరుపేదల ఇండ్ల నిర్మాణానికి

# ఉప్పల ట్రస్ట్ చేయూత




**తలకొండపల్లి ఏప్రిల్ 5 ప్రజా ప్రతిభ**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల్ చుక్కాపూర్ గ్రామపంచాయతీకి చెందిన నలుగురికి ఎర్వోలి యాదమ్మ భార్య జంగయ్య,కొండ్రి సుజాత భార్య జంగయ్య,కాలూరి యాదమ్మ భార్య బాలరాజు, దరువుల మంజుల భార్య అంజయ్య, కుటుంబాలకు రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మ న్ ఉప్పల వెంకటేష్ అన్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఫినిషింగ్ కోసం సిమెంట్ ఇవ్వడం జరిగింది నాలుగు నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్న తన ట్రస్టు ద్వారా సిమెంట్ ఇప్పించడం జరిగిందిఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ అన్న కి మరియు ఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి అన్నకి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమం లో చుక్కాపూర్ సర్పంచ్ మాకం వీరేశలింగం ఉప సర్పంచ్ లగ్నమోని లావణ్య శ్రీను, వార్డ్ మెంబర్ కాలూరి మల్లేష్, చుక్కాపూర్ రైతు గ్రామ కమిటీ అధ్యక్షుడు గుమ్మకొండ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

## - పాల్గొన్న సర్పంచ్ సునీత రాజశేఖర్ రెడ్డి




**కల్వకుర్తి, ఏప్రిల్ 05, ( ప్రజా ప్రతిభ ) ;**

సామాజిక సమానత్వం కోసం జగజ్జీవన్ రామ్ చేసిన కృషి వెలకట్టలేనిదీ అని ఇప్పపహడ్ సర్పంచ్ సునీత రాజశేఖర్ రెడ్డి అన్నారు.స్వాతంత్ర్య సమరయోధుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని ఇప్ప పహడ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం, సామాజిక సమానత్వం కోసం జగజ్జీవన్ రామ్ చేసిన కృషి వెలకట్టలేనిదని కొనియాడారు.ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సమాజ సేవకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ,పంచాయతీ కార్యదర్శి,వార్డు సభ్యులు,గ్రామ యువకులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**పెన్ పహాడ్, ఏప్రిల్ 5 (ప్రజా ప్రతిభ):**




మాజీ శాసనసభ్యులు, దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తనదైన శైలిలో ప్రజా నాయకుడిగా ముందుకు వెళ్తున్నారని సర్పంచ్ వరికల్లు పద్మ శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలను గ్రామ సర్పంచ్ వరికల్లు పద్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు స్వీట్లు పండ్లు పంపిణీ చేసి మాట్లాడుతూ తమ నాయకులు సర్వోత్తమ్ రెడ్డి నిండు నూరేళ్లు ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, జనహృదయనేతగా ప్రజల గుండెల్లో నిలిచిపోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవరం ప్రభాకర్ రెడ్డి, వార్డు సభ్యులు వరికల్లు ప్రవీణ్, చింత రాంబాబు, గొట్టిపర్తి గోపయ్య, శాసం రామకృష్ణ, కామళ్ల శ్రీలత ఉపేందర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# బిజెపి పార్టీలో అలకవహించిన రామన్ గౌడ్

## పార్టీ మారే దిశగా ఆలోచన

## పార్టీ కోసం కష్టపడి పనిచేసిన గుర్తింపు శూన్యం

## యువతకు బిజెపి మొండి చెయ్యి

**మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ ఏప్రిల్ 5 (ప్రజా ప్రతిభ)**

క్రమశిక్షణ కలిగిన పార్టీలో గుర్తింపు లేక పార్టీ కోసం కష్టపడ్డప్పటికీ పార్టీ పదవులలో జరిగిన అన్యాయం జీర్ణించుకోలేక వనపర్తి భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ అలక వహిస్తూ పార్టీ మారే దిశగా ఆలోచిస్తున్నట్లు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలుస్తుంది. ఎంతో కాలం పార్టీ కోసం కష్టం నష్టం భరించి పనిచేసిన కూడా విలువలేకపోతుందని అందుకే అనేకమంది పార్టీ నుంచి బయటికి పోయే పరిస్థితి నెలకొన్నదని అందులో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ఆయన అనుచరుల ద్వారా చెప్పిన సమాచారం. రాష్ట్ర కార్యవర్గంలో చోటు దక్కకపోవడం పట్ల అనేకమంది నాయకులు ఆయన అడుగుజాడల్లో పయనిస్తున్నట్లు తెలుస్తుంది. బీసీలకు ముఖ్యంగా యువకులకు భారతీయ జనతా పార్టీ మొండి చెయ్యి చూపిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశయాలను సిద్ధాంతాలను కిందిస్థాయి నాయకులు రాష్ట్రస్థాయి నాయకులు పాటించడం లేదని అందువల్లనే పార్టీ గ్రామస్థాయిలో బలోపేతం కావడంలేదని ఆ పార్టీలో కష్టపడి పనిచేసిన నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిద్ధాంతం ఒకటి నైతిక విలువకు తిలోదకాలు ఇస్తున్నారని పార్టీ కోసం పని చేయకున్నా కూడా పదవులు ఇస్తున్నారని కొంతమంది రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకుల పెత్తనం బిజెపిలో రోజురోజుకు పెరిగిపోతుందని అందువల్లనే ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గాలకు అన్యాయం జరుగుతుందని కూడా చర్చ కొనసాగుతుంది. ఎవరికోసం ఎందుకోసం!! బిజెపిలో ఉండాలని ప్రశ్నలు కూడా వస్తున్నాయి. బిజెపి పార్టీలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో నారాయణపేట, వనపర్తి, నాగర్ కర్నూల్, గద్వాల, మహబూబ్నగర్ జిల్లాలలో అనేక చోట్ల ఇదే పరిస్థితి ఎదురవుతుందని అందుకే పార్టీ మనుగడ సాధించలేక పోతుందని రాష్ట్ర కార్యవర్గ కమిటీలో జరిగిన లోపాలు నిదర్శనమని పార్టీని చక్కదిద్దే బాధ్యత నాయకత్వం లోపం ముఖ్యంగా వనపర్తి జిల్లాల్లో నెలకొన్నట్లు ఆ పార్టీలో పనిచేసిన బిసి, బిజెపి నాయకులు పార్టీకి అంటి ముట్టినట్లు ఉన్నారని తెలుస్తుంది. క్షేత్రస్థాయిలో బిజెపి పార్టీని బలోపేతం చేయలేక ఇటీవల జరిగిన గ్రామ సర్పంచ్ ఎన్నికలతో పాటు మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడుసార్లు ప్రధానమంత్రి అయినా కూడా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలోని నాగర్ కర్నూల్.వనపర్తి గద్వాల జిల్లాలలో పార్టీ మూడో స్థానానికి పడిపోయిందని రాబోయే రోజుల్లో కూడా మళ్లీ బిజెపి పార్టీ ఉమ్మడి జిల్లాల్లో బలోపేతం అయ్యే పరిస్థితి కనిపించడం లేదని త్వరలో జరగబోయే జిల్లా పరిషత్ ఎన్నికల్లో కూడా ఆ పార్టీ మళ్లీ మూడో స్థానం తప్ప మరో స్థానం లేకపోలేదని తెలుస్తుంది. క్రమశిక్షణ సిద్ధాంతానికి మారుపేరు భారతీయ జనతా పార్టీ కానీ చెప్పేది ఒకటి చేసేది మరొకటి అన్న చందంగా ఆ పార్టీలో కొంతమంది అగ్రవర్ణాల పెత్తనం కొనసాగుతుందని అందువల్లనే బహుజనులకు మింగుడు పడడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిజెపి పార్టీలో కష్టపడి పనిచే పార్టీ కార్యకర్తలకు నాయకులకు పూర్తి భద్రత భరోసా దక్కడం లేదని ఆపదలో ఉన్న కార్యకర్తలను కష్టాలలో ఉన్న కార్యకర్తలను ఆదుకునే నాయకుడు పార్టీలో లేకపోవడం వల్ల కార్యకర్తలు ముందుకు రాలేకపోతున్నారని పార్టీ కోసం సర్వం వదులుకొని ఆర్థికంగా నష్టపోయిన కూడా న్యాయం జరగడం లేదని బిజెపి పార్టీజిల్లా కమిటీలలో రాష్ట్రస్థాయి కమిటీలలో ఎక్కడ చూసినా అన్యాయం జరుగుతున్నట్లు ప్రచారం కొనసాగుతుంది. వనపర్తి జిల్లాలో అనేకమంది బిజెపి పార్టీ నుంచి బయటికి వెళ్లే ఆలోచనలో ఉన్నట్లు అందులో ముఖ్యంగా బీసీ నాయకులు అధిక మొత్తంలో సమాలోచన చేస్తున్నట్టు తెలుస్తుంది. ఇప్పటికే అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు రాష్ట్రంలో బలమైన ప్రతిపక్ష పార్టీ భారత రాష్ట్ర సమితి పార్టీ వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఇప్పటికైనా పార్టీ అధినాయకత్వం సమాలోచన చేసి సమానమే చేయాలని లేని పక్షంలో బిజెపి పార్టీ ఖాళీ కాక తప్పదని ఆ పార్టీలోని సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## అరుదైన మైలురాయి చేరుకున్న అమూల్..

**ఏడాదిలో లక్ష కోట్ల వ్యాపారం**




**న్యూఢిల్లీ:** దేశంలో డైరీ ఉత్పత్తుల్లో అగ్ర సంస్థగా ఉన్న అమూల్ అరుదైన ఘనత సాధించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో లక్ష కోట్ల వ్యాపార సంస్థగా నిలిచింది. ఈ ఏడాది సంస్థ ఏకంగా 11 శాతం వృద్ధి సాధించింది. అమూల్.. గుజరాత్‌కు చెందిన సంస్థ. ద గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ (జీసీఎంఎంఎఫ్) సంస్థ అమూల్ బ్రాండ్‌తో వ్యాపారం నిర్వహిస్తుంటుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో 11 శాతం వృద్ధితో, లక్ష కోట్లకుపైగా వ్యాపారాన్ని నిర్వహించినట్లు సంస్థ తాజాగా ప్రకటించింది.

ఈ సంస్థ ఇంతకుముందు 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.90,000 కోట్ల వ్యాపారం సాధించింది. ఇప్పుడు దీన్ని అధిగమించి, భారీ లాభాలతో లక్ష కోట్లు దాటింది. అమూల్.. దేశంలో టాప్ డైరీ బ్రాండ్‌గా కొనసాగుతోంది. ఈ సంస్థ దాదాపు 1,200 రకాల ఉత్పత్తుల్ని మార్కెటింగ్ చేస్తోంది. ఆధునిక వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు తన మార్కెటింగ్ వ్యూహాల్ని మార్చుకుంటూ వస్తోంది. ఈ ఫెడరేషన్‌లో 18 జిల్లా కో ఆపరేటివ్ సంస్థలు కూడా సభ్యత్వం కలిగి ఉన్నాయి. భారీ చేరుకున్న సందర్భంగా జీసీఎంఎంఎఫ్ చైర్మన్ అశోక్‌భాయ్ చౌదరి స్పందించారు. లక్షలాది మంది వినియోగదారులు, నిరంతరం శ్రమించే 36 లక్షల మంది రైతుల నమ్మకం కారణంగా ఈ విజయం సాధ్యమైందన్నారు. జీసీఎంఎంఎ సంస్థ దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా అతిపెద్ద డైరీ సంస్థ. ఇందులో 36 లక్షల మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. పాలు, పాల ఉత్పత్తుల్ని 50కిపైగా దేశాల్లో విక్రయిస్తోంది. స్పెయిన్ సహా యూరప్ దేశాల్లో, అమెరికాలోనూ వ్యాపారం చేస్తోంది. రోజూ 31 మిలియన్ లీటర్ల పాలను సేకరిస్తోంది. సంవత్సరానికి 24 బిలియన్ల ప్యాకెట్లు విక్రయిస్తోంది. వీటిలో పాలు, పెరుగు, వెన్న, నెయ్యి, ఐస్ క్రీమ్ వంటి పలు పదార్థాలున్నాయి.

## ఈవారం.. సూచీలపై యుద్ధం చమురు ధరల ప్రభావం

**విదేశీ మదుపర్ల అమ్మకాలతో రూపాయిపై ఒత్తిడి**

**బుధవారం వెలువడే ఆర్‌బీఐ రేట్ల నిర్ణయంపై దృష్టి**

**విశ్లేషకుల అంచనాలు**




**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం పరిమిత శ్రేణిలో, ఒడుదొడుకుల్లో పయనించొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అమెరికా-ఇరాన్ యుద్ధ విరమణ విషయమై స్పష్టమైన సంకేతాలు లేకపోవడంతో, మార్కెట్ సెంటిమెంటు బలహీనంగానే ఉ ందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. హర్మూజ్ జలసంధిని తెరవకపోతే, మంగళవారం ఇరాన్‌పై తీవ్ర దాడులు చేస్తామని చేస్తామని అమెరికా అధ్యక్షుడు ప్రకటించడంతో ముడి చమురు అధిక ధరలు, రూపాయి క్షీణత కొనసాగొచ్చన్న అంచనాలున్నాయి.

మార్చిలో విదేశీ మదుపర్లు రూ.1.17 లక్షల కోట్ల విక్రయాలు జరిపారు. ఈనెలలో తొలి 2 ట్రేడింగ్ రోజుల్లోనే రూ.19,837 కోట్లు ఉపసంహరించారు. ఇందువల్ల రూపాయిపై ఒత్తిడి పెరుగుతున్నందున, వీరి ధోరణీ కీలకం. బుధవారం వెలువడే రిజర్వ్‌బ్యాంక్ పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను గమనించాలి. సమీపకాలంలో నిఫ్టీ-50 సూచీకి 22,200 -22,300 శ్రేణిలో మద్దతు లభించొచ్చని, ఇంతకన్నా దిగితే 21,500-21,000కు చేరొచ్చని సాంకేతిక విశ్లేషకులు పేర్కొంటున్నారు. వివిధ రంగాలపై విశ్లేషకులు ఏమంటున్నారంటే..

పశ్చిమాసియా ఉద్రిక్తతలు కొనసాగుతున్నందున, నిఫ్టీ బ్యాంక్ సూచీ ఒత్తిడిలోనే ఉ ండొచ్చు. సోమవారం ప్రారంభమయ్యే ఆర్‌బీఐ సమీక్ష నిర్ణయాలు, భవిష్యత్తు అంచనాలు కీలకం అవుతాయి. నిఫ్టీ బ్యాంక్ సూచీ పెరిగితే 52,500-53,000 వద్ద నిరోధం ఎదుర్కోవచ్చు. సమీప మద్దతు 50,500 శ్రేణిలో పొందొచ్చు.

సమీప కాలానికి లోహ రంగ షేర్లపై బులిష్‌గా ఉన్నారు. యుద్ధ పరిణామాల్లో దిగుమతులకు అంతరాయం ఏర్పడుతున్నందున, దేశీయంగా ధరలు పెరిగి కంపెనీలకు ప్రయోజనం ఏర్పడుతుందని పేర్కొంటున్నారు.

మార్చిలో ఎయిర్‌టెల్, జియో అధికంగా మొబైల్ కనెక్షన్లు జతచేసుకున్న నేపథ్యంలో, టెలికాం కంపెనీల షేర్లు సానుకూలంగా కదలాడొచ్చని చెబుతున్నారు.

చమురు-గ్యాస్ కంపెనీల షేర్లు బేరిష్ ధోరణిలో కొనసాగొచ్చు. దేశీయంగా ఉత్పత్తి చేస్తున్న విమాన ఇంధనం (ఏటీఎఫ్)లో 65% మన విమానయాన సంస్థలకే విక్రయిస్తున్నారు. ఈ ధరను 8.5 శాతమే పెంచినందున, చమురు మార్కెటింగ్ కంపెనీలు ఒత్తిడిలో ఉంటాయి. రిఫైనరీలకు చమురు మార్కెటింగ్ సంస్థలు తక్కువ ధర చెల్లించడంతో వాటిపైనా ఒత్తిడి పడుతోంది. ప్రధాన మార్కెట్‌కు అనుగుణంగా వాహన కంపెనీల షేర్లు తక్కువ స్థాయిల్లో చలించొచ్చు. కృత్రిమమేధ (ఏఐ) టూల్స్ ఫలితంగా ఐటీ కాంట్రాక్టుల విలువలు తగ్గుతాయనే ఆందోళనలు, ఈ రంగ షేర్లపై ఒత్తిడి పెంచొచ్చు. అయితే కొత్త సాంకేతికత అమలు కోసం కొత్త కాంట్రాక్టులు విరివిగా వస్తాయనే అంచనాలనూ కొందరు వ్యక్తం చేస్తున్నారు. ఎఫ్ఎమ్‌సీజీ షేర్లు మిశ్రమంగా కదలాడొచ్చు. డిసెంబరు త్రైమాసికం తరహాలోనే ఈ రంగ కంపెనీల జనవరి-మార్చి ఫలితాలుంటాయనే అంచనాలున్నాయి.

ఔషధ సూచీ ఒక శ్రేణిలో చలించొచ్చు. బ్రాండెడ్ ఔషధాలపై 100% దిగుమతి సుంకం విధిస్తామన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికల ప్రభావం భారత కంపెనీలపై పెద్దగా ఉ ండదు. మనదగ్గర నుంచి జనరిక్స్ అత్యధికంగా ఎగుమతి అవ్వడం ఇందుకు నేపథ్యం. యుద్ధ పరిణామాల్లో వ్యయాలు పెరిగి, నిర్మాణాలు మందగమనంలో సాగుతాయన్న అంచనాలున్నాయి. ఇందువల్ల సిమెంటుకు గిరాకీ తగ్గుతుంది. యుద్ధం ముగింపు దిశగా అడుగులు పడితేనే, దేశీయ సిమెంటు షేర్లు పుంజుకోవచ్చు. యుద్ధం కారణంగా చమురు, ముడిపదార్థాల వ్యయాలు పెరగడం వల్ల, యంత్ర పరికరాల షేర్లు నష్టపోవచ్చు. మౌలిక వసతులపై ప్రభుత్వ వ్యయాలు పరిమితమవుతాయని, అనిశ్చితి కారణంగా ప్రైవేటు రంగమూ భారీ పెట్టుబడులకు దూరంగా ఉండొచ్చని పేర్కొంటున్నారు.

## వేలానికి 25.62 మి.టన్నుల బొగ్గు

**కోల్ ఇండియా**




**న్యూఢిల్లీ:** పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో పరిశ్రమలపై ఇంధన భారాన్ని తగ్గించేందుకు, ఈ నెలలో ఆన్‌లైన్ వేలం ద్వారా 25.62 మిలియన్ టన్నుల బొగ్గు విక్రయించాలని ప్రభుత్వ రంగ సంస్థ కోల్ ఇండియా భావిస్తోంది. పశ్చిమాసియా నుంచి ఎల్ఎన్‌జీ, ఎల్‌పీజీ, ముడిచమురు సరఫరాలో ఏర్పడిన అంతరాయాల వల్ల బొగ్గుకు డిమాండ్ పెరిగింది. తద్వారా బొగ్గు దిగుమతి ధరలు కూడా అధికమయ్యాయి. ఈ ఏడాది మార్చిలో ఇ-వేలం ద్వారా 32.532 మి.టన్నుల బొగ్గును కోల్ ఇండియా అందుబాటులోకి తీసుకొచ్చింది. ఫిబ్రవరిలో ఇది 20.5 మి.టన్నులుగా ఉంది. బొగ్గు కొనుగోలు ప్రక్రియను సులభతరం చేయడానికి, పారదర్శకత పెంచడానికి 2022లో ప్రారంభించిన 'సింగిల్ విండో మోడ్ అగ్నోస్టిక్' వేలం పద్ధతి ద్వారా ఈ విక్రయాలు జరగనున్నాయి. కోల్ ఇండియా వేలం ప్రకారం.. మహానది కోల్‌ఫీల్డ్స్ (8.5 మి.టన్నులు), ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ (4.7 మి.టన్నులు), భారత్ కోకింగ్ కోల్ (3.8 మి.టన్నులు), సెంట్రల్ కోల్‌ఫీల్డ్స్ (3.2 మి.టన్నులు), సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ (3 మి.టన్నులు), వెస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ (2 మి.టన్నులు), నార్తర్న్ కోల్‌ఫీల్డ్స్ (0.6 టన్నులు), నార్త్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ (0.02 మి.టన్నులు) చొప్పున విక్రయించనున్నాయి.

# చిన్నస్వామిలో హైస్కోరింగ్ మ్యాచ్... సీఎస్కేపై ఆర్సీబీ ఘనవిజయం..

**చరిత్ర సృష్టించిన భువీ!**



**బెంగళూరు:** బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆకట్టుకునే ప్రదర్శన కనబరిచింది. పరుగుల వరద పారిన ఈ హై-స్కోరింగ్ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌పై 43 పరుగుల తేడాతో ఆర్సీబీ ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ 20 ఓవర్లలో 3 వికెట్లకు 250 పరుగులు చేయగా... 251 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడంలో చెన్నై విఫలమైంది.

టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న చెన్నై నిర్ణయం బెడిసికొట్టింది. ఆర్సీబీ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. ఓపెనర్లు ఫిలిప్ సాల్ట్ (46), విరాట్ కోహ్లీ (28) మంచి ఆరంభాన్ని ఇవ్వగా, దేవదత్ పడిక్కల్ (50) అర్ధశతకంతో ఆకట్టుకున్నాడు. అయితే, అసలు విధ్వంసం ఆఖరి ఓవర్లలో చోటుచేసుకుంది. కెప్టెన్ రజత్ పటీదార్ (19 బంతుల్లో 48 నాటౌట్), టిమ్ డేవిడ్ (25 బంతుల్లో 70) ఆకాశమే హద్దుగా చెలరేగారు. వీరిద్దరూ కలిసి కేవలం 35 బంతుల్లోనే 99 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొల్పి స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. దీంతో ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 250 పరుగుల భారీ స్కోరు సాధించింది.

భారీ లక్ష్య ఛేదనలో చెన్నై సూపర్ కింగ్స్ గట్టిగానే పోరాడింది. సర్ఫరాజ్ ఖాన్ (25 బంతుల్లో 50) అర్ధశతకంతో రాణించగా, ప్రశాంత్ వీర్ (43), జేమీ ఓవర్టన్ (37) మెరుపులు మెరిపించారు. అయితే, ఆరంభంలోనే రుతురాజ్ గైక్వాడ్, సంజూ శాంసన్ వికెట్లను త్వరగా కోల్పోవడం జట్టుపై ఒత్తిడి పెంచింది. బ్యాటర్లు పోరాడినా, లక్ష్యం మరీ పెద్దది కావడంతో చెన్నై 19.4 ఓవర్లలో 207 పరుగులకు ఆలౌట్ అయింది.

ఈ మ్యాచ్ ద్వారా ఆర్సీబీ పేసర్ భువనేశ్వర్ కుమార్ అరుదైన చరిత్ర సృష్టించాడు. మూడు కీలక వికెట్లు పడగొట్టిన భువీ, ఐపీఎల్ చరిత్రలో 200 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. ఈ ఘనత సాధించిన తొలి ఫాస్ట్ బౌలర్‌గా నిలిచి సరికొత్త రికార్డు నెలకొల్పాడు. అతడితో పాటు అభినందన్ సింగ్, కృనాల్ పాండ్యా రెండేసి వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు.



భువనేశ్వర్ స్పెషల్

భువనేశ్వర్ కుమార్ ఐపీఎల్‌లో 200 వికెట్లు పడగొట్టిన మొట్టమొదటి ఫాస్ట్ బౌలర్‌గా, ఓవరాల్‌గా రెండో బౌలర్‌గా అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. బెంగళూరు వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే)తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై బ్యాటర్ అయుష్ మహాత్రేను ఔట్ చేయడం ద్వారా భువనేశ్వర్ ఈ ఫీట్ సాధించాడు. ఇంతకుముందు లెగ్ స్పిన్నర్ యజువేంద్ర చాహల్ (224 వికెట్లు) మాత్రమే ఈ మైలురాయిని అందుకున్నాడు.

2011లో పుణే వారియర్స్ ద్వారా ఐపీఎల్‌లోకి అడుగుపెట్టిన భువనేశ్వర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) జట్టుకు సుదీర్ఘ కాలం ప్రాతినిధ్యం వహించాడు. 2016, 2017 సీజన్లలో వరుసగా రెండుసార్లు పర్పుల్ క్యాప్ గెలుచుకున్న ఏకైక బౌలర్‌గా చరిత్రకెక్కాడు. ముఖ్యంగా 2016లో ఎస్ఆర్‌హెచ్ టైటిల్ గెలవడంలో భువీ కీలక పాత్ర పోషించాడు. తన కెరీర్‌లో పవర్‌ప్లేలో అత్యధికంగా 81 వికెట్లు తీయడమే కాకుండా, డెత్ ఓవర్లలోనూ 93 వికెట్లతో సత్తా చాటాడు. ప్రస్తుతం 36 ఏళ్ల వయసులోనూ ఆర్సీబీ బౌలింగ్ దళానికి కీలకంగా మారిన భువనేశ్వర్, తన స్వింగ్ బౌలింగ్‌తో ఇప్పటికీ రాణిస్తుండటం విశేషం.

## టీ20 క్రికెట్లో రోహిత్ శర్మ రికార్డు తిరగరాసిన కోహ్లీ



**బెంగళూరు:** రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టీ20 క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఒకే ప్రత్యర్థిపై అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఐపీఎల్ 2026లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే)తో జరిగిన మ్యాచ్‌లో ఈ ఘనత సాధించాడు. ఈ మ్యాచ్‌లో 28 పరుగులు చేయడం ద్వారా హిట్ మ్యాన్ రోహిత్ శర్మ పేరిట ఉన్న రికార్డును కోహ్లీ తిరగరాశాడు.

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌కు ముందు, కోల్‌కతా నైట్ రైడర్స్‌పై 1,161 పరుగులతో రోహిత్ శర్మ ఈ రికార్డును కలిగి ఉన్నాడు. తాజా ఇన్నింగ్స్‌తో చెన్నైపై కోహ్లీ మొత్తం పరుగుల సంఖ్య 1,188కి చేరింది. దీంతో టీ20 ఫార్మాట్‌లో ఒకే జట్టుపై అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా విరాట్ అగ్రస్థానంలో నిలిచాడు. ఆసక్తికరంగా, ఈ జాబితాలో పంజాబ్ కింగ్స్‌పై 1,159 పరుగులతో కోహ్లీ మూడో స్థానంలో కూడా ఉండటం విశేషం.

ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 250 పరుగుల భారీ స్కోరు చేసింది. ఇది ఈ సీజన్‌లో ఇప్పటివరకు నమోదైన అత్యధిక స్కోరు. దేవదత్ పడిక్కల్ (50), ఫిలిప్ సాల్ట్ (46) శుభారంభం అందించగా, కెప్టెన్ రజత్ పటిదార్ (48), టిమ్ డేవిడ్ (70) ఆకాశమే హద్దుగా చెలరేగారు. ఈ ఇద్దరూ కేవలం 36 బంతుల్లోనే 99 పరుగులు జోడించారు.

## బంగ్లాదేశ్ క్రికెట్లో సంక్షోభం...

**నలుగురు బోర్డు డైరెక్టర్ల రాజీనామా...**

**చివరి వ్యక్తిగానే వెళతానన్న చీఫ్**

**ఢాకా:** బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) తీవ్ర సంక్షోభంలో చిక్కుకుంది. శనివారం ఒక్కరోజే నలుగురు డైరెక్టర్లు రాజీనామా చేయడంతో బోర్డులో ప్రకంపనలు మొదలయ్యాయి. ఆరు నెలల క్రితం బాధ్యతలు స్వీకరించిన డైరెక్టర్ల బృందంలో ఇప్పటివరకు ఏడుగురు తప్పుకోవడంతో బంగ్లా క్రికెట్ భవిష్యత్తుపై ఆందోళన నెలకొంది. ఈ పరిణామాల మధ్య, తాను మాత్రం రాజీనామా చేసేది లేదని బీసీబీ అధ్యక్షుడు అమీనుల్ ఇస్లామ్ స్పష్టం చేశారు. "ఒకవేళ నేను కూడా రాజీనామా చేయాల్సి వస్తే చివరి వ్యక్తిగానే వెళతాను" అని ఆయన తేల్చిచెప్పారు.

శనివారం జరిగిన బోర్డు సమావేశం అనంతరం డైరెక్టర్లు సనియన్ తనీమ్, మెహ్రాబ్ అలం, ఫైయాజుర్ రహ్మాన్, మంజురుల్ అలం తమ పదవులకు రాజీనామా చేశారు. అంతకుముందే మరో ముగ్గురు కూడా వైదొలిగారు. దీంతో 25 మంది సభ్యులున్న బోర్డులో అస్థిరత ఏర్పడింది. ఈ పరిణామాలపై బీసీబీ అధ్యక్షుడు అమీనుల్ ఇస్లామ్ ఆదివారం స్పందించారు. తన బృందం నిజాయతీపరులతో కూడినదని, వారితోనే బంగ్లాదేశ్ క్రికెట్‌కు సేవ చేయాలనుకుంటున్నానని అన్నారు.


గత ఏడాది జరిగిన బీసీబీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై




బంగ్లాదేశ్ ప్రభుత్వం విచారణ కమిటీని నియమించింది. ఈ కమిటీ ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఎన్నికల ప్రక్రియలో తన ప్రమేయం పరిమితమని, రాజ్యాంగ ప్రకారమే నడుచుకున్నానని అమీనుల్ వివరణ ఇచ్చారు. మరోవైపు, క్రీడా మంత్రిత్వ శాఖ ఎన్నికల చెల్లుబాటుపై ప్రశ్నలు లేవనెత్తడం, టీ20 ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ పాల్గొనకపోవడం వంటి అంశాలు బోర్డుపై ఒత్తిడిని పెంచుతున్నాయి. బయటి శక్తుల జోక్యం వల్లే బంగ్లాదేశ్ క్రికెట్ స్తంభించిపోయిందని అమీనుల్ ఆరోపిస్తున్నారు. వరుస రాజీనామాలు, ప్రభుత్వ విచారణ నేపథ్యంలో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.

# చివరి వరకు పోరాడిన సన్‌రైజర్స్...

**ఉత్కంఠ పోరులో లక్నో విజయం**



**హైదరాబాద్:** సొంతగడ్డపై సన్‌రైజర్స్ హైదరాబాద్ వీరోచితంగా పోరాడినా ఓటమి నుంచి తప్పించుకోలేకపోయింది. ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. కెప్టెన్ రిషభ్ పంత్ (68 నాటౌట్) బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో లక్నోను గెలిపించాడు.

157 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నోకు మంచి ఆరంభం లభించింది. ఎయిడెన్ మార్క్రమ్ (45) వేగంగా ఆడాడు. అయితే, సన్‌రైజర్స్ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేయడంతో మధ్యలో వికెట్లు కోల్పోయి ఒత్తిడికి గురైంది. కానీ, ఒకవైపు వికెట్లు పడుతున్నా కెప్టెన్ రిషభ్ పంత్ చివరి వరకు క్రీజులో నిలబడి జట్టును విజయతీరాలకు చేర్చాడు. 50 బంతుల్లో 9 ఫోర్లతో 68 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు.

ఆఖరి ఓవర్ లో లక్నో విజయానికి 9 పరుగులు కావాల్సి ఉండగా... పంత్ రెండు ఫోర్లు కొట్టడంతో స్కోరు సమం అయింది. 4 బంతుల్లో 1 పరుగు కావాల్సి ఉండగా... ఉనద్కట్ రెండు డాట్ బాల్స్ విసరడంతో ఉత్కంఠ పెరిగిపోయింది. మ్యాచ్ సూపర్ ఓవర్ కు దారితీస్తే బాగుండని సన్ రైజర్స్ అభిమానులు కోరుకున్నారు. అయితే, పంత్ మరో బౌండరీ కొట్టడంతో మ్యాచ్ సన్ రైజర్స్ చేజారింది. లక్నో 19.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. సన్‌రైజర్స్ బౌలర్లలో హర్ష్ దూబే 2 వికెట్లు తీశాడు. అంతకుముందు, టాస్ గెలిచిన లక్నో బౌలింగ్ ఎంచుకుంది. మహమ్మద్ షమీ (2/9) నిప్పులు చెరిగే బౌలింగ్‌తో సన్‌రైజర్స్ టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. ట్రావిస్ హెడ్ (7), అభిషేక్ శర్మ (0), ఇషాన్ కిషన్ (1) స్వల్ప స్కోర్లకే వెనుదిరగడంతో, పవర్ ప్లే ముగిసేసరికి రైజర్స్ 26 పరుగులకే 4 కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో క్రీజులో కలిసిన హెన్రిచ్ క్లాసెన్, నితీశ్ కుమార్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయే భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. వీరిద్దరూ లక్నో బౌలర్లపై ఎదురుదాడికి దిగి స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. ఈ జోడీ ఐదో వికెట్‌కు 116 పరుగులు జోడించడంతో సన్‌రైజర్స్ కోలుకుంది. క్లాసెన్ 41 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 62 పరుగులు చేయగా, నితీశ్ రెడ్డి 33 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సర్లతో 56 పరుగులు సాధించాడు. దీంతో సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 156 పరుగులు చేసింది.

## సోనాక్షి ప్రెగ్నెన్సీ రూమర్స్‌పై
# పూనమ్ సిన్హా క్లారిటీ..

### నన్ను ఎన్నిసార్లు నానమ్మను చేశారో లెక్కే లేదు..



**టాకీస్:** బాలీవుడ్ స్టార్ హీరోయిన్ సోనాక్షి సిన్హా, ఆమె భర్త జహీర్ ఇక్బాల్ వైవాహిక జీవితంపై సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు పుకార్లు వినిపిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా గత కొంతకాలంగా సోనాక్షి గర్భవతి అనే వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా ఈ రూమర్స్‌పై సోనాక్షి తల్లి పూనమ్ సిన్హా స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒక ప్రైవేట్ కార్యక్రమంలో మీడియాతో మాట్లాడిన పూనమ్ సిన్హా, సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై హాస్యాస్పదంగా స్పందించారు. "సోషల్ మీడియా వల్ల నన్ను ఇప్పటికే ఎన్నిసార్లు నానమ్మను చేసేశారో లెక్కే లేదు!" అంటూ నవ్వుతూ చెప్పారు. అయితే ఆ సంతోషకరమైన రోజు నిజంగా వచ్చినప్పుడు అందరికీ తెలుస్తుందని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా సోనాక్షి జననం గురించి గుర్తుచేసుకున్న పూనమ్, మా ఇంట్లోకి ఆడపిల్ల అడుగుపెట్టిన రోజు మా జీవితంలోనే గొప్ప రోజు. ఆడపిల్లలు లేని జీవితం అసంపూర్ణంగా ఉంటుంది. ప్రతి ఇంట్లోనూ ఒక ఆడపిల్ల ఉండటం ఎంతో ప్రత్యేకం అంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఇటీవల ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో సోనాక్షి ఎరుపు దుస్తుల్లో కనిపించగా, ఆమె చేతిని పొట్టపై ఉంచుకున్న తీరు చూసి నెటిజన్లు గర్భవతి అని ఊహాగానాలు మొదలుపెట్టారు. దీంతో సోషల్ మీడియాలో మరోసారి ప్రెగ్నెన్సీ రూమర్స్ వైరల్ అయ్యాయి. ఈ తరహా పుకార్లపై గతంలోనే సోనాక్షి సిన్హా తనదైన శైలిలో స్పందించారు. "కేవలం చేతిని పొట్టపై పెట్టుకున్నందుకు నన్ను గర్భవతిని చేసేశారు. మానవ చరిత్రలోనే 16 నెలలు గర్భంతో ఉన్న వ్యక్తిగా నాకు రికార్డు ఇచ్చేశారు" అంటూ సరదాగా సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అటు జహీర్ ఇక్బాల్ కూడా ఒక వేడుకలో సోనాక్షి పొట్టపై చేయి వేసి "జాగ్రత్త" అంటూ సరదాగా స్పందించడం అప్పట్లో వైరల్ అయింది. సోనాక్షి, జహీర్ ప్రేమకథ కూడా ఆసక్తికరమే. 2013లో సల్మాన్ ఖాన్ ఇచ్చిన పార్టీలో తొలిసారి కలుసుకున్న వీరు, దాదాపు ఏడేళ్ల పాటు ప్రేమలో ఉన్నారు. చివరకు 2024లో ముంబైలో సన్నిహితుల సమక్షంలో స్పెషల్ మ్యారేజ్ యాక్ట్ కింద రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నారు. అనంతరం సినీ ప్రముఖుల కోసం గ్రాండ్ రిసెప్షన్ నిర్వహించారు.

## టొవినో థామస్ 'పల్లిచట్టంబి'
# తెలుగు ట్రైలర్ విడుదల




**టాకీస్:** మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ ప్రధాన పాత్రలో నటిస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'పల్లిచట్టంబి' . వరల్డ్ వైడ్ ఫిలిమ్స్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. ఈ చిత్రం ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా సినిమా నుంచి తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్.

ఇక ట్రైలర్ చూస్తుంటే.. చారిత్రక నేపథ్యంలో సాగే సినిమా అని తెలుస్తుంది. ఇందులో టొవినో థామస్ ఒక మాస్ మరియు పవర్‌ఫుల్ లుక్‌లో కనిపిస్తున్నారు. 19వ శతాబ్దపు కేరళ సామాజిక పరిస్థితులను కళ్లకు కట్టినట్లు చూపించబోతున్నారని అర్థమవుతోంది. 'క్వీన్', 'జన గణ మన' వంటి సెన్సేషనల్ హిట్స్ అందించిన డిజో జోస్ ఆంటోనీ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా. కయాడ్‌లోహార్ కథానాయికగా నటిస్తుంది. 'పల్లిచట్టంబి' అంటే ఆ కాలంలో ఒక ప్రాంతానికి రక్షకుడిగా ఉన్న వ్యక్తి అని అర్థం. మలయాళంతో పాటు తెలుగు, తమిళం, కన్నడ మరియు హిందీ భాషల్లో ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కాబోతుంది.

# కాలినడకన అన్ని మెట్లూ ఎక్కాల్సిందే..
## తిరుమల దర్శనంపై జాన్వీకపూర్

**టాకీస్:** తెలుగులో కూడా సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్నభామల్లో టాప్‌లో ఉంటుంది జాన్వీకపూర్. భక్తి భావం ఎక్కువున్న బాలీవుడ్ ముద్దుగుమ్మల జాబితాలో కూడా ముందు వరుసలో ఉంటుంది. దివంగత అందాల తార శ్రీదేవి అడుగుజాడల్లో నడుస్తూ అభిమానులు, ఫాలోవర్లకు తల్లికి తగ్గ తనయగా ఎప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తూ ఉంటుంది.



సాధారణంగా సెలబ్రిటీలు ప్రఖ్యాత ఆలయాలను సందర్శించాలంటే వీఐపీ దర్శనం సౌకర్యం రెడీగా ఉంటుందని తెలిసిందే. ప్రత్యేకించి ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచిన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం కోసం ఎంతోమంది సెలబ్రిటీలు వీఐపీ దర్శనం ద్వారా వెళ్తుంటారు. కానీ జాన్వీకపూర్ మాత్రం తనకు సులువుగా దేవుడిని దర్శించుకునే అవకాశమున్నప్పటికీ ఆ మార్గాన్ని వద్దనుకోవడం విశేషం. జాన్వీకపూర్ ఎప్పుడూ చూసినా మెట్ల మార్గం గుండా వెళ్లి దేవుడిని దర్శించుకోవడం చూస్తూనే ఉంటాం. ఎప్పుడు తిరుపతికి వెళ్లినా సాధారణ ప్రజల్లాగే కాలినడకన వెళ్లి తిరుమలేశుడిగా దర్శించుకుంటే గానీ ఈ భామకు సంతృప్తి కలగదట.

ఇదే విషయాన్ని తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. 'తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనం ఒక్కసారి లభించినా చాలని భక్తులు గంటల తరబడి ఎలా వేచి ఉంటారో నాకు బాగా తెలుసు. నాకు అలాంటి సమయం దొరకడం పట్ల ఎంతో అదృష్టవంతురాలిగా భావిస్తా. ఏదేమైనా సరే నేను ప్రతిసారీ ఆ 3500 మెట్లనూ ఎక్కితే తప్ప, నా దర్శనం పరిపూర్ణమైనట్లు నాకు అనిపించదు. నేను కేవలం నేరుగా వెళ్లి దర్శనం చేసుకుని రాలేను. ఆ మెట్లన్నీ ఎక్కినప్పుడే నా దర్శన యాత్ర సంపూర్ణమైనట్లుగా భావిస్తానంటూ చెప్పుకొచ్చింది' జాన్వీకపూర్.

ఈ బ్యూటీ తను ఓ సెలబ్రిటీని అని ఏమాత్రం గర్వం లేకుండా ఇలా ప్రతీసారి కాలినడకన ఒక్కో మెట్టు ఎక్కి ప్రజల నుంచి అభిమానులను ప్రశంసలు అందుకుంటోంది.



### అడివి శేష్‌తో కలిసి 'డెకాయిట్' చిత్రంలో నటిస్తున్న మృణాల్ ఠాకూర్‌హా
### ముంబైలో ప్రమోషన్స్... మనసులోని మాట చెప్పిన బ్యూటీ

# హద్దులు దాటేంత పిచ్చి ప్రేమలో పడాలనుంది: మృణాల్ ఠాకూర్

టాకీస్: 'సీతారామం' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైన నటి మృణాల్ ఠాకూర్, తన ప్రేమ అభిప్రాయాల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హద్దులు దాటేంత పిచ్చి ప్రేమలో పడాలనుందని, తన కోసం అన్ని సరిహద్దులు చెరిపేసే వ్యక్తి ఇంకా తన జీవితంలోకి రాలేదని ఆమె అన్నారు. అడివి శేష్‌తో కలిసి ఆమె నటిస్తున్న 'డెకాయిట్' సినిమా ప్రచార కార్యక్రమం ముంబైలో జరిగింది. అందులో భాగంగా మీడియా అడిగిన ప్రశ్నకు ఆమె ఈ విధంగా స్పందించారు. "జీవితంలో అన్ని హద్దులు దాటేలా ప్రేమించే వ్యక్తి త్వరలోనే వస్తాడు. అప్పుడు ఏం జరుగుతుందో నేనే మీకు చెబుతాను" అంటూ ఆమె నవ్వుతూ సమాధానమిచ్చారు. షానీల్ డియో దర్శకత్వంలో సువిన్ ఎస్. సోమశేఖర్ నిర్మిస్తున్న 'డెకాయిట్' చిత్రం ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా మృణాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. మృణాల్ తన కెరీర్‌ను 'కుంకుమ్ భాగ్య' వంటి టెలివిజన్ సీరియళ్లతో ప్రారంభించారు. ఆ తర్వాత 'సూపర్ 30', 'జెర్సీ' వంటి హిందీ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే, 'సీతారామం' చిత్రంలో ఆమె పోషించిన సీత పాత్రకు దేశవ్యాప్తంగా విశేష ప్రశంసలు దక్కాయి. ఇటీవల, నటుడు ధనుష్‌తో మృణాల్ డేటింగ్‌లో ఉన్నట్లు ఊహాగానాలు వస్తున్నాయి. ఓ కార్యక్రమంలో వీరిద్దరూ కలిసి కనిపించడంతో ఈ వార్తలు మరింత ఊపందుకున్నాయి. అయితే, ఈ రూమర్స్‌పై మృణాల్ గానీ, ధనుష్ గానీ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు.

# 'బైకర్'పై రామ్ చరణ్ ప్రశంసలు..
### శర్వానంద్ సినిమాకు మెగా బూస్ట్!




**టాకీస్:** టాలీవుడ్‌లో ఇటీవల విడుదలైన సినిమాల్లో ప్రత్యేక కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం బైకర్. శర్వానంద్ హీరోగా నటించిన ఈ రేసింగ్ బ్యాక్‌డ్రాప్ ఎమోషనల్ డ్రామా మంచి స్పందనను సొంతం చేసుకుంది. దర్శకుడు అభిలాష్ కృష్ణ తెరకెక్కించిన ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంటోంది. ఈ సినిమాపై తాజాగా మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ స్పందించడం హాట్ టాపిక్‌గా మారింది. 'బైకర్' గురించి చాలా మంచి విషయాలు వింటున్నానని, ఇలాంటి అరుదైన కాన్సెప్ట్‌తో సినిమా తీసినందుకు యూవీ క్రియేషన్స్‌కు హ్యాట్సాఫ్ అంటూ చరణ్ ప్రశంసలు కురిపించారు. ఇక ఈ సినిమాలో శర్వానంద్, డా. రాజశేఖర్ నటనకు మంచి స్పందన వస్తుండటం ఆనందంగా ఉందని చరణ్ పేర్కొన్నారు. ముఖ్యంగా తండ్రి--కొడుకు భావోద్వేగాలను హైలైట్ చేస్తూ వచ్చిన సన్నివేశాలు ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటున్నాయని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. దర్శకుడు అభిలాష్ కృష్ణ ఇలాంటి యూనిక్ కాన్సెప్ట్‌ను ఎంచుకుని తెరకెక్కించడం గొప్ప విషయమని రామ్ చరణ్ అభినందించారు. ప్రస్తుతం కమర్షియల్ ఫార్ములా సినిమాల మధ్య ఇలాంటి కొత్త ప్రయత్నాలు రావడం ఇండస్ట్రీకి మంచి సూచిక అని ఆయన అభిప్రాయపడ్డారు.

రామ్ చరణ్ వంటి స్టార్ హీరో నుంచి వచ్చిన ఈ ప్రశంసలు 'బైకర్' సినిమాకు మరింత హైప్ తీసుకువచ్చాయి. ఇప్పటికే పాజిటివ్ టాక్‌తో థియేటర్లలో రన్ అవుతున్న ఈ చిత్రం, ఇప్పుడు మరింత ప్రేక్షకులను ఆకర్షించే అవకాశాలు ఉన్నాయని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. బైకర్ పై రామ్ చరణ్ చేసిన కామెంట్స్ సినిమా యూనిట్‌కు పెద్ద బూస్ట్‌గా మారాయి. శర్వానంద్ కెరీర్‌లో మరో సక్సెస్‌గా ఈ చిత్రం నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక రామ్ చరణ్ ప్రస్తుతం పెద్ది సినిమాతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ మూవీ ఏప్రిల్ 30న విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌కి మంచి టాక్ వచ్చింది. పెద్ది కూడా బాక్సాఫీస్‌ని షేక్ చేయనుందని అంటున్నారు.

# 'రాకాస' బాక్సాఫీస్ దూకుడు..
### రెండు రోజుల్లోనే 10 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్!

**టాకీస్:** ఇటీవల విడుదలైన రాకాస చిత్రం రిలీజ్‌కు ముందే యూత్ ఆడియన్స్‌లో భారీ అంచనాలను క్రియేట్ చేసుకుంది. ఆ క్రేజ్‌కు తగ్గట్టుగానే సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్ నమోదు చేస్తూ ట్రేడ్ వర్గాల దృష్టిని ఆకర్షిస్తోంది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, 'రాకాస' మొదటి రోజున ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.6 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. ఈ చిత్రం యూత్ ఆడియన్స్‌లో మంచి హైప్ సృష్టించడంతో మొదటి రోజు నుంచే థియేటర్లలో మంచి ఆక్యుపెన్సీ కనిపించింది. షేర్ పరంగా చూస్తే, ఫస్ట్ డే వరల్డ్‌వైడ్‌గా రూ.2.51 కోట్ల షేర్



నమోదైంది. ఇందులో తెలుగు రాష్ట్రాల నుంచే రూ.1.76 కోట్ల షేర్ రావడం విశేషం. కర్ణాటక మరియు రెస్ట్ ఆఫ్ ఇండియా నుంచి రూ.15 లక్షలు, ఓవర్సీస్ మార్కెట్ నుంచి రూ.60 లక్షల షేర్ వచ్చినట్లు ట్రేడ్ రిపోర్ట్స్ చెబుతున్నాయి.

రెండవ రోజు కూడా 'రాకాస' తన బాక్సాఫీస్ రన్‌ను స్టెడీగా కొనసాగించింది. ప్రపంచవ్యాప్తంగా రెండో రోజు ఈ చిత్రం రూ.10.30 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్‌ను దాటింది. కర్ణాటక: రూ.20 లక్షలు, ఓవర్సీస్: రూ.50 లక్షలు మొత్తం మీద రెండో రోజు వరల్డ్‌వైడ్‌గా రూ.2.30 కోట్ల షేర్ వసూళ్లు నమోదయ్యాయి. రెండు రోజులకు కలిపి మొత్తం రూ.4.80 కోట్ల షేర్ వచ్చినట్లు ట్రేడ్ విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. ప్రత్యేకంగా ఓవర్సీస్ మార్కెట్‌లో 'రాకాస' మంచి పర్ఫార్మెన్స్ కనబరుస్తోంది. ఇప్పటికే కోటి రూపాయల షేర్ మార్క్‌ను దాటిన ఈ చిత్రం, ఫైనల్‌గా రూ.2 కోట్లలోపే క్లోజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయని అంచనా.

సోషల్ మీడియాలో ఈ సినిమా కలెక్షన్స్‌ను ఉస్తాద్ భగత్ సింగ్ తో పోలుస్తూ చర్చలు జరుగుతున్నాయి. అయితే ఆ చిత్రంతో పోలిస్తే 'రాకాస' ఆ స్థాయిని చేరడం కష్టమని ట్రేడ్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. మూడవ రోజు కూడా ఈ చిత్రం డీసెంట్ హోల్డ్‌ను కొనసాగించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. బుక్‌మైషో ట్రెండ్స్ ప్రకారం ప్రతి గంటకు 3 వేలకుపైగా టికెట్లు అమ్ముడవుతున్నాయి. అయితే ఈ సినిమా బ్రేక్ ఈవెన్ సాధించాలంటే రాబోయే రోజుల్లో కూడా ఇదే స్థాయి కలెక్షన్స్ కొనసాగించాల్సి ఉంటుంది. ముఖ్యంగా వీకెండ్ తర్వాత కలెక్షన్స్ ఎలా ఉంటాయన్నదే కీలకం కానుంది. రాకాస చిత్రం యూత్ ఆడియన్స్ సపోర్ట్‌తో బాక్సాఫీస్ వద్ద మంచి రన్ కొనసాగిస్తోంది. మొదటి రెండు రోజుల్లోనే పాజిటివ్ ట్రెండ్ చూపించిన ఈ సినిమా, వచ్చే రోజుల్లో ఎలాంటి కలెక్షన్స్ సాధిస్తుందో చూడాలి.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341